




# న్యూస్-9

సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం

తెలుగు దినపత్రిక

news9telengana@gmail.com www.news9-india.com








సంపుటి : 19 | సంచిక : 82 వెల : 4 శుక్రవారం 07 మార్చి 2025 www.news9-india.com హైదరాబాద్ | విశాఖపట్నం పేజీలు : 12


# కాంగ్రెస్‌కు కర్రుకాల్చి వాత పెట్టారు

## మీడియా సమవేశంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**ఇప్పటికైనా ఇచ్చిన హామీలు నెరవేర్చండి**
**ఎమ్మెల్సీల విజయంతో మా బాధ్యత పెరిగింది**
**సిఎం రేవంత్ గాలి మాటలకు సమాధానం చెప్పాలా**

**హైదరాబాద్,మార్చి6:** ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను ఆశీర్వదించి అఖండ విజయాన్ని కట్టబెట్టిన తెలంగాణ సమాజానికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు . బీజేపీ రెండు ఎమ్మెల్సీ స్థానాలను కైవసం చేసుకున్న సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 'ఈ విజయం తెలంగాణ సమాజానికి, ఉపాధ్యాయులకు అంకితం ఇస్తున్నామని అన్నారు.రెండు ఎమ్మెల్సీలు ఏక కాలంలో రావడం చాలా సంతోషం. గత పార్లమెంటు ఎన్నికల్లో ప్రత్యామ్నాయ పార్టీగా బీజేపీని ఆదరించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన కొద్ది నెలల్లోనే కాంగ్రెస్ తో సమానంగా తెలంగాణ సమాజం



బీజేపీకి ఎంపీ సీట్లు కట్టబెట్టింది . మూడు స్థానాల్లో రెండు కీలకమైనవి. కాంగ్రెస్ సిట్టి ంగ్ స్థానంలో బీజేపీని గెలిపించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ మోసం చేశాయని గ్రహించే రాష్ట్ర ప్రజలు బీజేపీని గెలిపి ంచారని కిషన్ రెడ్డి అన్నారు. రెండు ఎమ్మెల్సీల విజయంతో బీజేపీ బాధ్యత మరింత పెరిగిందన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో ముఖ్యమంత్రి బీజేపీపైన అనేక తప్పుడు ఆరోపణలు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో వైఫల్యం చెందిందని కేంద్ర మంత్రి వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత జరిగిన రెండు ఎన్నికల్లో బీజేపీని గెలిపించారని.. కాంగ్రెస్ కు కర్రు కాల్చి వాత పెట్టారని కిషన్ రెడ్డి అన్నారు. శాసన మండలి, సభలో ప్రజల సమస్యలపైన ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తాం అన్నారు.

శాసన మండలి, సభలో తెలంగాణ ప్రజల గుండె చప్పుడు వినిపిస్తాం. తెలంగాణలో డబుల్ ఇంజన్ సర్కార్ రావాల్సిన అవసరం ఉంది. డబుల్ ఇంజన్ సర్కార్ వస్తే తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షలు నెరవేర ుతాయన్నారు. ఈ ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ పాలనకు రెఫరండమని తాము అనడం లేదు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను ఇప్పటివరకైనా నెరవేర్చాలని గుర్తు చేస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ గిఫ్ట్ మాకు అవసరం మాకు లేదు.. రాహుల్ గాంధీకి ఇచ్చుకోండి. తెలంగాణ ప్రజలు మాకు గిఫ్ట్ ఇస్తున్నారు.. ఇస్తారు.



బెజెపి శ్రేణుల్లో

## కొత్త ఉత్సాహం

**రెండు ఎమ్మెల్సీల గెలుపుతో సంబరాలు**

**హైదరాబాద్,మార్చి6:**ఎమ్మెల్సీ ఎన్ని కల్లో గెలుపుతో బీజేపీలో కొత్త ఉత్సాహం నెల కొంది. రెండు ఎమ్మెల్సీ స్థానాల్లో బీజేపీ అభ్య ర్థులు విజయఢంకా మోగించడంతో కమలం పార్టీలో నయా జోష్ కనిపిస్తోంది. పార్టీ కార్యా లయం వద్ద గత రెండురోజులుగా సందడి వాతావరణం కనిపిస్తోంది. వచ్చిపోయే వారితో పాటు, ఒకరి నొకరు అభినందనలు తెలుసు కుం టున్నారు. రానున్న గ్రేటర్ హైదరాబాద్ ఎన్నిక ల్లోనూ ఇదే జోష్ చూపాలని పార్టీ నేతలు చర్చి స్తున్నారు. ఈ జోష్‌తోనే రాబోయే అన్ని ఎన్నిక ల్లోనూ విజయం సాధించాలనే పట్టు దలతో ఉంది బీజేపీ. ఇందు కోసం ఇప్పటి నుంచే ప్రణా ళికలను కూడా రూపొందిస్తోంది. ఇక తెలంగాణలో కాంగ్రెస్‌ను ప్రత్యామ్నాయం తామే అని బీజేపీ నేతలు చెబుతున్నారు.

వైభవంగా యాదాద్రీశుడి బ్రహ్మోత్సవాలు
గోవర్ధనగిరిధారిగా

## దర్శనమిచ్చిన నారసింహుడు



**యాదాద్రి,మార్చి6:** యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో 6వ రోజు బ్రహ్మోత్సవాలు వైభవంగా సాగాయి. బ్ర హ్మోత్సవాల్లో భాగంగా గురువారం ఉదయం స్వామి వారు గోవర్ధనగిరిధారి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. రాత్రి సింహ వాహ నంపై నరసింహుడు ఆలయ పురవీధుల్లో ఊరే గుతూ భక్తులకు దర్శనమిచ్చారు. సృష్టిలోని సకల ప్రాణులపై తన దయాగుణాన్ని ప్రసరి ంపజేసి అపూర్వమైన తన లీలామహత్యాలతో పరిపూర్ణ అవతారంలో లక్ష్మీనృసింహుడు భక్త జనుల పూజలు అందుకుంటున్నాడు. కాగా దివ్యాలంకారాలతో చేతిలో పిల్లన గ్రోవితో తన లీలామృత మృధుమధుర గానంతో సమ్మోహన పరూస్తు ఏకశిఖరవాసుడు మురళీకృష్ణుడిగా భక్తజనులకు దర్శనమిచ్చారు.

ఎస్సీ వర్గీకరణ ముసాయిదా

## బిల్లుకు కేబినెట్ ఆమోదం

**ముసాయిదా బిల్లుకు తుది మెరుగులు దిద్దాలని సిఎం ఆదేశం**



**హైదరాబాద్,మార్చి6:** ఎస్సీ వర్గీ కరణ ముసాయిదా బిల్లుకు తెలంగాణ కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. న్యాయ నిపుణుల సలహాలు తీసుకుని ముసా యిదా బిల్లుకు తుది మెరుగులు దిద్దాలని, న్యా యపర చిక్కులు లేకుండా చూడాలని సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో కేబినేట్ భేటీ కొనసాగింది. మాల, మాదిగ, దక్కలి.. ఇలా తెలంగాణలో 59 ఎస్సీ కులాలు ఉన్నాయి. ఆ జాబితాలోని కులాలకు ప్రభుత్వ విద్య, ఉద్యోగాల్లో కొంత శాతం వరకు రిజర్వేషన్ ఉంటుంది. తెలంగాణలో అది 15 శాతం ఉంది. అంటే వందలో 15 ఉద్యోగాలు ఈ కులాలకు చెందిన వారికే ఇస్తారు. అయితే, ఆ జాబితాలోని కులాల మధ్య కూడా అసమానతలు ఉన్నాయి. అందులో కొన్ని కులాలు ముందున్నాయి, మరి కొన్ని కులాలు వెనుకబడి ఉన్నాయని ఆయా కులాల వారు చెబుతూ వచ్చారు. దీనివల్ల ఎస్సీలకు మొత్తంగా ఇచ్చిన రిజర్వేషన్లను కొన్ని కులాలే ఉపయోగించుకుని ముందుకు వెళ్తున్నాయనీ, మిగతా వారు వెనుకబడే ఉంటున్నారనీ ఇతర కులాల వారు ఆరోపిస్తూ వస్తున్నారు. అందుకే ఎస్సీలకు ఇచ్చిన 15 శాతం రిజర్వేషన్‌ను తిరిగి, కులాల మధ్య విభజించి పంచాలనే డిమాండ్ వినిపించింది. ప్రధానంగా రిజర్వేషన్ ఫలితాలు మాలలు వారు ఎక్కువ అనుభవించారు కాబట్టి, ఎస్సీ కులాలను వర్గీకరణ జరపాలంటూ మాదిగలు పోరాడారు.

# అసత్య ప్రచారాలు చేస్తూ
# పరువునష్టం కేసు వేస్తాం

**: టీజీపీఎస్సీ**




**హైదరాబాద్,మార్చి6:**తెలంగాణ పబ్లిక్ కమీషన్ (టీజీపీఎస్సీ) మొత్తం 563 గ్రూప్ 1 పోస్టుల భర్తీకి సంబంధించి గతేడాది గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలు అక్టోబర్ 21వ తే దీ నుంచి అక్టోబర్ 27వ తేదీ వరకు మొత్తం 7 పేపర్లకు రాష్ట్ర వ్యాప్తంగా పలు పరీక్ష కేంద్రాల్లో నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ పరీక్షలకు మొత్తం 31,383 మంది క్వాలిఫై అవగా కేవలం 21,093 మంది అభ్యర్థులు మాత్రమే హాజరయ్యారు. అంటే 67.17 శాతం మాత్రమే పరీక్ష రాశారన్నమాట. దీని ప్రకారం ఒక్కో పోస్టుకు దాదాపు 38 మంది పోటీపడుతున్నారు. మరోవైపు గ్రూప్ 1 మెయిన్స్ ఫలితాల వెల్లడికి ప్రభుత్వం చకచకా ఏర్పాట్లు చేస్తుంది. అయితే తాజాగా గ్రూప్ 1 ఉద్యోగాలపై కొందరు వ్యక్తులు తప్పుడు వార్తలను సోషల్ మీడియా వేదికగా ప్రచారం చేస్తున్నారు. తాజాగా వీటిపై స్పందించిన టీజీపీఎస్సీ ఆ వార్తలను ఖండించింది. సోషల్ మీడి యాలో జరుగుతోన్న అసత్య ప్రచారంపై పోలీసులకు ఫిర్యాదు చేసింది. పరువునష్టం దావా వేస్తామంటూ కమిషన్ ప్రకటించింది. అతి త్వరలోనే గ్రూప్ 1 ఫలితాలు వెల్లడిస్తామని స్పష్టం చేసింది. మార్కుల జాబితాను వెబ్‌సైట్‌లో పెడతామని.. అభ్యర్థుల లాగిన్‌లో పేపర్ల వారీగా మార్కులు చేసుకోవచ్చని పేర్కొంది. అంతేకాకుండా గ్రూప్ 1 నియా మక ప్రక్రియ పారదర్శకంగానే జరుగుతోందని, ఎలాంటి తప్పులు జరగకుండా చర్యలు తీసుకున్నామనీ పేర్కొంది. సోషల్ మీడియాలో చేస్తున్న తప్పుడు ప్రచారాలను అభ్యర్థులు నమ్మొద్దని విజ్ఞప్తి చేసింది. టీజీపీఎస్సీ గ్రూప్ -1 పోస్టుల అమ్మకమంటూ సోష ల్‌మీడియాలో గత కొన్ని రోజులుగా జోరుగా ప్రచారం జరగడంతో టీజీపీఎస్సీ స్పందించింది. తప్పుదోవ పట్టించే సమాచారాన్ని వ్యాప్తి చేస్తున్న వారిపై మార్చి 5 బేగంబజార్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది.



జానారెడ్డితో

## సిఎం రేవంత్ భేటీ

**హైదరాబాద్,మార్చి6:**తాజా రాజ క ీయాల నేపథ్యంలో అనూహ్యంగా సీఎం రేవంత్ రెడ్డి.. కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి జానారెడ్డి నివాసానికి వెళ్లారు. ఈ సందర్భంగా సుమారు అరగంటకు పైగా వీరి మధ్య పలు అంశా లపై చర్చ జరిగినట్లు తెలుస్తోంది. అయితే జానారెడ్డితో సీఎం రేవంత్ భేటీపై ప్రభుత్వ వర్గాలలో ఆసక్తికర చర్చ నడుస్తోంది. జానారెడ్డిని ప్రభుత్వ ముఖ్య సలహాదారుగా నియమిస్తారని ప్రచారం జరుగుతోంది. ప్రభుత్వం అడిగితే సలహాలు ఇస్తానని జానారెడ్డి బుధవారం మీడియాతో తెలిపారు. దీంతో వీరి భేటీపై అంతా ఆసక్తిగా చర్చించుకుంటున్నారు.

ఎస్ఎల్‌బీసీ ఘనటపై నిజాలు దాస్తున్న కాంగ్రెస్

## ప్రమాదం గురించి పట్టించుకోలేదు

**కమీషన్ల కోసమే పనులు : మాజీమంత్రి కేటీఆర్ ఆరోపణలు**



**హైదరాబాద్,మార్చి6:**ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో ప్రమాదం జరుగుతుందని ముందే తెలిసినా కాంగ్రెస్ ప్రభుత్వం నిజాలను దాచి ఉంచిందని మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపి ంచారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదం జరుగు తుందని ముందే రెండు నివేదికలు హెచ్చ రించినా ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. కార్మికుల ప్రాణాలను ఫణంగా పెట్టి, నిర్లక్ష్య ధోరణితో ప్రభుత్వం ముందుకు పోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పనులు జరుగుతున్న ప్రాంతాన్ని రెడ్ జోన్‌గా ప్రకటిస్తూ గతంలో రెండు నివేదికలు ప్రభుత్వం వద్ద ఉన్నా, కేవలం కమీషన్ల కోసమే పనులను నిర్వహించిందని కేటీఆర్ అన్నారు. ఆ నివేదికలలో చెప్పిన విధంగానే రెడ్ జోన్ ప్రాంతంలోనే ప్రమాదం జరిగిందని తెలిపారు. ఎనిమిది కుటుంబాల జీవితాలు చిన్నాభిన్నమయ్యాయయని ఆవేదన వ్యక్తం చేశారు.

# బీజేపీ ఎమ్మెల్సీకి ప్రధాని అభినందనలు

**న్యూఢిల్లీ,మార్చి6:** తెలంగాణలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయంతో కొత్తగా ఎన్నికైన మల్క కొమరయ్య, అంజిరెడ్డిని ప్రధాని మోదీ అభినందించారు. బీజేపీకి మద్దతుగా నిలిచిన తెలంగాణ ప్రజలకు ధన్యవా దాలు తెలిపారు. ప్రజలతో కలిసి పనిచే స్తున్న తమ పార్టీ కార్యకర్తలను చూసి గర్విస్తు న్నానన్నారు. కరీంనగర్-ఆదిలాబాద్-నిజామా బాద్-మెదక్ పట్టభద్రుల, ఉపాధ్యాయ నియోజ కవర్గపు ఎమ్మెల్సీలుగా బీజేపీ అభ్యర్థులు చిన న్మైల్ అంజిరెడ్డి, మల్క కొమరయ్య విజయం సాధించారు. కొమరయ్య విజయం రెండు రోజుల క్రితమే ఖరారుకాగా, పట్టభద్రుల ఫలితం బుధవారం వెలువడింది. కాగా, గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్య ఓట్ల లెక్కింపులో ఫలితం తేలకపోవడంతో.. రెండో ప్రాధాన్య



ఓట్లతో అంజిరెడ్డి గెలుపొందారు. రెండు రోజుల పాటు జరిగిన కౌంటింగ్ ప్రక్రియ అడుగడుగునా ఉత్కంఠ రేపింది. బీజేపీ-కాంగ్రెస్ అభ్యర్థుల మధ్య 'నువ్వానేనా' అన్నట్టుగా గెలుపు దోబూచులాడింది. ఉమ్మడి నాలుగు జిల్లాల్లో పట్టభద్రుల స్థానానికి మొత్తం 2,52,029 ఓట్లు పోలయ్యాయి. ఇందులో 28,686 ఓట్లు చెల్లలేదు.వీటిలో 75,675 బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డికి, 70,565 కాంగ్రెస్ అభ్యర్థి నరేంద ర్‌రెడ్డికి, 60,419 ఓట్లు బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణకు వచ్చాయి. నిబంధనల ప్రకారం మొదటి ప్రాధాన్యతలోనే 1,11,672 ఓట్లు పొందిన అభ్యర్థిని విజేతగా ప్రకటించాలి. కానీ మొదటి ప్రాధాన్యంలో ఏ అభ్యర్థికి కూడా అన్ని ఓట్లు రాలేదు. దీంతో రెండో ప్రాధాన్య ఓట్లు లెక్కించారు.

కాంగ్రెస్ పాలనలో ఏ ఒక్కవర్గం సంతోషంగా లేరు

# స్కాలర్‌షిప్‌లు రాక విద్యార్థుల తీవ్ర ఇబ్బందులు

**సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు**

**హైదరాబాద్,మార్చి6:** కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో ఓ వర్గం సంతోషంగా లేరని సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. పాలనపై అవగాహన సీఎం రేవంత్‌రెడ్డి అవగాహనరాహిత్యంతో అందరూ ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా స్కాలర్‌షిప్‌ల విష యంలో కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు పేద, మధ్యత రగతి విద్యార్థులకు శాపంగా విమర్శించారు. విదేశీ విద్యా పథకం కింద ఎంపికై, విదేశాలకు వెళ్లిన విద్యార్థులు స్కాలర్ షిప్ డబ్బులు రాక ఆవేదన చెందుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి చీమ కుట్టినట్లయినా లేకపోవడం దుర్మార్గమన్నారు. నిధులు విడుదల చేయకుండా తాత్సారం చేస్తుండడం.. పేద, మధ్యతరగతి విద్యా ర్థులకు శాపంగా మారుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే



విషయమై డిసెంబర్‌లో జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే, విద్యార్థులు ఇబ్బంది పడుతున్న విషయం ప్రభుత్వం దృష్టికి రాలేదని, స్కాలర్‌షిప్‌ల బకాయిల విడుదలకు మార్చి వరకు సమయం ఉందని మంత్రి సీతక్క సమాధానం ఇచ్చారని గుర్తుచేశారు. ఆ మాట చెప్పి మూడు నెలలు పూర్తికావస్తుందని, ఇప్పటివరకు మూడు రూపాయల బకా యిలు కూడా చెల్లించిన దాఖలు లేవని వెల్లడించారు. రేవంత్ సర్కారుకు బడా కాంట్రాక్టర్లకు బిల్లులు విడుదల చేయడంపై ఉన్న ధ్యాస, పేద విద్యార్థుల చదువులకు బకాయిలు చెల్లించడంపై లేదని మండిపడ్డారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సహా అగ్రవర్ణ పేద విద్యార్థులు విదేశాలకు వెళ్లి, ఉన్నత చదువులు చదవాలనే లక్ష్యంతో కేసీఆర్ ప్రారంభించిన విదేశీ విద్య పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం నీరుగారుస్తున్నదని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటివరకు ఒక్క విద్యార్థిని కూడా ఈ పథకం కింద ఎంపిక చేయలేదన్నారు. ఏడాదిన్నరగా ప్రక్రియ దరఖాస్తుల దశలోనే నిలిచిపోయిందని చెప్పారు. కొం దరు దరఖాస్తుదారులు ఇప్పటికే అప్పులు చేసి విదేశీ విద్యకు వెళ్లగా, మరికొందరు ఆర్థిక పరిస్థితులు అనుకూలించక పథకంలో ఎంపిక అవుతామేమో అనే ఆశతో ఇక్కడే ఉండి ఎదురు చూస్తున్నారు.

బంగారం..బంగారమవుతోంది

## అందనంతగా రోజురోజుకూ పెరుగుదల

- పదిగ్రాములు లక్షకు చేరడం ఖాయమంటున్న విశ్లేషకులు
- పెళ్లిళ్ల సీజన్‌లో మరింత భారంగా ధరల పెరుగుదల



**న్యూఢిల్లీ,మార్చి6:** బం గారం..బంగారమవుతోంది. అంద నంతగా రోజురోజుకూ ధరల పెరుగు దలకల వరానికి గురిచేస్తోంది. పదిగ్రాములు లక్షకు చేరడం ఖాయమ ంటున్న విశ్లేషకుల మాటలతో మరింత ఆందోళన వ్యక్తం అవుతోంది. పెళ్లిళ్ల సీజన్‌లో మరింత భార ంగా ధరల పెరుగుదల సామాన్యులకు భారంగా మారింది. ఇలా బంగారం, వెండి ధరలు అడ్డూఅదుపు లేకుండా పెరుగుతున్నాయి. గత మూడు నెలల్లోనే బంగారం ధరలు అమాంతంగా పదివేలకు పైగా పెరిగాయి. దీంతో దాని దూకుడు ఎలా ఉందో గమనించవచ్చు. శుభకార్యాలు, పెళ్లిళ్ల సీజన్ ప్రారంభం కావడంతో బంగారం ధరలు రోజు రోజుకు ప్రజలకు అందనంతగా పెరుగుతున్నాయి. బంగారం ధర పెరగడానికి అంతర్జాతీయ పరిణామాలు ప్రధాన కారణంగా చెప్పవచ్చు. కాగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టారీఫ్‌హెచ్చరికలు, ఆర్‌బీఐ వడ్డీ రేట్ల కోత, ఫెడ్? వడ్డీ రేట్లు వంటి అంశాలు పసిడి ధరల్లో హెచ్చుతగ్గులకు కారణమవుతున్నాయని నిపుణులు చెబుతున్నారు. అయినప్పటికీ బంగారం ధర భారీగా పెరిగిన నేపథ్యంలో అత్యవసర పరిస్థితుల్లో బంగారు ఆభరణాలు కొనుగోలు చేయడం తప్పనిసరి అవుతోంది.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ గెలుపు కోసం బీఆర్ఎస్ కృషిచేయడం సిగ్గుచేటు

**అందుకే బీజేపీ గెలిచింది ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు బీఆర్ఎస్ లో నాయకులు లేరాకేటీఆర్ కవిత జైలుకు వెళ్లకుండా చీకటి ఒప్పందం చేసుకుంది సిగ్గుమాలిన రాజకీయాలు చేస్తున్న బీజేపీ. బీఆర్ఎస్ పార్టీలుమీ రహస్య ఒప్పందాలను ప్రజలు గమనిస్తున్నారు సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్**



**సిద్దిపేట జిల్లా**
ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ గెలుపు కోసం బీఆర్ఎస్ పార్టీ కృషి చేయడం సిగ్గుచేటు అని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. సిద్ధిపేటలో సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ మాట్లాడుతూ బీజేపీ బీఆర్ఎస్ పార్టీలు పేరుకి మాత్రమే వేరు అని కానీ లోలోపల వారు ఇద్దరు ఒక్కటే అని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఇష్టం వచ్చినట్లుగా బీజేపీ బీఆర్ఎస్ పార్టీలు డబ్బులు పంచారని అన్నారు. బీజేపీ కి బీఆర్ఎస్ మద్దతు తెలుపుతూ ఓట్లు వేశారని అందుకే బీజేపీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిచిందని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర పార్టీ ఎందుకు పోటీ చేయలేదో ప్రజలకు అయినా తెలపాలని అన్నారు. లేదంటే బీఆర్ఎస్ పార్టీలో పోటీ చేసేందుకు గ్రాడ్యుయేట్ నాయకులు లేరా అని అన్నారు. కాంగ్రెస్ పార్టీని ఓడించాలని బిజేపి కుట్రలు చేస్తే బీజేపీకి బీఆర్ఎస్ వత్తాసు పలికింది అని అన్నారు. కేటీఆర్ ఫార్ములా ఈ కారు రెస్ లో అరెస్టు కాకుండా బిజేపి అడ్డుపడుతూ కుట్రలు చేస్తుందని అన్నారు. మద్యం కుంభకోణంలో కవిత కూడా జైలుకు వెళ్ళకుంగా కేసుల నుండి తప్పించుకునేందుకు బీజేపీ బీఆర్ఎస్ చీకటి ఒప్పందాలు చేసుకున్నారని అన్నారు. పదవుల కోసం బీజేపీ బీఆర్ఎస్ సిగ్గుమాలిన రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. మీరు ఇద్దరు చేస్తున్న నాటకాలను రహస్య ఒప్పందాలను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ఏక్కువ స్థానాలను గెలుచుకుంటుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజన్ ఉన్న నాయకుడు అని ఆయన ఆధ్వర్యంలో రాష్ట్రం సుభిక్షంగా ఉంటుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి గ్యదారి మధు యువజన పట్టణ అధ్యక్షులు పట్టణ మైనార్టీ అధ్యక్షులు సలీం రాకేష్ అనిల్ రాహుల్ తదితరులు పాల్గొన్నారు..

# హెల్మెట్ తప్పనిసరి అవగాహనా సదస్సు

**సిఐ గిరిబాబు,యస్ఐ జి రామకృష్ణ**



**విస్సన్నపేట:న్యూస్-9(ప్రతినిధి కమలాకర్)**
తిరువూరు నియోజకవర్గంలోనీ విస్సన్నపేట మండలంలోని గ్రామ శివారులో నిర్వహించిన హెల్మెట్ ప్రాధాన్యత గురించి అవగాహనా సదస్సులో పెద్ద సంఖ్యలో వాహన చోదకులు పాల్గొన్నారు,ఈ సందర్భంగా సిఐ గిరిబాబు మాట్లాడుతూ ప్రయాణాలు చేసే వాహన చోదకులు విధిగా హెల్మెట్ ధరించాలని తద్వారా సురక్షంగా గమ్యం చేరుకోవటం శ్రేయస్కరం అని అలాగే ఇంటి నుండి బయటకు వెళ్ళే సమయంలో కుటుంబ సభ్యులను జ్ఞాపకం పెట్టుకోవాలని మితిమీరిన వేగంతో ప్రమాదాలను గురిచేస్తుంది తెలియచేసారు ప్రతి ఒక్కరూ భాద్యతగా వ్యవారించి కచ్చితంగా ప్రతి ఒక్క వాహన చోదకులు నిబంధనలను పాటించాలని ప్రభుత్వ ఆదేశాలను తూచా తప్పకుండా పాటించి కుటుంబాలు సంతోషంగా ఉండేలా చూసుకోవాలని మితిమీరిన ప్రయాణాలు నిర్లక్ష్యమైన వైఖరి వల్ల కుటుంభం చిన్నాభిన్నం కాకుండా చూసుకోవాలని హితువు పలికారు ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సత్రు మరియు పెద్ద సంఖ్యలో వాహన చోదకులు పాల్గొన్నారు

# కొత్త పోర్టల్ ను ప్రారభించనున్న పవన్

**నేటినుంచి పంచాయతీల్లో ఆన్లైన్ వసూలు**



**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**
రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ పన్నుల వసూళ్లపై కీలక నిర్ణయం తీసుకుంది. స్వర్ణ పంచాయత్ పేరుతో ఒక కొత్త ఆన్లైన్ పోర్టల్ ప్రారంభించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. డిప్యూటీ సీఎం, పంచాయతీ రాజ్ మంత్రి పవన్ కళ్యాణ్ రేపు ఈసేవలను ప్రారంబి ంచనున్నారు. రాష్ట్రంలోని పంచా యతీల ద్వారా వసూలయ్యే పన్నులన్నీ ఈ పోర్టల్ ద్వారా చెల్లించవచ్చు. పంచాయతీ పన్నుల చెల్లింపులు, పారదర్శకంగా మరియు సమర్ధ వంతంగా చెల్లించవచ్చు.

# నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీకి సహకరించవద్దు ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపిఎస్

**చర్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని బట్టిగూడెం, రామచంద్రాపురం గ్రామాల్లో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రామ్ లో పాల్గొన్న భద్రాచలం ఏఎస్పీ**





**భద్రాద్రి కొత్తగూడెం :**
జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఆదేశాల మేరకు చర్ల పోలీసులు మరియు సిఆర్పిఎఫ్ అధికారులతో కలిసి భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపిఎస్ చర్ల మండల పరిధిలోని ఏజెన్సీ గ్రామాలైన బట్టిగూడెం,రామచంద్రాపురంలో ఏర్పాటు చేసిన కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రామ్ లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఈ రెండు గ్రామాల్లోని ప్రతి ఇంటిని సందర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీకి ఎవరూ సహకరించవద్దని గ్రామస్తులకు సూచించారు.గ్రామాల్లోకి ఎవరైనా కొత్త వ్యక్తులు ప్రవేశిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని కోరారు.పరోక్షంగానైనా,ప్రత్యక్షంగానైనా నిషేధిత మావోయిస్టు పార్టీకి సహకరించిన వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఎలాంటి సమస్యలు ఉన్న పోలీస్ శాఖ తరపున అట్టి సమస్యలను సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో సిఆర్పిఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ రాజ్ కుమార్,చర్ల సిఐ రాజువర్మ,ఎస్ఐ నర్సిరెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై జగన్ చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండించిన గురజాల శాసనసభ్యులు యరపతినేని



**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**
ఎదుటి వ్యక్తిని గౌరవించలేని జగన్ మోహన్ రెడ్డి, అధికారం, అహంకారంతోని విర్రవీగి 151 సీట్ల నుంచి 11 సీట్లకు వచ్చినా గానీ, ఎదుటి మనిషి పట్ల ఇప్పటికి కూడా గౌరవించే విధానంలో ఎక్కడా కూడా మార్పు రాలేదు.
జగన్మోహన్ రెడ్డి ఇంకా అధికారంలోనే ఉన్నామనే భ్రమలో నోటికి వచ్చినట్టు మాట్లాడుతున్నాడు. వైసిపి అధికారంలో ఉండగా అవినీతి, అక్రమాలు, అహంకారంతో విర్రవీగటమే కాకుండా ఆనాడు చంద్రబాబు నాయుడు , లోకేష్ ,పవన్ కళ్యాణ్ , వారి కుటు ంబ సభ్యులను కూడా ఇష్టం వచ్చినట్లు మాట్లా డటమే కాకుండా, ఎన్నికల ముందు చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు చెయ్యడం వల్ల రాష్ట్ర ప్రజలు వైసీపీ ప్రభుత్వాన్ని అధికాం ములో నుంచి దించి వేయడమే కాకుండా, ప్రతిపక్ష హెూదా కూడా రాకుండా 11 సీట్లకే పరిమితం చేసినప్పటికీ జగన్మోహన్ రెడ్డికి ఇంకా సిగ్గు రాలేదు. డిప్యూటీ సీఎం గా ప్రభుత్వంలో ప్రముఖమైన స్థానంలో ఉన్న ఒక వ్యక్తిని పట్టుకొని ఆ విధంగా మాట్లాడడమనేది దిగజారుడుతనం. తల్లిని, చెల్లిని బజారుకు ఈడ్చి, సాంప్రదాయాలను గౌరవించలేని వ్యక్తి, కుటుంబ సభ్యులనే గౌరవించలేని వ్యక్తి, ఇంకా ఎదుటి వ్యక్తులను ఎలా గౌరవిస్తారనేది అర్థం చేసుకోవాల్సిన పరిస్థితి ఉంది సమాజంలో. ఇలాంటి వ్యక్తులను రాజకీయాల నుంచి కాదు, సమాజం నుంచి జగన్ లాంటి వ్యక్తులను వెలివెయ్యాలి.

# ఛలో ఢిల్లీ కరపత్రాలను విడుదల చేసిన యూఎస్ఎఫ్ఐ

**సిద్దిపేట జిల్లా అధ్యక్షులు గుడికందుల రవివిద్యా కార్పొరేటీకరణను ప్రోత్సహించే నూతన విద్యా విధానానికి వ్యతిరేకింగా ఉద్యమిద్దాంసిద్దిపేట జిల్లా కేంద్రంలో మార్చి 27న జరిగే ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ (యుఎస్ఎఫ్ఐ) సిద్దిపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది.**



**సిద్దిపేట జిల్లా,**
ఈ సందర్భంగా యుఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు గుడికందుల రవి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఉమ్మడి జాబితాలో ఉన్నటువంటి విద్య ను కేంద్రీకరణ దిశగా తీసుకువెళుతూ దేశవ్యాప్తంగా నూతన విద్యా విధానంలో భాగంగా తీసుకొస్తున్న ప్రతిపాదనలు ప్రాథమిక సూత్రాలను ఉల్లంగించటమేనని, దేశవ్యాప్తంగా యూనివర్సిటీలలో వైస్ ఛాన్సర్ నియామకాన్ని కేంద్రీకరించే దిశగా చేసే నిర్ణయం తీసుకోవడం దుర్మార్గమైన చర్య అని ఇది రాజ్యాంగం రాష్ట్రాలకు కల్పించిన హక్కులను కాలరాయటమే అని, రాజ్యాంగ హక్కులను హరించే దిశగా యూనివర్సిటీలను కాషాయీకరణ వైపు తీసుకెళ్లడమేనని ఆగ్రహించారు. 1956న పార్లమెంట్ యూజీసీని ఏర్పాటు చేసినప్పుడు విశ్వవిద్యాలయాలలో యూనివర్సిటీల ప్రమాణాలను నిర్ధారించడానికి అదేవిధంగా యూనివర్సిటీల సమన్వయానికి నిధులు, పరిశోధనా ప్రమాణాలు నిర్ధారించడానికి మెరుగుపరచడానికి ఏర్పాటుచేసిన యూజీసీ కృషి చేయాలని చట్టం స్పష్టం చేస్తుంది. కానీ నేడు వైస్ ఛాన్సర్ నియామకంలో అర్హతలు సవరిస్తూ కొత్త ప్రతిపాదన తెచ్చే అధికారం యూజీసీకి లేదని యుజిసి తెచ్చిన చట్టరీత్య చెల్లుబాటు అయ్యే అధికారం లేదని, కానీ కేంద్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన ముసాయిదాను విద్యార్థి లోకం తిప్పికొట్టాలని ఇది ప్రైవేటు యూనివర్సిటీల ప్రోత్సాహకానికి బ్యూరోక్రాట్లు, పరిశ్రమలకు సంబంధించిన వారిని విసిలుగా నియమించే విధంగా నిబంధనలను సడదింపు చేయటం దుర్మార్గమని ఇది యూనివర్సిటీ విద్యా ప్రమాణాలపై తీవ్రంగా ప్రభావం చూపిస్తుందని, ఉన్నత విద్యను కేంద్రం గుప్పెట్లో పెట్టుకొని కేంద్రీకృతం చేసి వ్యాపారమయం చేసే ఎత్తుగడను తిప్పి కొట్టాలని, రాజ్యాంగం కల్పించిన హక్కులను రక్షించుకోవాలని, వ్యవస్థ పట్ల, దేశ అభివృద్ధి పట్ల విద్యార్థులు దీన్ని వ్యతిరేకిస్తూ విద్యార్థులు పోరాటాలకు సన్నద్ధం అవ్వాలని పిలుపునిచ్చారు, అనంతరం భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ గా మార్చి 27 న నిర్వహించే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు సతీష్, జిల్లా నాయకులు కృపాకర్, ఉపేందర్, అభిలాష్, సంజు తదితరులు పాల్గొన్నారు...

# ఏపీలో గురుకుల విద్యార్థులకు శుభవార్త



**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**
ఏపీలో సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాల యాల సంస్థ ఆధ్వర్యంలో నడిచే గురుకులాల్లో 5వ తరగతి, ఇంటర్ ఫస్టియర్ ప్రవేశాలకు దర ఖాస్తుల స్వీకరణ గడువును మార్చి 13 వరకు పొడిగించారు. గతంలో విధించిన గడువు ఈ రోజుతో ముగుస్తున్న నేపథ్యంలో తాజాగా పొడిగించారు. అర్హత, ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఈ నెల 13వ తేదీలోగా దరఖాస్తులను ఆన్లైన్లో సమర్పించాలని ప్రభుత్వం సూచించింది.

# రొంపిచర్ల వాహనం ఢీకొని గొర్రెలు మృతి



**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-** కారు ఢీకొని గొర్రెల మృతి చెందిన ఘటన రొంపిచర్ల మం డలం, సంతగుడిపాడు గ్రామం వద్ద గురువాం చోటుచేసుకుంది. అద్దంకి నార్కెట్ పల్లి హైవేపై సంతగుడిపాడు సత్సంగం సమీప ంలో ఒం గోలు వైపు వెళుతున్న ఓ కారు గ్రా మం నుంచి పొలం వెళుతున్న గొర్రెలను ఢీకొ ట్టింది. ఈ ప్రమాదంలో 6 గొర్రెలు మృత్యు వా తపడ్డాయి. సమాచారంరొంపి చర్ల ఎస్ఐ మణ ికృష్ణ సంఘటనా స్థలానికి చేరు కొని దర్యాప్తు చేస్తు న్నారు. మరింత సమాచారం తెలియాల్సి ఉంది.

# మంద కృష్ణ మాదిగ ఆదేశాలకు మేరకు ఎమ్మార్పీఎస్ కార్యకర్తల డప్పుల ర్యాలీ





**తంగళ్ళపల్లి మార్చి 6:**జాతీయ అధ్యక్షుడు గౌరవ శ్రీ మంద కృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు డాక్టర్ షమీమ్ అక్తర్ గారి కమిషన్ రిపోర్ట్ లో నీ అంశాలను సవరించాలని కోరుతూ తంగళ్లపల్లి మండల కేంద్రంలోని తాడూరు ఎక్స్ రోడ్డు వద్ద నుండి ఎమ్మార్వో ఆఫీసు వరకు డప్పులతో ర్యాలీ గా వెళ్లి ఎమ్మార్వో జయంత్ కుమార్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మండల ఎమ్మార్పీఎస్ అద్యక్షులు సవనపెల్లి బాలయ్య మాట్లాడుతూ డాక్టర్ షమిమ్ అక్తర్ కమిషన్ గారు ఇచ్చిన రిపోర్టు లో ఎస్సీ వర్గీకరణ లోని అంశాలను సవరించాలని కోరుతూ మాదిగ, మాదిగ ఉప కులాలకు 11 శాతం కేటాయించాలని కోరారు.ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర ఎమ్మార్పీఎస్ నాయకుడు గుండ్రెడ్డి రాజు గారు జిల్లా కో కన్వీనర్ సవనాపెల్లి రాకేష్,జిల్లా డప్పు కళాకారుల ఉపాధ్యక్షులు పసుల దుర్గయ్య,మండల గౌరవ అధ్యక్షులు మల్యాల లచ్చన్న,ఉపాధ్యక్షులు కొమ్మెటా దేవయ్య,కుర్మా రాజు, చేదల రాకేష్ ,సీనియర్ నాయకులు కుర్మా రాజు,మునిగే శంకర్, చెదాల దేవయ్య,అక్కనపెల్లి కృష్ణ భగవాన్ గ్రామ ఎమ్మార్పీఎస్ నాయకులు శేఖర్, శ్రీకాంత్,బాలు,మహేష్, నానక్, డప్పు కళాకారులు పసుల రాములు, బొల్లారం అంజి, బిగుల్ల లింగయ్య,మ్యకల పోచయ్య, సవనపెల్లి మల్లేష్ పాల్గొన్నారు.

# పిడుగురాళ్ల మండల జనసేన పార్టీ నాయకులకు, కార్యకర్తలు, అభిమానులకు సమావేశం




**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**
7-3-2025 అనగా శుక్రవారం మధ్యాహ్నం 11:00 గంటలకు పిడుగురాళ్ళ పట్టణంలోని జానపాడు రోడ్ లో గల కన్వెన్షన్ హాల్ నందు గురజాల నియోజకవర్గ కార్యకర్తల సమావేశం, మార్చి 14 జరిగే జనసేన పార్టీ ఆవిర్భావ సభ గురించి చర్చించుట కొరకు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ యొక్క సమావేశమునకు ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్ససభ, నరసరావుపేట పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త, శ్రీ కిలారి రోశయ్య పాల్గొననున్నారు.కావున నియోజవర్గ జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, ప్రతి ఒక్కరు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుచున్నాము.

# ప్రభుత్వ విద్యను బలోపేతం చేస్తాం

**విద్యార్థుల ఆత్మహత్యల నివారణకు స్కూల్ వెల్ నెస్ టీమ్స్ ఏర్పాటువిద్యార్థుల్లో ఒత్తిడి, ఆందోళన తగ్గించేందుకు కౌన్సిలింగ్ప్రైవేటు యాజమాన్యంపైనా బాధ్యత ఉంది ఆత్మహత్యల నివారణకు అందరం కలిసికట్టుగా కృషిచేయాలి విద్యార్థుల ఆత్మహత్యలపై మండలిలో నారా లోకేష్**

**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**
విద్యార్థుల ఆత్మహత్యల నివారణకు అందరం కలిసికట్టుగా కృషిచేయాల్సిన అవసరం ఉందని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. కళాశాలల్లో విద్యార్థుల ఆత్మహత్యలపై మండలిలి సభ్యులు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇచ్చారు. కళాశాలల్లో విద్యార్థుల ఆత్మహత్యలు ఎవరికైనా బాధాకరం. నేను విద్యాశాఖ మంత్రి అయిన తర్వాత ఎవరైనా విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడితే.. సొంత పిల్లలకు జరిగినట్లుగా భావించి అధికారులు స్పందించాలని చెప్పాను. మానవతా కోణంలో మనం ఆలోచించాల్సిన అవసరం ఉందని చాలా స్పష్టంగా చెప్పాను. విద్యార్థుల ఆత్మహత్యలకు ఒక ప్యాట్రన్ అంటూ ఏమీ లేదు. 2016లో 6 గురు చనిపోతే..2019లో నలుగురు చనిపోయారు. 2021లో 7గురు చనిపోయారు. 2022లో 12 మంది, 2023లో 17మంది, 2024లో 6గురు చనిపోయారు. విద్యార్థుల ఆత్మహత్యలు పెరుగుతున్నాయనే ప్యాట్రన్ లేదు. అయితే ఆత్మహత్యలు జరుగుతున్నాయి. కాదని ఎవరూ అనడం లేదు. ఇవన్నీ ఇంటర్ విద్యలో చోటుచేసుకున్నవి. టెక్నికల్ ఎడ్యుకేషన్ విషయానికి వస్తే.. ఒకేదాది ఒకరిద్దరు చనిపోతే, మరో ఏడాది 11 మంది, మరో ఏడాది ఒకరు చనిపోయారు. దీనికి ప్యాట్రన్ లేదు. యూనివర్సిటీల్లో కూడా ఆత్మహత్యలు జరిగాయి. 2014 నుంచి 18 మంది చనిపోయారు.విద్యార్థుల ఆత్మహత్యల నివారణకు స్కూల్ వెల్ నెస్ టీమ్స్ ఏర్పాటుస్కూల్ వెల్ నెస్ టీమ్స్ ఏర్పాటుచేసి ప్రైవేటు, ప్రభుత్వ జూనియర్ కాలేజీలకు ఓరియంటేషన్ ఇచ్చి ఎర్లీయర్ సింప్టమ్స్ ను క్యాచ్ చేయాల్సిన అవసరం ఉంది. కేవలం జూనియర్ కాలేజీల నుంచి విశ్వవిద్యాలయాల వరకే కాకుండా పాఠశాల విద్యలో కూడా లైంగిక వేధింపుల ఆరోపణలు వస్తున్నాయి. స్కూల్ ఎడ్యుకేషన్ లో కూడా సుమారు 280 మంది కౌన్సిలర్స్ ను నియమించాం. వారు ఉపాధ్యాయులకు కూడా శిక్షణ ఇచ్చి ఎర్లీ సింప్టమ్స్ ను,



పిల్లల ప్రవర్తనలో మార్పును గమనించి, సరిచేయడంతో పాటు ప్రాపర్ కౌన్సిలింగ్ చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం. ఆత్మహత్యల నివారణకు అమెరికాకు చెందిన క్యూపీఆర్ ఇన్ స్టిట్యూట్ వారు బెంగళూరులో ఓ పార్ట్ నర్ తో ఒప్పందం చేసుకున్నారు. స్కూల్ కౌన్సిలర్ ట్రైనింగ్ కోసం గైడెన్స్, ఇంటర్వెన్షన్, క్రైసిస్ సపోర్ట్ మేనేజ్ మెంట్ కు వారితో సంప్రదిస్తున్నాం. ఇంటర్మీడియట్ విద్యార్థుల కోసం టెలీ కౌన్సిలింగ్ సర్వీస్ ఏర్పాటుచేస్తాం. పిల్లల్లో ఒత్తిడి, ఆందోళన తగ్గించేందుకు కౌన్సిలింగ్ నిర్వహిస్తాం. ప్రభుత్వ డిగ్రీ కాలేజీల విషయానికి వస్తే.. మెంటర్ మెంటీ సిస్టమ్ కూడా తీసుకురావడం జరిగింది. ఎన్ సీసీ, రెడ్ క్రాస్ ను కూడా పాఠశాల విద్యలో తీసుకురావాల్సిన అవసరం ఉంది. ఎన్ సీసీ డైరెక్టరేట్ ఇవ్వాలని కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్ గారిని కూడా కోరడం జరిగింది. రెప్యుటెడ్ ఎన్జీవోస్ తో ఒప్పందం కుదుర్చుకుని ఆత్మహత్యలు నివారించాలని, పిల్లల్లో ఎర్లీ సింప్టమ్స్ ను గుర్తించాలని మా అధికారులకు కూడా చెప్పడం జరిగింది.ప్రభుత్వ జూనియర్ కాలేజీలను బలోపేతం చేస్తాంవిద్యార్థులు ఒత్తిడిలో ఉన్నారనడంలో ఎలాంటి సందేహం లేదు. ఆత్మహత్యలకు ర్యాగింగ్, అకడమిక్ స్ట్రెస్, ఫీజు చెల్లింపులు ప్రధాన కారణం. ప్రభుత్వ జూనియర్ కాలేజీలను బలోపేతం చేయాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తోంది. గత ప్రభుత్వం హైస్కూల్ ప్లస్ తీసుకువచ్చారు. అక్కడ సబ్జెక్స్ టీచర్స్ ను ఇవ్వాలి. మండలానికి ఒక గవర్నమెంట్ జూనియర్ కాలేజీ ఉండాలి. మేం ఇంటర్ విద్యార్థులకు కిట్ తో పాటు మధ్యాహ్న భోజనం తిరిగి ప్రారంభించాం. ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో మెరుగైన విద్య అందించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం. ప్రైవేటు యాజమాన్యంపైనా బాధ్యత ఉందితల్లిదండ్రులు కూడా ఫీజు కట్టాం కాబట్టి అన్ని సబ్జెక్ట్ ల్లో మార్కులు రావాలని ఒత్తిడి పెడుతున్నారు. ఒత్తిడి తగ్గించేందుకు కూడా ఆలోచన చేస్తున్నాం. ఇంటర్మీడియట్ బోర్డులో సంస్కరణలు తీసుకువచ్చాం. కొత్త అవకాశాలు కల్పిస్తున్నాం. కరిక్యులమ్ రీవ్యాంప్ చేస్తున్నాం. తల్లిదండ్రుల నుంచి ఫీడ్ బ్యాక్ కూడా తీసుకుంటున్నాం. ఆత్మహత్యలు చోటుచేసుకోవడం చాలా తీవ్రమైన అంశం. తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, విద్యార్థులకు కౌన్సిలింగ్ ఉండాలి. ప్రైవేటు, గవర్నమెంట్ ఇద్దరికీ కౌన్సిలింగ్ ఉండాలి. ప్రైవేటు యాజమాన్యంపై కూడా బాధ్యత ఉంది. విద్యార్థుల ఆత్మహత్యల నివారణకు ఏం చర్యలు తీసుకుంటున్నారని వాకబు చేస్తున్నాం. హ్యుమిలియేషన్ ను కూడా తట్టుకోలేక పిల్లలు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఆత్మహత్యల నివారణకు అందరం కలిసికట్టుగా కృషిచేయాలి. ప్రభుత్వం చాలా సీరియస్ గా ఉంది. విద్యాశాఖలో అనేక సంస్కరణలు తీసుకువస్తున్నాంప్రభుత్వ విద్యను కూడా బలోపేతం చేసి పరిశ్రమలకు అనుసంధానించాలి. ప్రభుత్వ పాఠశాలల్లో 12 లక్షల మంది విద్యార్థులు తగ్గారు. కూటమి ప్రభుత్వం విద్యాశాఖలో అనేక సంస్కరణలు తీసుకువస్తోంది. ప్రభుత్వ జూనియర్ కాలేజీలు, పాఠశాలలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది. మౌలిక సదుపాయాలు, బోధనను మెరుగుపర్చడంతో పాటు, ఖాళీలను భర్తీ చేయాల్సిన అవసరం ఉంది. ఇవన్నీ చేసి విద్యార్థులకు మెరుగైన విద్యను ప్రభుత్వమే అందించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. పాఠశాలల్లో యాక్టివ్ ఏపీ ప్రాజెక్ట్ కింద వచ్చే ఏడాది నుంచి వారానికి 150 నిమిషాలు ఫిజికల్ యాక్టివిటీ ఏర్పాటుచేస్తాని, స్కూల్స్ గ్రౌండ్స్ అన్నీ మ్యాప్ చేసి మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. చక్రపాణి నివేదికపై అధ్యయనం చేయాల్సి ఉందన్నారు.

## పారి శుద్ధ నిర్మూలనకు శ్రీకారం చుట్టిన గ్రామ సర్పంచ్



### సాదుపాటి నాగ మల్లీశ్వరి

**విస్సన్నపేట:న్యూస్-9(ప్రతినిధి కమలాకర్)**
విస్సన్నపేట మండలంలోని షాదీఖానా సెంటరు నందు మురుగు కాలువల పూడికతీత పనులు ప్రారంభించి పర్యవేక్షించిన విస్సన్నపేట గ్రామ సర్పంచ్ శ్రీమతి సాదుపాటి నాగమల్లేశ్వరి ఇంచార్జ్ కె హరికృష్ణ కుమార్ ఎనిమిదో వార్డ్ మెంబర్ షాహిన,షేక్ కరీమా తదితరుల పరివేక్షణలో ఉద్ధ్రతిపదికన చర వేగంగా పనులు జరుగుతున్నాయి ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆరోగ్యమే మహాభాగ్యం అని సౌకర్యవంతంగా గ్రామాభివృద్ధి చెయ్యాలని నిర్ణయించుకున్నట్లు గ్రామ సర్పంచ్ సాధిపాటి నాగమల్లేశ్వరి అన్నారు.ఈ కార్యక్రమంలో సాధుపాటీ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## విస్సన్నపేట శ్రీ సిద్దార్థ ఎలైట్ పాఠశాల విద్యార్థుల ప్రతిభకు అవార్డుల పంట

**రాష్ట్ర మరియు జిల్లా స్థాయి అవార్డులు కైవసం చేసుకున్న శ్రీ సిద్ధార ఎలైట్ పాఠశాల**

**విస్సన్నపేట:న్యూస్-9(ప్రతినిధి కమలాకర్)**
విస్సన్నపేట మండలంలోని శ్రీ సిద్ధార్థ ఎలైట్ పాఠశాల విద్యార్థులకు రాష్ట్రస్థాయిలో నిర్వహించిన ఐ బి ఓ పోటీ పరీక్షలలో స్థానిక విస్సన్నపేట శ్రీ సిద్ధార్థ ఎలైట్ పాఠశాల విద్యార్థులు రాష్ట్ర జిల్లా స్థాయిలో విజేతలుగా నిలిచి బహుమతులను పొందడం జరిగి ంది.విజేతలుగా నిలిచిన విద్యార్థులకు మరియు శ్రీ సిద్ధార్థ స్కూల్ డైరెక్టర్ కి బెస్ట్ కరప్ కర స్పాండెంట్ అవార్డును హైదరాబాదులోని శ్రీ త్యాగరాయ గానసభలో ఒలింపియాడ్ వారు అవార్డులు



ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి విజేతగా నిలిచిన వై.జనిత్, జిల్లా స్థాయి విజేతలుగా నిలిచిన ఎన్. శ్రీరాం మరియు టి.అభిరామ్ చారి లకు శ్రీ సిద్ధార్థ విద్యాసంస్థల డైరెక్టర్ మేడ దీప్తి అభినందనలు తెలియజేశారు

# ఏపీలో తహసీల్దార్లకు కీలక బాధ్యతలు అప్పగింత

**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**
ఏపీలో తహసీల్దార్లకు కీలక బాధ్యతలు అప్పగింత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వం, జాతీయ స్థాయిలో చర్చలకు దిగకుండా, కొన్ని నిర్ణయాలను రాష్ట్రంలోనే అమలు చేయాలని భావిస్తోంది. తాజాగా, రాష్ట్రంలో ప్రభుత్వ భూముల అక్రమ రిజిస్ట్రేషన్లను రద్దు చేసే అధికారాన్ని జిల్లా కలెక్టర్ల నుంచి మండల తహశీల్దార్లకు అప్పగించాలని నిర్ణయించారు.ఈ మేరకు, ఏపీ రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆయన చెప్పినట్టు, 'ఈ మార్పు కలెక్టర్లపై ఉన్న పని ఒత్తిడిని తగ్గించేందుకు సహాయపడుతుంది. ఇది రిజిస్ట్రేషన్ల రద్దు ప్రక్రియను మరింత వేగవంతం చేస్తుందని' అన్నారు. ఆయన చెప్పినట్లుగా, ఇది పర్యవసానంగా మెరుగైన ఫలితాలు ఇవ్వగలిగే మార్పు అవుతుంది. ఈ మార్పు ముందుగానే ఉంటే, రాష్ట్రంలో భూముల రిజిస్ట్రేషన్ రద్దు ప్రక్రియ మరింత సత్వరంగా జరుగుతుందని తెలుస్తోంది. మరింత వేగంగా జరిగే ప్రక్రియ, స్థానిక పరిస్థితులను అనుసరించి నిర్ణయాలు తీసుకోవడానికి తహశీల్దార్లకు అధికారం ఇవ్వడం వల్ల మంచి ఫలితాలు రాబట్టగలవు.నిషిద్ధ భూముల రిజిస్ట్రేషన్: పాత విధానంఇంతకు ముందు, అసైన్డ్ భూములు, నివాస స్థలాల వంటి నిషిద్ధ భూముల రిజిస్ట్రేషన్లు రద్దు చేసే అధికారం జిల్లా కలెక్టర్లకు మాత్రమే ఉండేది. ఈ ప్రక్రియలో, మొదట సమాచారం అందిన వెంటనే విచారణ ప్రారంభించి, సబ్ రిజిస్ట్రార్‌కు తెలియజేయడం జరుగుతుంది. అయితే, ఈ విధానంలో గతంలో చాలా సారి కాలయాపన, వివాదాలు తలెత్తాయి. ఈ కారణంగా, జిల్లా కలెక్టర్ల మీద ఒత్తిడి పెరిగింది. దీంతో, ఈ క్రమంలో, స్థానిక పరిస్థితులపై పూర్తి అవగాహన ఉన్న తహశీల్దార్లకు ఈ అధికారం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది.రిజిస్ట్రేషన్ రద్దు ప్రక్రియ వేగవంతంఈ మార్పుతో, తహశీల్దార్లు స్థానిక స్థాయిలో జరిగిన అక్రమ రిజిస్ట్రేషన్లను పరిశీలించి, వాటిని వెంటనే రద్దు చేసే అథారిటీ అందుకుంటున్నారు. దీంతో, ప్రభుత్వం భావిస్తున్నదాని ప్రకారం, రాష్ట్రంలో భూముల అక్రమ రిజిస్ట్రేషన్లపై అవగాహన పెరిగే అవకాశం ఉంది.ప్రభుత్వ భూముల ఆక్రమణ: కట్టుదిట్టమైన నియంత్రణప్రభుత్వ భూముల ఆక్రమణ, అక్రమ రిజిస్ట్రేషన్లు ఎప్పటికప్పుడు పెరిగిపోతున్నాయి. ఈ పరిస్థితి సమాజంలో పెద్ద పెద్ద వివాదాలకు దారి తీస్తోంది. దాన్ని నియంత్రించడానికి కొత్త విధానం మరింత సహాయపడటమే కాకుండా, ప్రజలకు కూడా సహజంగా నష్టాలను తగ్గించడానికి ప్రయత్నిస్తుంది.రెవెన్యూ శాఖ మంత్రి పేర్కొన్నట్లుగా, ఈ మార్పు ద్వారా మంచి ఫలితాలు వస్తాయని భావిస్తున్నారు. ముఖ్యంగా, సమగ్రంగా, సమయపూర్వకంగా చేసే చర్యలు ప్రజల సౌకర్యానికి అనుగుణంగా ఉంటాయి. ఈ కీలక నిర్ణయంతో, భూముల అక్రమ రిజిస్ట్రేషన్లను నివారించడానికి ప్రభుత్వ చర్యలు మరింత సమర్థవంతంగా మారతాయి. అలాగే, స్థానిక అధికారుల చేతిలో అధికారం ఉండటం వల్ల, ఆంక్షలు, నియమాలు మరింత ఖచ్చితంగా అమలవుతాయి.

## నేటి నుంచి సాగర్ మాత మహోత్సవాలు


**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**
మాచర్ల మండలం విజయపురి సౌత్ లోని కృష్ణానది తీరాన వేంచేసియున్న ప్రముఖ పుణ్యక్షేత్రమైన సాగర్ మాత దేవాలయ మహోత్సవాలను శుక్రవారం నుంచి ఆదివారం వరకు అత్యంత వైభవంగా జరగనున్నాయి. భక్తుల కోరికలు తీర్చే తల్లి సాగర్ మాత ఆలయం రాష్ట్రంలోనే విశిష్టత కలిగిన దేవాలయంగా పేరుంది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు ఆలయానికి నిత్యం తరలి వస్తుంటారు. అక్కడ సాగరమాత



మహోత్సవాలు ఘనంగా నిర్వహిస్తారు.

## నారా లోకేష్ ని మర్యాదపూర్వకంగా కలిసిన గురజాల నియోజకవర్గ శాసనసభ్యులు యరపతినేని

**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**
గురువారం మధ్యాహ్నం అసెంబ్లీ సమావేశాలు ముగిసిన అనంతరం గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు. ఐటి, ఎలక్ట్రానిక్స్, విద్యా శాఖ మంత్రి, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసారు. నియోజకవర్గ అభివృద్ధి, తాజా రాజకీయ పరిణామాల పై ఇరువురి మధ్య సుదీర్ఘంగా చర్చ జరిగింది. నియోజకవర్గ అభివృద్ధికి 9 నెలల్లో చేపట్టిన పనులను యరపతినేని లోకేష్ కు వివరించారు. నిత్యం ప్రజల్లో ఉంటూ చేస్తున్న సేవా కార్యక్రమాలు గురించి వివరించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ గురజాలలో జరిగిన యువగళం పాదయాత్ర జ్ఞాపకాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గం అభివృద్ధికి సహకరించాలని యరపతినేని లోకేష్ ను కోరారు. గురజాల ప్రజలు ఎంతో నమ్మకంతో మనకు ఓటు వేసారు. వారి



ఆకాంక్షలు నెరవేర్చేలా నియోజకవర్గం అభివృద్ధికి పూర్తి స్థాయిలో సహకారం అందిస్తామని లోకేష్ హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో యువనాయకులు యరపతినేని నిఖిల్ కూడా పాల్గొన్నారు. నిఖిల్ ను ఆప్యాయంగా పలకరించిన లోకేష్ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చెయ్యాలని కోరారు.

# ప్రతి ఒక్క రైతు ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ లో పాల్గొనాలి



### రైతులు అందరూ ప్రకృతి వ్యవసాయంపై దృష్టి పెట్టాలి

**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**గురువారం నాడు కారంపూడి మండలం ఏం పీ డి ఓ ఆఫీసు లో మండల స్థాయి వ్యవసాయ శాఖ మరియు అనుబంధ శాఖలు, సెర్ప్ సిబ్బంది మరియు ప్రకృతి వ్యవసాయశాఖ ల తో మండలం లెవెల్ కన్వర్జెన్సీ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ మీటింగుకి ముఖ్యఅతిథిగా ఎమ్ ఏ ఓ ఎలమంద రెడ్డి హాజరై మాట్లాడుతూ రాబోయే ఖరీఫ్ పంటకు ముందు ప్రతి ఒక్క రైతు తన పొలం లో పీఎండీస్(నవధాన్య విత్తనాలు)చల్లాలని సూచిం చడం జరిగింది. ప్రకృతి వ్యవసాయ విధానాలు ఆచరించడం ద్వారా చీడ పీడల్ని నివరించడం జరుగుతుందని సూచించడం జరిగింది. జిల్లా యంకర్ రామచంద్రం మాట్లడుతూ ప్రీ మాన్ సూన్ డ్రై సొయింగ్ వేయడం వలన నేల గుళ్ళబారుతుంది, నీటినినిలువ చేసుకొనే శక్తి పెరుగుతుంది, నీటి ఎద్దడిని తట్టుకో గలుగుతుంది, ప్రధాన పంట ఖర్చు తగ్గుతుంది ఆదాయం పెరుగుతోంది అని తెలియ జేయడం జరిగింది. ప్రకృతి వ్యవసాయం చేయడం వలన రైతు కు ఖర్చు తగ్గి ఆదాయం పెరుగుతుందనీ తెలియ జేయడం జరిగింది. ఏ పి ఎమ్ శివ కుమార్ మాట్లాడుతూ ప్రతి యానిమేటర్ తన పరిధిలోని స్వయం సహాయక సంఘాల్లో గల ప్రతి రైతును ప్రకృతి వ్యవసాయం వైపు తీసుకువెళ్లాలని ప్రతి ఒక్కరూ కిచెన్ గార్డెన్ ఉండేవిధంగా చూడాలని చెప్పడం జరిగింది. ప్రస్తుతం మార్కెట్లో లభిస్తున్న కూరగాయలు ఆకులు తీసుకోవడం వల్ల వాటిలో విషపూరితమైన రసాయన పురుగు మందులు అధికంగా ఉన్నందువలన భయం కరమైన క్యాన్సర్ గుండె జబ్బు రక్తహీనత వసు్తందని సూచించడం జరిగింది.మండల సమాఖ్య, గ్రామసంఘం, ఎస్ హెచ్ జి ల లో ప్రకృ తి వ్యవసాయం అజెండా గా పెట్టాలని, ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ లో సపోర్ట్ చేయాలనీ చెప్పడం జరిగింది.ప్రకృతి వ్యవసాయంలో గత నాలుగు సంవత్సరాలు పైబడి నవధాన్య సాగు చేసి ఉత్తమ ఫలితాలు సాధించిన రైతులకు సన్మానం చేయడం జరిగింది. తరువాత వేసవికాలంలో కూడా విత్తనాలు మొలకెత్తడానికి వీలుగా విత్తన గుళికల విధానం ఎలా చేయాలో డెమో చేసి చూపించడం జరిగింది ఈ కార్యక్రమానికి మండల సీసీ, మల్లేశ్వర రావు, వీర కుమారి, సుజాత , సెరికల్చర్ యాకూబ్,జిల్లా ప్రకృతి వ్యవసాయ సిబ్బంది బి అప్పలరాజు డివిజన్ మాస్టర్ ట్రైనర్ బాజీ బాబు, యూనిట్ ఇంఛార్జి రమేష్ ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులు పాల్గొనడం జరిగింది

## ఏపీలో ఉదయం 11 గంటలోపే ఉపాధి పనులుకు ఆదేశాలు జారీ



**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**ఏపీలో ఎండలు పెరిగిన నేపథ్యంలో ఉపాధి హామీ పనులను ఉ.6 నుంచి 11 గంటల్లోపే ముగించాలని ప్రభుత్వం కలెక్టర్లు, డ్వామా పీడీలను ఆదేశించింది. అవసరమైతే సా.4 నుంచి 6 గంటల వరకు పనులు కొనసాగించాలని పేర్కొంది. పని ప్రదేశాల్లో నీటి వసతి, నీడ ఉండేలా షెడ్స్ ఏర్పాటు చేయాలంది. ప్రథమ చికిత్స కిట్లు, ఓ అర్ యస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలని పేర్కొంది.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# రైల్వే గూడ్స్ షెడ్ ను కొత్తపల్లిలో ఏర్పాటు చేశాకనే కరీంనగర్ లో మూసివేయాలి

## రైల్వే హ్యాండిలింగ్ ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయం ప్రారంభం





**కరీంనగర్, మార్చి 06:-**
కరీంనగర్ రైల్వే గూడ్స్ షెడ్ ను ఏప్రిల్ నెలలో కొత్తపల్లిలో ఏర్పాటు చేస్తున్న దృష్ట్యా, కొత్తపల్లిలో పూర్తిస్థాయిలో షెడ్ ఏర్పాటు చేశాకనే కరీంనగర్లో గూడ్స్ షెడ్ ను క్లోజ్ చేయాలని, దకరీం నగర్ డిస్ట్రిక్ట్ రైల్వే హ్యాండిలింగ్ అండ్ ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు పెద్ది లక్ష్మీనా రాయణ, కార్యదర్శి అబ్దుల్ సమద్ నవాబ్ కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలకు విజ్ఞప్తి చేశారు. గురువారం నగరంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఎదురుగా దకరీంనగర్ డిస్ట్రిక్ట్ రైల్వే హ్యాం డిలింగ్ అండ్ ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూ తన కార్యాలయాన్ని లీగల్ అడ్వైజర్, ప్రముఖ న్యాయవాది ఈ. మధుసూదన్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా పెద్ది లక్ష్మీనారాయణ అబ్దుల్ సమద్ నవాబ్ లో మాట్లాడుతూ హెచ్ అండ్ టి కాంట్రాక్టర్స్ ఇబ్బందులు రైల్వే కి సంబంధించిన 24 గంటల లోడింగ్ అన్ లోడింగ్ హమాలీల కొరత వారి సమస్యలు లారీ యజమానుల వివిధ సమస్యల పరిష్కారం కోసం ఈ కార్యాలయం వేదికగా ఉపయోగపడనుంది అని చెప్పారు. కరీంనగర్ రైల్వే స్టేషన్ మరియు గూడ్స్ షెడ్ ఏప్రిల్ మాసంలో కొత్త పెల్లికి తరలిస్తున్న నేపథ్యంలో కొత్తపల్లిలో గూడ్స్ షెడ్ ల సౌకర్యాలతో ఆధునిక హక్కులతో ప్రారంభించాకనే కరీంనగర్ లో ఉన్న గూడ్స్ షెడ్డును మూసివేయాలని విజ్ఞప్తి చేశారు. గతంలో ఖమ్మం జిల్లాలో ఇదేవిధంగా గూడ్స్ షెడ్యూల్ మరో చోటికి తరలించి కొత్తది ప్రారంభించకుండా పాతది మూసివేస్తే ఖమ్మంలో విపరీతమైనటువంటి సమస్యలను రైల్వే హైడెల్లింగ్ అండ్ ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్స్ ఎదుర్కొన్నారని గుర్తు చేశారు. రారైస్, బాయిల్డ్ రైస్, మక్కలు, ఎరువుల రవాణాకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. ఇందుకోసం రైల్వే శాఖకు, ఎఫ్ సి ఐ అధికారులకు, సివిల్ సప్లై శాఖకు, మార్కెట్ శాఖల అధికార యంత్రాంగానికి త్వరలో తమ సంఘం తరపున వినతి పత్రాలు అందజేస్తామన్నారు. రైతులకు లారీ ఓనర్లకు హమాలీలకు వ్యాపారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. ఉత్తర తెలంగాణకు గుండెకాయగా ఉన్న కరీంనగర్ రైల్వే జంక్షన్ ను రవాణా పరిధిలో పూర్తిస్థాయిలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా సౌకర్యాలు కల్పించాలని ప్రజా రవాణాకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వాలు చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షుడు బోయినపల్లి నర్సింగరావు, కోశాధికారి పోకల రవి, ఉపాధ్యక్షులు తోడుపనూరి కరుణాకర్, కాచం రవీందర్, చింతకింది శ్రీనివాస్, సయ్యద్ షర్ఫుద్దీన్, సహాయ కార్యదర్శి సురేష్, సయ్యద్ మొయిజుద్దీన్, పోకల సాంబయ్య, గుండేటి వేణు, సభ్యులు సొల్లేటి శంకరయ్య గిరిధర్లాల్ జోడి, రాజేశ్వర్ రెడ్డి, గోలి రవి, కాశిట్టి మహేష్, నలుమాచు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం చేసిన లీలా గ్రూప్ చైర్మన్ మోహన్ నాయక్



**మెదక్ మార్చి 6**
మెదక్ మండలం గుట్ట కింద పల్లి గ్రామానికి చెందిన గొల్ల లక్ష్మి అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఇట్టి విషయాన్ని లీలా గ్రూప్ చైర్మన్ సభ్యులు మన బంజారా జాతి ముద్దుబిడ్డ అయినటువంటి లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్కి తెలియజేయడం జరిగింది విషయం తెలుసుకున్న వెంటనే స్పందించి వారి ఇంటికి వెళ్లి పరామర్శించడం జరిగింది వారి ఇంటికి వెళ్లి 25 కిలోల బియ్యం 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేశారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చింతల వెంకట్ హవేలీ ఘన్పూర్ మాజీ ఎంపిటిసి శ్రీకాంత్ వార్డు మెంబర్ నాగ మల్లేశం గ్రామస్తులు కిష్టయ్య ఆగమయ్య ఏకయ్య పెద్దయ్య మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు అలాగే లీలా గ్రూప్ చైర్మన్ సభ్యులు పాల్గొనడం జరిగింది ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం చూసి గ్రామస్తులు చాలా గొప్ప పనులు చేస్తున్నారు అని లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్ ప్రశంసించడం జరిగింది మరియు మీరు ఇలాంటి సేవా కార్యక్రమాలు ఇలాగే కొనసాగించాలని కోరడం జరిగింది

# జిల్లాలో విద్యుత్ సరఫరా నిరంతరాయంగా అందించడం పట్ల విద్యుత్ శాఖ తీసుకుంటున్న చర్యలు భేష్ కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు





**మెదక్ జిల్లా పాపన్నపేట**
పాపన్నపేట మండలం కుర్తివాడ గ్రామంలో విద్యుత్ సరఫరా పై గ్రామస్తులను స్వయంగా అడిగి తెలుసుకుంటున్న లలెక్టర్పాపన్నపేట మండలం మిన్పూర్ సబ్ స్టేషన్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్మెదక్ జిల్లాలో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయడంలో విద్యుత్ శాఖ తీసుకుంటున్న చర్యలు హర్షనీయమని కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారుగురువారం కలెక్టర్ క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా మెదక్ జిల్లా పాపన్నపేట మండలంలో మిన్పూర్ 220/132 కెవి సబ్ స్టేషన్ ను విద్యుత్ శాఖ ఎస్.ఈ. శంకర్ సంబంధిత విద్యుత్ అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మెదక్ జిల్లా లో రానున్న వేసవిలో డిమాండ్ కు అణుగుణంగా ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ అధికారులకు ఆదేశించారు. విద్యుత్ ఉత్పత్తి చేయడంతో పాటు సరఫరా వ్యవస్థను మెరుగుపరచడంలో విద్యుత్ సంస్థలు ఎంతో ప్రగతిని సాధిస్తున్నాయని కితాబు పలికారు పాపన్నపేట మండలం మిన్పూర్ 220/132 కె వి సబ్స్టేషన్ ద్వారా జిల్లాలో 33/11 కె వి, 18 సబ్ స్టేషన్లకు నిరంతరాయంగా సరఫరా చేయడం జరుగుతుందన్నారు జిల్లాలో ఎలాంటి ఓవర్ లోడ్ లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా కు చర్యలు చేపట్టాలని సూచించారు.విద్యుత్ బ్రేకర్లను పరిశీలించారు. సంబంధిత రికార్డులను, విద్యుత్ యూనిట్ల వాడకాన్ని చూశారు. వ్యవసాయ రైతుల అభిప్రాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. లో వోల్టేజీ సమస్య లేకుండా గ్రామాల్లో విద్యుత్ సరఫరా సక్ర మంగా ఉండేలా చూడాలన్నారు. గ్రామాల్లో పర్యటించి విద్యుత్ సరఫరా పై స్వయంగా ప్రజలను అడిగి తెలుసుకున్నారు . సానుకూల స్పందనతో కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యుత్శాఖ అధికారులు, సిబ్బంది విధుల్లో అలసత్వం వహించ కూడదని సూచించారు . విద్యుత్ సంబంధించిన ఫిర్యాదులు వస్తే తక్షణమే పరిష్కరించాలన్నారు. వినియోగ దారులకు నాణ్యమైన విద్యుత్ను అందించాలన్నారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో ఎక్కడ విద్యుత్ అంతరాయం ఏర్పడినా వెంటనే 1912 కు టోల్ ఫ్రీ నెంబర్ కు విద్యుత్ వినియోగదారులు ఫోన్ చేసే విధంగా ప్రజలకు ఈ నెంబర్ తెలిసే విధంగా ప్రచారం చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ డీఈ బాషా, సబ్ డివిజనల్ ఏ.ఈ శ్రీనివాస్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ అదిలాబాద్ నిజాంబాద్ మెదక్ పట్టభద్రుల మరియు ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి ఘన విజయం సాధించిన సందర్భంగా మెదక్ పట్టణంలోని రాందాస్ చౌరస్తాలో బిజెపి జిల్లా అధ్యక్షుడు ఆధ్వర్యంలో సంబరాలు



**మెదక్ మార్చ్ 6**
ఉమ్మడి కరీంనగర్ అదిలాబాద్ నిజాంబాద్ మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ మరియు ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులు అంజిరెడ్డి కొమురయ్య ఘన విజయం సాధించిన సందర్భంగా మెదక్ జిల్లా బిజెపి అధ్యక్షుడు వల్దాస్ మల్లేష్ గౌడ్ అధ్వానంలో మెదక్ పట్టణంలోని రాందాస్ చౌరస్తాలో విజవాత్స ఉత్సవాలు నిర్వహించారు అదేవిధంగా వారు మాట్లాడుతూ ఈ విజయానికి సహకరించి ఓటు వేసినటువంటి ప్రతి ఒక్క గ్రాడ్యుయేట్ మరియు ఉపాధ్యాయుల ఓటర్స్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో బిజెపి మెదక్ జిల్లా మాజీ అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ పట్టణ అధ్యక్షుడు నాయని ప్రసాద్ మహిళ జిల్లా అధ్యక్షురాలు బెండల వీణ మెదక్ జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షుడు గడ్డం కాశీనాథ్ మెదక్ జిల్లా బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు సతీష్ పటేల్ సత్తన్న నాగరాజు విజయ్ ఎక్కలేని మధు నాగేష్ గౌడ్ రామ్ రెడ్డి రాజు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# గీతా గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషన్స్ అధినేత రామాంజనేయులు కు గౌరవ డాక్టరేట్ ప్రదానం



**తూప్రాన్, మార్చి06,**
తూప్రాన్ పట్టణంలోని గీత హై స్కూల్ కరస్పాండెంట్ రామాంజనేయులు గౌరవ డాక్టర్ పొందారు. గత 31 ఏళ్లుగా విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నందుకు వరల్డ్ కల్చర్ అండ్ ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ కమిషన్ గౌరవ డాక్టరేట్ ప్రకటించింది. ఈరోజు న్యూఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో రామాంజనేయులుకు గౌరవ డాక్టరేట్ ను ప్రదానం చేశారు. గౌరవ డాక్టరేట్ లభించడం పట్ల పాఠశాల సిబ్బంది, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రామాంజనేయులు మాట్లాడుతూ అంకిత భావంతో విద్యా సంస్థలను ఏర్పాటు చేసి ఉన్నత విద్యను అందిస్తూ చాలామంది విద్యార్థులను ప్రోత్సహించి ప్రయోజకులగా తీర్చిదిద్దడంలో చేసిన సర్వీస్ కు గుర్తింపుగా విశిష్టమైన గౌరవ డాక్టరేట్ రావడం చాలా ఆనందంగా సంతోషంగా ఉందని అన్నారు. మున్ముందు మరింత మెరుగైన విద్యను అందించి ఆశయ సాధన కోసం కృషి చేస్తానని తెలిపారు.

# అడ్డగోలుగా అక్రమ మట్టి తవ్వకాలు





**కీసర 6 మార్చి (న్యూస్ 9) ప్రతినిధి:**
స్థానికుల డిమాండ్: అక్రమ మట్టి తవ్వకాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలి. సంబంధిత అధికారుల పాత్ర పై విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలి. సర్వేనెంబర్ 823లో మట్టి తవ్వకాలను పూర్తిగా నిలిపివేయాలి.ఈ వ్యవహారంపై ఉన్నతా ధికారులు స్పందిస్తారా? లేక అక్రమ మాఫియా మళ్లీ దౌర్జన్యాలకు పాల్పడుతుందా? అన్నది వేచి చూడాలి.కీసర రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 823 ప్రాంతంలో అక్రమ మట్టి తవ్వకాలు విఎ రీతంగా జరుగుతున్నాయి. ప్రభుత్వ నియమాలను పట్టించు కోకు ండా అధిక సంఖ్యలో లారీల ద్వారా మట్టి తరలింపు కొన సాగుతోంది. స్థానికుల సమాచారం మేరకు అధి కారుల మౌనమే ఈ అక్రమాలకు ప్రధాన కారణమని చెబు తున్నారు. రాత్రి వేళలో నిరభ్యంతరంగా జరిగే ఈ తవ్వకాల ద్వారా ప్రభుత్వానికి భారీగా ఆదాయం నష్టం వాటిల్లోందని ప్రజ లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్ని ఫిర్యాదులు చేసినా అధి కారుల నుంచి ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో అను మానాలకు తావి స్తుందని ప్రజలు వాపోతున్నారు.

# మద్దూర్ గ్రామాల్లో ఎన్ఎస్ఎస్ ఏడు రోజుల స్పెషల్ క్యాంప్....



**ఘట్కేసర్6మార్చ్(న్యూస్9)ప్రతినిధి:** షాబాద్ మండలం హైతాబాద్, మద్దూర్ గ్రామాల్లో సెయింట్ పయాస్ టెన్ డిగ్రీ ఉమెన్స్ కాలేజి వారు తువ్వక్కం ఎన్జియో వారి సహకారంతో ఎన్ఎస్ఎస్ స్పెషల్ కాంప్ ను 7 రోజులు గ్రామాల్లోని ఉండి సేవా, సర్వే వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్యంగా హైతాబాద్ గ్రామంలో ఆరోగ్యం, పరిశుభ్రతపై సర్వే, మద్దూర్ గ్రామంలో విద్యా సర్వే నిర్వహించారు. హైతాబాద్ గ్రామంలో పారిశుద్ధ్య కార్యకలాపాలు నిర్వహించి 300 కిలోల ప్లాస్టిక్ను సేకరించారు. రెండు గ్రామాల్లోని పాఠశాలల వద్ద గోడలకు పెయింటింగ్, ఆర్ట్ వర్క్ ప్రోగ్రామ్ లు నిర్వహించారు. రెండు గ్రామాలలోని ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాల పిల్లలతో మేము ఇంటరాక్టివ్ సెషన్లు జరిపించారు. ఆరోగ్యం, పరిశుభ్రత, ప్లాస్టిక్ వ్యర్థాలు, బయో డిగ్రేడబుల్ వ్యర్థాలపై వీధి నాటకాలు చేశారు. కార్యక్రమానికి ప్రోగ్రామ్ ఆఫీసర్లు ఆర్తి, ప్రీతి హైతాబాద్ గ్రామ సర్పంచ్, మహేంద్ర రెడ్డి, షాబాద్ ఎంపిఓ శ్రీనివా సరెడ్డి, హెడ్మాస్టర్ జయరాజ్ లు ఎన్ఎస్ఎస్ బృం దానికి మద్దతు ఇచ్చి ఏడు రోజుల ఈ ఎన్ఎస్ఎస్ క్యాంప్ కు సహాయ సహకారాలు అందించారు.

# ఉద్యోగులకు షాకిచ్చిన జియోస్టార్..

ప్రముఖ సంస్థల్లో ఉద్యోగాల కోతలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. ఇటీవల మెటా సహా పలు కంపెనీల్లో వేల మందిని తొలగించిన సందర్భాలు వెలుగులోకి రాగా, తాజాగా జియోలో కూడా లే ఆఫ్స్ ప్రకటించినట్లు తెలుస్తోంది. నవంబర్ 2024లో వయాకామ్ 18, వాల్ట్ డిస్నీ విలీనం తర్వాత జియోస్టార్ దాదాపు 1,100 మంది ఉద్యోగులను తొలగించనున్నట్లు తెలిసింది. తొలగింపులు సాధారణమని పలువురు నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఉన్న వనరులను ఉపయోగించుకోవడంతోపాటు సమర్థవంతంగా పనిచేసేవారికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో జియోస్టార్ నుంచి తొలగించే ఉద్యోగులకు ప్రత్యేక ప్యాకేజీని అందిస్తున్నట్లు సమాచారం. నోటీసులో ఉన్న ఉద్యోగులు కంపెనీలో ఎంతకాలం పనిచేశారనే దానిపై ఆధారపడి ఆరు నుంచి 12 నెలల జీతం పొందుతారు. సమాచారం ప్రకారం ఈ తొలగింపులు గత నెలలో ప్రారంభమయ్యాయి. విలీనం తర్వాత పునర్నిర్మాణంలో భాగంగా జూన్ 2025 వరకు ఇవి కొనసాగుతాయని తెలుస్తోంది.ఈ ఉద్యోగాల కోతలు ప్రధానంగా పంపిణీ, ఆర్థిక, వాణిజ్య, చట్టపరమైన విభాగాలలో కార్పొరేట్ స్థానాలను ప్రభావితం చేస్తాయని ఆయా వర్గాలు చెబుతున్నాయి. వయాకామ్ 18, డిస్నీ స్టార్ ఇండియా విలీనం తర్వాత భారతదేశంలో అతిపెద్ద మీడియా, వినోద సంస్థగా జియోస్టార్ ఏర్పడింది. ఈ క్రమంలో కొత్త సంస్థ తమ సామర్థ్యాన్ని పెంచుకోవడం, అధిక వృద్ధి రంగాలైన క్రీడలు, ఆన్‌లైన్ స్ట్రీమింగ్‌పై ఫోకస్ చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది.ఈ క్రమంలో ఒకే వ్యాపారాలు కలిగిన రెండు పెద్ద కంపెనీలు విలీనం అయినప్పుడు, తొలగింపులు సాధారణమని పలువురు నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఉన్న వనరులను ఉపయోగించుకోవడంతోపాటు సమర్థవంతంగా పనిచేసేవారికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో జియోస్టార్ నుంచి తొలగించే ఉద్యోగులకు ప్రత్యేక ప్యాకేజీని అందిస్తున్నట్లు సమాచారం. నోటీసులో ఉన్న ఉద్యోగులు కంపెనీలో ఎంతకాలం పనిచేశారనే దానిపై ఆధారపడి ఆరు నుంచి 12 నెలల జీతం పొందుతారు. ప్రతి సంవత్సరానికి, ఉద్యోగులకు ఒక నెల పూర్తి జీతం, అదనంగా ఒకటి నుంచి మూడు నెలల నోటీసు వ్యవధి కూడా లభిస్తుంది.ఈ ఉద్యోగాల కోతలు ప్రధానంగా పంపిణీ, ఆర్థిక, వాణిజ్య, చట్టపరమైన విభాగాలలో కార్పొరేట్ స్థానాలను ప్రభావితం చేస్తాయని ఆయా వర్గాలు చెబుతున్నాయి. వయాకామ్ 18, డిస్నీ స్టార్ ఇండియా విలీనం తర్వాత భారతదేశంలో అతిపెద్ద మీడియా, వినోద సంస్థగా జియోస్టార్ ఏర్పడింది. ఈ క్రమంలో కొత్త సంస్థ తమ సామర్థ్యాన్ని పెంచుకోవడం, అధిక వృద్ధి రంగాలైన క్రీడలు, ఆన్‌లైన్ స్ట్రీమింగ్‌పై ఫోకస్ చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది.ఈ క్రమంలో ఒకే వ్యాపారాలు కలిగిన రెండు పెద్ద కంపెనీలు విలీనం అయినప్పుడు, తొలగింపులు సాధారణమని పలువురు నిపుణులు చెబుతున్నారు.

## వివేకా వాచ్ మెన్ రంగన్న మృతి.. అనుమానంతో పోలీసులకు భార్య ఫిర్యాదు!




**కడప :**మాజీ మంత్రి వివేకానంద రెడ్డి హత్య కేసులో కీలక సాక్షిగా ఉన్న వాచ్‌మెన్ రంగన్న (70) మృతిపై అనుమానాలు వ్యక్తం చేస్తూ ఆయన భార్య సుశీలమ్మ పులివెందుల పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆమె ఫిర్యాదు ఇప్పుడు రాష్ట్రంలో చర్చనీయాంశమైంది. కొంతకాలంగా ఉబ్బసం, శ్వాసకోశ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న రంగన్న రెండు వారాల క్రితం కిందపడిపోయారు. దాంతో ఆయన కాలికి గాయమైంది. అప్పటి నుంచి తీవ్ర అనారోగ్యంతో ఇంట్లోనే విశ్రాంతి తీసుకుంటున్నారు. బుధవారం మధ్యాహ్నం ఊపిరాడటం లేదని కుటుంబ సభ్యులకు తెలియజేశారు. వెంటనే ఆయనను, రక్షణగా ఉన్న కానిస్టేబుల్ సహాయంతో కడప రిమ్స్‌కు తరలించారు. అయితే చికిత్స పొందుతున్న సమయంలో సాయంత్రం వైద్యులు ఆయన మరణించినట్లు వెల్లడించారు.పోలీసులు ఈ ఘటనపై అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు. వివేకా హత్య కేసులో రంగన్న కీలక సాక్షి కావడంతో అధికారులు దీనిని ప్రతిష్ఠాత్మకంగా పరిగణించారు. ఈ కేసును సీఐ ఉలసయ్య ఆధ్వర్యంలో దర్యాప్తు చేపట్టారు. ఈ నేపథ్యంలో రంగన్న మృతిపై అనుమానాలు ఉన్నాయంటూ ఆయన భార్య ఫిర్యాదు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. 2019 మార్చి 15న పులివెందులలో వైఎస్ వివేకానందరెడ్డి హత్యకు గురయ్యారు. అప్పట్లో వివేకా నివాసంలో వాచ్‌మెన్‌గా పని చేస్తున్న రంగన్న
ఈ హత్య కేసులో కీలకంగా మా రారు. సీబీఐ విచారణలో రంగన్న ఇచ్చిన వాంగ్మూలాలు రికార్డ్ అయ్యి ఉన్నాయి. సీబీఐ దాఖలు చేసిన ఛార్జ్‌షీట్‌లో రంగన్న పేరు ప్రముఖంగా ప్రస్తావించారు.కేసు దర్యాప్తు ప్రస్తుతం వేగంగా సాగుతుండగా రంగన్న అనారోగ్యంతో మరణించడం.. ఆయన మృతిపై భార్య అనుమానాలు వ్యక్తం చేయడంతో ఇప్పుడు ఈ కేసు దర్యాప్తు ఎలా ముందుకు సాగుతుందన్నది ఆసక్తిగా మారింది.

## నా భార్యను చంపేశా సార్.. పరుగులు తీసిన పోలీసులకు షాక్



**సంగారెడ్డి జిల్లా :**పోలీస్ స్టేషన్ కు వచ్చిన ఒక వ్యక్తి.. తాను తన భార్యను చంపేశానని.. లొంగి పోయేందుకు వచ్చినట్లుగా చెప్పటంతో ఒక్కసారిగా అలెర్టు అయ్యారు సంగారెడ్డి జిల్లాలోని కల్హేర్ పోలీ సులు. తన భార్యను కత్తితో పొడిచి చంపేశానని చెప్పారు. ఇటీవల కాలంలో పెరిగిన దారుణాల నేపథ్యంలో సదరు వ్యక్తి ఇచ్చిన సమాచారాన్ని అందుకున్న పోలీసులు వెంటనే సిబ్బందితో కలిసి సదరు వ్యక్తి చెప్పిన గ్రామానికి హడావుడిగా వెళ్లిన వారికి ఊహించని షాక్ తగిలింది.సదరు వ్యక్తి చెప్పిన చోట అతడి భార్య క్షేమంగా ఉండటంతో ఉలిక్కిపడ్డారు. సదరు వ్యక్తి తాగిన మైకంలో పోలీ సుస్టేషన్ కు వచ్చి చేసిన రచ్చకు పోలీసులు అవాక్కు అయ్యారు. సంగారెడ్డి జిల్లా కల్హేర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఈ వింత ఘటనలో బద్యానాయక్ అనే మందుబాబు పోలీసుల్ని ఈ తీరులో బురిడి కొట్టించాడు.మద్యానికి బానిసైన అతడు తన భార్య చాందిబాయితో నిత్యం గొడవ పడుతూ ఉంటాడు. మంగళవారం రాత్రి మద్యం తాగి వచ్చి భార్యతో గొడవ పడ్డాడు. ఉదయం నిద్ర లేచేసరికి ఇంట్లో భార్య లేకపోవటంతో ఆమె తనను వదిలేసి ఎక్కడికో వెళ్లిపో యిందని భయపడ్డాడు. ఆ వెంటనే మరింత తాగాడు. ఆమత్తులో కల్హేర్ పోలీస్ స్టేష్ కు వెళ్లి ఎస్ఐ వెంకటేశం ముందు నిలబడి తాను తన భార్యను కత్తితో పొడిచి చంపినట్లుగా పేర్కొన్నాడు.దీంతో అప్రమత్తమైన పోలీసులు తండాకు వెళ్లి.. ఆమె గురించి వాకబు చేశారు. అక్కడి అంగన్ వాడీ కేంద్రం పక్కన చాంది బాయి నిద్రపోతోంది. ఆమె క్షేమంగా ఉండటంతో అసలు విషయాన్ని గుర్తించిన పోలీసులు వెనక్కి తిరిగారు. తమను ఆటపట్టించిన బద్యా నాయక్ కు బ్రీత్ ఎనలైజర్ తో పరీక్షించి కౌన్సెలింగ్ ఇచ్చి హెచ్చరించి పంపేశారు. అసలు ట్విస్టు ఏమంటే.. తన భార్యను చంపేసినట్లు చెబితే వారే వెతికి తీసుకొస్తారన్న అతి తెలివితో ఈ అతి పని చేశారని గుర్తించారు.

## కలలోనూ నా భార్య వెంటాడుతోంది.. అధికారులకు పోలీసు రిప్లై



**ఉత్తరప్రదేశ్ :**విధులు సరిగా నిర్వహించటం లేదన్న ఆరోపణపై పోలీసు ఉన్నతాధికారులు ఇచ్చిన నోటీసుకు ఒక కానిస్టేబుల్ ఇచ్చిన రిప్లై.. సోషల్ మీడియాలో ప్రత్యక్షం కావటం.. అది కాస్తా వైరల్ గా మారింది. ఉత్తరప్రదేశ్ కు చెందిన ఒక కానిస్టేబుల్ తాను విధి నిర్వహణను సరిగా చేపట్టకపోవటానికి కారణం తన భార్యతో తనకున్న గొడవలేనని పేర్కొన్నారు. తన భార్య తనను కలలో కూడా వెంటాడుతోందని.. అందుకు రాత్రిళ్లు నిద్ర కూడా పట్టటం లేదన్నారు. ఈ కారణంతోనే విధులకు సరిగా హాజరు కాలేకపోతున్నట్లుగా చెప్పారు. యూపీలోని మీరట్ లో చోటు చేసుకున్న ఈ ఉదంతం సంచలనంగా మారింది. ప్రావిన్షియల్ ఆర్మ్డ్ కానిస్టేబులరీ విభాగానికి చెందిన ఒక కానిస్టేబుల్ కు ఇటీవల ఉన్నతాధికారులు క్రమశిక్షణా చర్యల నోటీసు జారీ చేశారు. విధులకు ఆలస్యంగా రావటం.. సరిగా యూనిఫాం ధరించకపోవటం.. యూనిట్ కార్యక్రమాలకు సరిగా హాజరు కాకపోవటంతో అతడిపై చర్యలకు వీలుగా నోటీసు జారీ చేసి వివరణ కోరారు.దీనికి ప్రతిగా ఆ కానిస్టేబుల్ సమాధానం ఇస్తూ.. వైవాహిక జీవితంలో ఉన్న విభేదాల కారణంగా తాను నిద్ర లేమితో బాధ పడుతున్నట్లుగా పేర్కొన్నారు. కలలో తన భార్య తనను వెంటాడుతోందని.. తన ఛాతీపై కూర్చొని తనను చంపేందుకు ప్రయత్నిస్తున్నట్లుగా పేర్కొన్నారు. ఈ కారణంగా రాత్రిళ్లు నిద్ర పోకుండా మేలుకవతో ఉంటున్నానని.. అందుకే విధులకు ఆలస్యంగా వస్తున్నట్లు చెప్పారు. తీవ్ర కుంగుబాటు సమస్యతో బాధ పడుతున్నట్లుగా పేర్కొన్న అతను.. తనకు జీవించాలనే కోరిక లేదన్నారు. ఆధ్యాత్మికం వైపు వెళ్లేందుకు సాయం చేయాలని అధికారుల్ని కోరారు.ఉన్నతాధికారులకు ఇచ్చిన రిప్లై లేఖ.. సోషల్ మీడియాలో పోస్టు కావటం సంచలనంగా మారింది. ఈ లేఖ వైరల్ కావటంతో ఉన్నతాధికారులు ఈ అంశంపై విచారణ చేపట్టారు. ఈ లేఖ సోషల్ మీడియాలోకి ఎలా వచ్చిందన్న అంశంపై ఆరా తీస్తున్నట్లుగా పీఏసీ 44వ బెటాలియన్ కమాండెంట్ సచింద్ర పటేల్ వెల్లడించారు. సంచలనంగా మారిన ఈ ఉదంతంలో సదరు పోలీస్ కానిస్టేబుల్ మీద ఎలాంటి చర్యలు తీసుకుంటారో చూడాలి.

## కన్నీరు పెట్టుకున్న కొండా సురేఖ నివాళి



**హైదరాబాద్ :**తెలంగాణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ విషాదంలో మునిగి పోయారు. తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. కన్నీటి పర్యంతం అయ్యారు. దీనికి కారణం- ఎంతో ఆత్మీయంగా, అపురూపంగా పెంచుకుంటోన్న పెట్ డాగ్ ఆకస్మికంగా మరణించడమే. దీన్ని ఆమె తట్టుకోలేకపోయారు. కన్నీటి నివాళి అర్పించారు.ఆ పెట్ డాగ్ పేరు హ్యాపీ. ఇన్ని రోజులూ తన వెంట తిరుగుతూ సందడి చేసిన హ్యాపీ శాశ్వతంగా దూరం కావడం కొండా సురేఖను తీవ్ర ఆవేదనకు గురి చేసింది. తనను వదిలి తిరిగి రాని లోకాలకు వెళ్లిపోయిన పెట్ డాగ్‌కు ఆమె కన్నీటి నివాళి అర్పించారు. పూలు చల్లి నివాళి అర్పించారు. సాష్టాంగ నమస్కారం చేశారు. అనంతరం ప్రత్యేకంగా అంత్యక్రియలు చేయించారు.మహేష్ బాబుతో ఎప్పటికీ నటించనని చెప్పిన ఏకైక స్టార్ హీరోయిన్ ఆమెపెంపుడు జంతువులు అంటే కొండా సురేఖకు చాలా ఇష్టం. ఆ ఇష్టంతోనే చాలాకాలంగా ఈ పెట్ డాగ్‌ను పెంచుకుంటోన్నారు. మంత్రిగా ఎంత పని ఒత్తిడిలో ఉన్నప్పటికీ ఇంటికి రాగానే తన చుట్టూ తిరుగుతూ సందడి చేసే హ్యాపీని చూస్తే మానసికంగా ఎంతో ప్రశాంతత కలుగుతుంటుందని చెప్పారు కొండా సురేఖ.హ్యాపీతో కొండా సురేఖకు ఆత్మీయ అనుబంధం ఉంది. ఈ ఉదయం ఆకస్మికంగా హ్యాపీ చనిపోవడంతో దిగ్భ్రాంతికి గురయ్యారు. కన్నీటి పర్యంతం అయ్యారు.

# సనాతనం కామెంట్స్..ఉదయనిధికి సుప్రీం ఊరట!



**తమిళనాడు:** సనాతనం అంటే ఒంటికాలుపై లేస్తారు డీఎంకే నేతలు. తమిళనాడులో ఇప్పుడంతా అక్కడ హిందీ భాష, డీలిమిటేషన్ పై సమరం నడుస్తోంది. తమిళ యువ దంపతులు ఇద్దరి కంటే ఎక్కువ పిల్లలను కనాలని సూచిస్తున్నారు. అలాగే హిందీ భాషపై పోరు సాగిస్తున్నారు తమిళ నేతలు. దేశాన్ని హిందియా చేస్తారా అని ప్రశ్నిస్తున్నారు. అలాగే వీరికి వ్యతిరేకంగా బీజేపీ నేతలు కౌంటర్ ఇస్తున్నారు. వచ్చే ఏడాది అక్కడ ఎన్నికలు ఉండటంతో ఇప్పటి నుంచే అక్కడ రాజకీయ పోరు ప్రారంభమైపోయింది.తమిళనాడులో హై వోల్టేజీ పాలిటిక్స్ నడుస్తున్న ప్రస్తుత టైంలో డీఎంకే యువనేత ఉదయనిధి ఆ మధ్య సనాతనంపై చేసిన ఘాటు వ్యాఖ్యలకు భారీ ఊరట లభించింది. 2023 సెప్టెంబర్ లో ఉదయనిధి స్టాలిన్ సనాతన ధర్మంపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. సనాతన ధర్మాన్ని డెంగీ, మలేరియాతో పోల్చారు. వాటిని నిర్మూలించాలని పిలుపునిచ్చారు. ఆ తర్వాత సైతం తన వ్యాఖ్యలను సమర్థించుకున్నారు. కులం, మతం ఆధారిత వివక్ష, సామాజిక అన్యాయాలను మాత్రమే తాను విమర్శించానని చెప్పారు.ఉదయనిధి వ్యాఖ్యలపై హిందూ సంఘాలు, బీజేపీ మండిపడ్డాయి. దేశంలోని పలు చోట్ల కేసులు నమోదయ్యాయి. మహారాష్ట్ర, బిహార్, కర్ణాటక, జమ్మూ కాశ్మీర్ లల్లో ఎఫ్ఐఆర్ లు రికార్డు అయ్యాయి. దీన్ని సవాల్ చేస్తూ ఉదయనిధి స్టాలిన్.. సుప్రీం కోర్టును ఆశ్రయించారు. ఆ కేసులన్నింటినీ ఏకీకృతం చేయాలంటూ పిటిషన్ దాఖలు చేశారు. తాజాగా విచారణ చేపట్టింది సుప్రీం ధర్మాసనం. ఉదయనిధి తరపున సీనియర్ అడ్వొకేట్ అభిషేక్ మను సింఘ్వీ తన వాదనలు వినిపించారు. అనేక రాష్ట్రాల్లో ఇప్పటికే ఉన్న ఎఫ్ ఐఆర్లతో పాటు బిహార్ లో కొత్తగా ఫిర్యాదులు దాఖలయ్యాయని బెంచ్ దృష్టికి తీసుకొచ్చారు. నుపుర్ శర్మ సహ ఇలాంటి కేసుల్లో సుప్రీం కోర్టు గతంలో ఇచ్చిన తీర్పులను ఈ సందర్భంగా సింఘ్వీ ప్రస్తావించారు.ఈ విషయాన్ని సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్ తో కూడిన ఇద్దరు సభ్యుల ధర్మాసనం తీవ్రంగా పరిగణలోకి తీసుకుంది. కొత్త ఎఫ్ఐఆర్ లు, కేసులు నమోదు చేయవద్దని ఆదేశించింది. ఒక వేళ ఎఫ్ఐఆర్ లు నమోదు చేయాల్సి వస్తే తమ అనుమతి తీసుకోవడం తప్పనిసరి అని స్పష్టం చేసింది. అనంతరం విచారణను ఏప్రిల్ 28వ తేదీకి వాయిదా వేసింది.

# లగచర్ల,హకీంపేట భూసేకరణపై హైకోర్టు సంచలన తీర్పు!

**హకీంపేట:**లగచర్ల, హకీంపేటలో భూసేకరణపై తెలంగాణ హైకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. ఈ భూములకు సంబంధించిన భూసేకరణ నోటిఫికేషన్ ను రద్దు చేసింది. లగచర్ల, హకీంపేట భూసేకరణపై స్టే విధించింది. భూసేకరణ నోటిఫికేషన్ లో ఉన్న 8 ఎకరాల వరకు ఉన్న భూసేకరణను ఆపాలని హైకోర్టు ఆదేశాలు ఇచ్చింది.దుద్యాల మండలంలోని లగచర్ల, పోలేపల్లి, హకీంపేట్, పులిచర్లకుంట తండా, రోటిబండ తండాల పరిధిలో ఇండస్ట్రియల్ కారిడార్ కోసం 1177 ఎకరాల భూసేకరణకు టీజీఐఐసీ ద్వారా ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇందులో 534 ఎకరాలు ప్రభుత్వ భూమి కాగా 643 ఎకరాలు పట్టా భూమి ఉందని వెల్లడించారు దుద్యాల తహసీల్దార్ కిషన్.నష్టపరిహారం కింద ఎకరాలకు రూ.20 లక్షలు, 150 గజాల ప్లాటు, ఇంటికో ఉద్యోగం, ఇందిరమ్మ ఇంటి మంజూరుకు వికారాబాద్ కలెక్టర్ రైతులకు



హామీ ఇవ్వడంతో భూసేకరణకు అంగీకరించారు. పోలేపల్లి, హకీంపేట్, పులిచర్లకుంట తండాలో ఇప్పటికే సర్వే పూర్తయింది. పోలేపల్లి రైతులకు నష్టపరిహారం అందించారు. రోటిబండ తండా పరిధిలో ఉన్న 17 ఎకరాల ప్రభుత్వ భూమిని సర్వే చేసేందుకు అధికారులను రైతులు అడ్డుకోవడంతో ఉద్రిక్తత చోటు చేసుకుందన్న సంగతి తెలిసిందే.
కాగా, బాధితుల తరఫున హకీంపేటకు చెందిన శివకుమార్ పిటిషన్ వేయగా..అడ్వొకేట్ బీఎస్ ప్రసాద్ వాదనలు వినిపించారు. విచారణ జరిపిన జస్టిస్ జే శ్రీనివాసరావు ధర్మాసనం.. భూసేకరణపై స్టే విధిస్తూ గురువారం ఆదేశాలు జారీ చేశారు. కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ..తదుపరి విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది ధర్మాసనం.ఆ మధ్య లగచర్ల రైతుల ఆందోళన రాష్ట్రంలో సంచలనం రేపిన విషయం తెలిసిందే. ఈ వ్యవహారంపై కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ తీవ్రంగా విరుచుకుపడింది. ఆ పార్టీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి, పలువురు రైతులు జైలుకు కూడా వెళ్లారు. ఈనేపథ్యంలో హైకోర్టు తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టే అవకాశం ఉంది.

# నెల్లూరు పెద్దారెడ్డికి సిట్ కష్టాలు.. ఎంపీ సంతకం ఫోర్జరీ కేసులో అరెస్టు తప్పదా?



**నెల్లూరు :**కూటమి ప్రభుత్వంలో వైసీపీ నేతలపై వరుస కేసులు నమోదవుతున్నాయి. గత ప్రభుత్వంలో మంత్రులుగా పనిచేసిన నేతలు ఎవరినీ వదిలిపెట్టేలా లేరని ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే మాజీ మంత్రులు రోజా, కొడాలి నాని, జోగి రమేష్, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వంటి వారిపై కేసులు నమోదు చేస్తున్న ప్రభుత్వం.. తాజాగా మరో మాజీ మంత్రి, నెల్లూరు పెద్దారెడ్డి కాకాణి గోవర్ధన్ రెడ్డిపై ఫోకస్ చేసింది. గతంలో ఆయనకు వ్యతిరేకంగా నమోదైన ఫోర్జరీ కేసుపై దర్యాప్తునకు రెండు రోజుల క్రితం సిట్ వేసింది. పది మంది పోలీసు అధికారులతో ఏర్పాటు చేసిన ప్రత్యేక దర్యాప్తు బృందం కాకాణిపై ఉచ్చు బిగించేలా కదులుతోందని ప్రచారం జరుగుతోంది. 2021లో ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి సంతకాన్ని ఫోర్జరీ చేసి సర్వేపల్లి రిజర్వాయర్ నుంచి గ్రావెల్ కొల్లగొట్టారని పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డికి సంబంధం ఉందని గతంలో ఆరోపణలు వచ్చాయి. అయితే అప్పట్లో వైసీపీ ప్రభుత్వం ఉండటం, సర్వేపల్లి శాసనసభ్యుడిగా మంత్రిగా కాకాణి ఉండటంతో ఆయనపై చర్యలకు పోలీసులు వెనకడుగు వేశారని చెబుతున్నారు. అయితే ఈ విషయంలో తప్పు చేసింది ఎవరో తేల్చాలని ప్రస్తుతం ప్రభుత్వం నిర్ణయించడం.. కేసు పెట్టిన ఎంపీ మాగుంట కూడా టీడీపీలోనే ఉండటంతో కాకాణికి ఇబ్బందులు తప్పవనే ప్రచారం జరుగుతోంది.సర్వేపల్లి రిజర్వాయర్ నుంచి గ్రావెల్ తరలించిన విషయమై అప్పట్లో ప్రస్తుత ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తీవ్రంగా ఉద్యమించారు. ఆయన పోరాటం వల్లే అప్పట్లో గ్రావెల్ అక్రమంగా తరలిస్తున్న వాహనాలను అడ్డుకుని పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే అప్పట్లో పోలీసులు ఎంపీ మాగుంటను కూడా నిందితుడిగా చూపుతూ ఆయనకు నోటీసులిచ్చారు. ఆయన పేరుతో గ్రావెల్ తరలించడంతో పోలీసులు ఆయనను నిందితుడిగా చేర్చాల్సివచ్చిందని చెబుతున్నారు. దీంతో అసలు విషయం వెలుగుచూసింది. పోలీసులు నోటీసులు అందుకున్న మాగుంట కంగుతిన్నారు. తనకు తెలియకుండా తన పేరుతో గ్రావెల్ ఎలా తరలిస్తారని పోలీసులు, మైనింగు అధికారులను నిలదీశారు. దీంతో సర్వేపల్లి రిజర్వాయర్ నుంచి మట్టిని తరలించేందుకు అనుమతులు ఇవ్వాలని మాగుంట రాసిన లేఖ బయటపడింది. అయితే ఆ లేఖలో ఉన్న సంతకం తనది కాదని గ్రహించిన మాగుంట వెంటనే ఫోర్జరీ కేసు పెట్టారు. అయితే అప్పటి మంత్రి కాకాణి ఈ కేసు దర్యాప్తు ముందుకు వెళ్లకుండా అడ్డుకున్నారని టీడీపీ నేతలు ఆరోపిస్తున్నారు.అయితే వైసీపీ ప్రభుత్వం అండ చూసుకుని కోట్లాది రూపాయల గ్రావెల్ కొల్లగొట్టిన కాకాణిని వదిలిపెట్టకూడదనే ఉద్దేశంతో టీడీపీ నేతలు ఈ కేసును మళ్లీ తెరపైకి తెచ్చారు. దీంతో ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని నియమించింది. బాపట్ల ఎస్పీ పర్యవేక్షణలో బాపట్ల డీఎస్పీ విచారణాధికారిగా పది మంది పోలీసు అధికారులతో సిట్ వేసింది. ప్రభుత్వ ఆదేశాలతో వెంటనే రంగంలోకి దిగిన సిట్ పోలీసులు, వెంకటాచలం పోలీసుస్టేషన్ తోపాటు నెల్లూరు ఇరిగేషన్ కార్యాలయంలోనూ రికార్డులను స్వాధీనం చేసుకుంది. మాగుంట సంతకాలను ఫోర్జరీ చేసింది ఎవరు? అనే విషయమై లోతుగా దర్యాప్తు జరుపుతోంది. అయితే ఈ కేసులో అన్నివేళ్లూ మాజీ మంత్రి కాకాణినే చూపుతున్నాయని అంటున్నారు. దీంతో కూటమి ప్రభుత్వం నెక్స్ట్ టార్గెట్ కాకాణి అంటూ ప్రచారం జరుగుతోంది.

# ఆపరేషన్ ఆకర్ష్... జనసేన పక్కా వ్యూహం.. !

**పిఠాపురం:**ఆపరేషన్ ఆకర్ష్.. రాజకీయాల్లో తరచుగా వినిపించే మాట.. నాయకుల నోటి నుంచి తరచుగా వినబడే మాట కూడా. పాలిటిక్స్‌లో ఇది కామనే. పైగా.. ప్రత్యర్థి పార్టీలను లైన్‌లో పెట్టుకునేందుకు.. వాటి బలాన్ని తగ్గించేందుకు కూడా.. ఆపరేషన్ ఆకర్ష్ మంత్రం పార్టీలకు కామన్‌గా మారి పోయింది. ఇప్పుడు ఈ మంత్రాన్నే జనసేన పార్టీ కూడా పఠిస్తోంది. పార్టీ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. చాలా మంది తటస్థ నాయకుల నుంచి.. టీడీపీలోకి, బీజేపీలోకి చేరేందుకు ఇష్టపడి నాయకులు ఉన్నారు.ఇలాంటివారు.. ప్రత్యామ్నాయంగా జనసేనవైపు చూస్తున్నారన్నది కొన్నాళ్లుగా జరుగుతున్న చర్చ. ఇప్పు డు ఇలాంటి వారిని పిలిచి మరీ పార్టీలో చేర్చుకునేందుకు జనసేన పక్కా వ్యూహం రెడీ చేసుకున్నట్టు తెలుస్తోంది. ఈ నెల 14న జనసేన ఆవిర్భావ సభను ఏర్పాటు చేస్తున్నారు. నేరుగా పార్టీ అధినేత పవన్ కల్యాణ్.. సొంత నియోజకవర్గం పిఠాపురంలోని చిత్రాడి ప్రాంతంలో




నిర్వహిస్తున్న ఈ ఆవిర్భావ సభ వేదికగా సుమారు 10 మంది వరకు నాయకులను పార్టీలో చేర్చుకునే అవకాశం ఉందన్న సంకేతాలు వస్తున్నాయి.వీరిలో పిఠాపురం మాజీ ఎమ్మెల్యే. వైసీపీ నాయకుడు పెండెం దొరబాబు పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. ఈయనతోపాటు.. గాజువాక మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నాయకుడు తిప్పలనాగిరెడ్డి, ఆయన తనయుడు కూడా చేరుతున్నారన్న ప్రచారం జరుగుతోంది. ఇక, గుంటూరు జిల్లాకు చెందిన మాజీ మంత్రి, వైసీపీ నాయకురాలు మేకతోటి సుచరిత కూడా.. జనసేన తీర్థం పుచ్చుకోనున్నట్టు సమాచారం. అలానే.. విజయవాడకు చెందిన మరో వైసీపీ నాయకుడు కూడా జంప్ చేస్తారన్న ప్రచారం ఉంది. అలాగే.. ఓ కీలక మహిళా నేత, కాపు సామాజిక వర్గానికి చెందిన వైసీపీ మాజీ నాయకురాలు కూడా.. జనసేన తీర్థం పుచ్చుకుంటారని తెలుస్తోంది.ఇలా.. కీలకమైన 10 మంది నాయకుల వరకు .. జనసేన తీర్థం పుచ్చుకునేందుకు రెడీ అయినట్టు సమా చారం. వీరందరికీ ఆవిర్భావ సభా వేదికగా.. పవన్ కల్యాణ్ కండువా కప్పుతారన్న చర్చ జరుగుతోంది. ఆయా నాయకులతో ఇప్పటికేమాటా మంతీ కూడా అయిపోయిందని.. కేవలం కండువాకప్పడమే తరువాయని అంటున్నారు. ఇదే జరిగితే.. వైసీపికి భారీ ఎదురు దెబ్బ లేదని తెలుస్తోంది.

# సవక.. సవక.. ట్యాక్స్ ఫ్రీ టెస్లా..? వచ్చేస్తోంది భారత్ లోకి..



**అమెరికా:**అమెరికాలో భారతీయులు ఎగబడి మరీ కొనే కారు ఏది అంటే..? తమ జీవిత కాలంలో కొనాలని లక్ష్యంగా పెట్టుకునే ఆ కారు ఏదంటే..? టెస్లా.. మరి ఇలాంటి కారు భారత్ లోకి ఎందుకు రావడం లేదు..? ప్రపంచవ్యాప్తంగా లగ్జరీ కార్లన్నీ అతిపెద్ద మార్కెట్ అయిన భారత్ లో దుమ్మురేపుతుంటే టెస్లా మాత్రం ఎందుకు రాలేకపోయింది? దీనికి సమాధానం.. భారత్ లో తయారీ నిబంధన.భారత్ లో తయారీ యూనిట్ నెలకొల్పాలనేది.. అలాగైతేనే అనుమతి ఇస్తామని కేంద్ర ప్రభుత్వం టెస్లాకు విధించిన నిబంధన. అలా కాదు.. మేం ముందుగా బయట నుంచి తీసుకొచ్చి విక్రయిస్తాం.. తర్వాత తయారీ యూనిట్ పెడతాం అనేది టెస్లా ప్రతిపాదన. దీంతో ఇంతవరకు భారత మార్కెట్ లోకి రాలేకపోయింది.డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షుడు అయ్యాక అపర కుబేరుడు, టెస్లా అధినేత ఎలాన్ మస్క్ కు భారత ద్వారాలు తెరుచుకున్నాయి. పైగా మస్క్ ను ప్రభుత్వ సంస్కరణల విభాగం చీఫ్ గా నియమించారు ట్రంప్. ఇటీవల భారత ప్రధాని మోదీ అమెరికా పర్యటనలో మస్క్ తో భేటీ తర్వాత ఆ సంస్థ భారత మార్కెట్ లోకి వచ్చేందుకు రూట్ క్లియరైంది.ఇప్పుడు టెస్లాకు సంబంధించి మరో అప్ డేట్ వచ్చింది. అమెరికా నుంచి దిగుమతయ్యే కార్లపై సుంకాలను పూర్తిగా తొలగించేలా ఆ దేశంతో వాణిజ్య ఒప్పందంపై చర్చలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. భారత్ మాత్రం తక్షణమే సుంకాలను పూర్తిగా తొలగించడంపై ఆచితూచి స్పందిస్తోంది. ఇరు దేశాల అధికారుల మధ్య ఆటో టారిఫ్‌లు కీలక అంశంగా త్వరలో వాణిజ్య ఒప్పందంపై కీలక చర్చలు జరగనున్నాయి. దీంతో టెస్లా భారత మార్కెట్లోకి రావడం మరింత సులభమైంది.కార్ల దిగుమతిపై ప్రస్తుతం భారత్ 110 శాతం సుంకాలు విధిస్తోంది. మరే దేశంలోనూ ఆ స్థాయిలో సుంకాలు లేవని మస్క్ విమర్శించారు కూడా. ట్రంప్ సైతం ఇదే అంశంపై భారత్ మీద విమర్శలు చేస్తున్నారు. ప్రతీకార సుంకాలు విధిస్తామని కూడా హెచ్చరించారు. అమెరికా వర్గాలు భారత్ లో చాలా రంగాల్లో సుంకాలను తొలగించాలని డిమాండ్ చేస్తున్నాయి. ఆటోమొబైల్ రంగంపై జీరో టారిఫ్ అమలవుతుందని భావిస్తున్నారు.భారత్ లో ఏటా 40 లక్షల కార్లు విక్రయిస్తున్నారు. దేశీయ సంస్థలకు ప్రపంచంలోనే అత్యంత రక్షణ కల్పించే మార్కెట్ మనదే. కావడం గమనార్హం. ట్యాక్స్ విషయంలో రిలీఫ్ కల్పిస్తే టెస్లా అనుకున్నదాని కంటే తక్కువ ధరకే భారత రోడ్లపైకి రావొచ్చు.

# పాలిటిక్స్ సరే.. 'తంబి'ల నుంచి చాలానే నేర్చుకోవాలి!

**ఢిల్లీ :**ఎంత సేపూ... ఒకరినొకరు విమర్శించుకోవడం, ఒకరిపై మరొకరు దుమ్మెత్తి పోసుకోవడం వంటివి ప్రత్యర్థి పార్టీలకు చెందిన నాయకులకు, పార్టీలకు కూడా కామనే. విషయం ఏదైనా తన్నుకోవడమే పరమావధి అన్నట్టుగా రెండు తెలుగు రాష్ట్రాల్లోని రాజ కీయ పార్టీలు వ్యవహరిస్తున్నాయి. నిష్పక్ష పాతంగా చెప్పాలంటే.. రెండు తెలుగు రాష్ట్రాల్లోని పార్టీలకూ.. వ్యక్తిగత రాజకీయ ప్రయోజనాలే ముఖ్యమన్న విమర్శఎప్పుడూ వినిపిస్తూనే ఉంది. రాష్ట్రాలకు కేంద్రం అన్యాయం చేస్తున్నా.. మోడీ ఒక విధమైన ఒత్తిడి తెస్తున్నా.. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ.. ప్రతిపక్షంలో ఉన్న పార్టీలకు మాత్రమే ఇది కనిపిస్తుంది.(ఇప్పుడు అది కూడా లేదు).ఇక, అధికారంలో ఉన్న పార్టీలకు.. కేంద్రంపై పోరాడే శక్తి కూడా లేకుండా పోవడం మరో కొసమెరుపు. అయితే.. కేంద్రం అన్యాయం చేస్తోందని మాత్రం చెబుతారు. కానీ, ఉమ్మడి పోరాటాలు, కలసి కట్టుగా రాష్ట్ర ప్రయోజనాలకు గొడుగు పట్టడం.. ఉమ్మడిగా ఒకే వేదికపై కలిసి మాట్లాడడం వంటివి ఏపీ, తెలంగాణ రాజకీయాల్లో ప్రధాన ప్రత్యర్థి పార్టీలుగా ఉన్న బీఆర్ ఎస్-కాంగ్రెస్, టీడీపీ-వైసీపీలకు ఇప్పటి వరకు తెలియవనే చెప్పాలి. వీలు చిక్కినప్పుడు ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకోవడమే పని! కానీ. పొరుగున ఉన్న తమిళనాడు



నాయకులు మరోసారి తమ రాష్ట్ర ప్రయోజనాల విషయంలో చేతులు కలిపారు.తాజాగా సీఎం స్టాలిన్ అఖిల పక్ష సమావేశానికి పిలుపు ఇచ్చిందే తడవుగా.. కొన్ని గంటల ముందు కూడా .. ఆయనను తిట్టి పోసిన నటుడు విజయ్ నేతృత్వంలోని టీవీకే పార్టీ, ఇక, ప్రధాన ప్రత్యర్థి ఏఐఏడీఎంకే, కాంగ్రెస్ వంటి పార్టీలు.. మూకుమ్మడిగా కలిసి వచ్చి.. ముఖ్య మంత్రి చెంతనే కూర్చుని రాష్ట్ర ప్రయోజనాలపై సుదీర్ఘంగా చర్చించారు. అంతేకాదు.. ముక్కలు వేరైనా.. పార్టీలు వేరైనా.. సిద్ధాంత రాద్ధాంతాలు ఎలా ఉన్నా తామంతా తమిళనాడు బిడ్డలమని చాటి చెబుతూ.. తమిళనాడుకు వ్యతిరేకంగా కేంద్రం తీసుకునే ఏ చిన్న నిర్ణయాన్నయినా.. కలసి కట్టుగా వ్యతిరేకించాలని తీర్మానం చేశారు.

ఏంటా సమస్యలు..రెండు ప్రధాన సమస్యలు తమిళనాట రాజకీయాలను వేడెక్కించాయి. 1) త్రిభాషా సూత్రం. అంటే.. స్థానిక భాషతోపాటు హిందీని నేర్పించడం. దీనిపై కొన్నాళ్లుగా ఇక్కడ రాజకీయ పక్షాలు కేంద్రంపై నిప్పులు చెరుగుతున్నాయి. ఇక, అధికార పార్టీ నేత సీఎం స్టాలిన్ అయితే..కేంద్రానికి సవాళ్లు రువ్వుతున్నారు. తాజాగా అన్ని పార్టీలు(బీజేపీ తప్ప) చేతులు కలిపి.. రాష్ట్ర ప్రయోజనాల ను కాపాడేందుకు కేంద్రంపై పోరాటానికి సిద్ధమయ్యాయి.అదేవిధంగా 2వ సమస్య.. నియోజకవర్గాల పునర్విభజన. 2026లో కేంద్రం ఈ ప్రక్రియ చేపట్టనుంది. అయితే.. ఇది జరిగితే.. ప్రస్తుతం ఉన్న ఎంపీ సీట్లు తగ్గిపోతాయని తమిళనాట పెద్ద ఆందోళన వ్యక్తమైంది. ఈ నేపథ్యంలో దీనిపై కూడా.. రాజకీయ పక్షాలు చేతులు కలిపాయి. ఉమ్మడి పోరుకు రెడీ అయ్యాయి. అంతేకాదు.. బీజేపీ తమ రాష్ట్రానికి కించిత్తు నష్టం చేకూరిృనా.. అందరూ కలిసి ఢిల్లీ వెళ్లి పార్లమెంటు ముందు ధర్నా చేయాలని నిర్ణయించడం.. రాష్ట్ర ప్రయోజనాలకు వారు ఇస్తున్న ప్రాధాన్యాన్ని స్పష్టం చేస్తోంది. మరి ఈ తరహా రాజకీయాలు తెలుగు నాట ఎప్పుడు చూస్తామో

# బెంగళూరులో జుట్టు దొంగలు.. కోటి సరుకుతో జంప్!



**బెంగళూరు :**దొంగతనానికి కాదేదీ అనర్హం అన్నట్టుగా కొందరు దొంగలు విచిత్రమైన వస్తువులను ఎత్తుకెళ్తుంటారు. కొందరికి హోటళ్లలో స్పూన్లు ఎత్తుకురావడం సరదా. ఇక కొందరు ఆడవాళ్లకైతే బట్టల షాపుల్లోకి వెళ్లి చీరలు దొంగతనం చేస్తుంటారు. నాలుగురైదుగురు గుంపుగా వెళ్లి షాపు వాడిని బురిడి కొట్టిస్తారు. ఇక కొందరు దొంగలుంటారు. గుళ్ల ముందు విడిచిన చెప్పులను సైతం దొంగతనం చేస్తుంటారు. దొంగల్లో ఇలా నానా రకాల వెరైటీ దొంగలు ఉంటారు. ఒక్కొక్కసారి వారు చేసే దొంగతనాలు నవ్వు తెప్పిస్తూ ఉంటాయి. అప్పట్లో ఓ వైన్ షాపులో దొంగతనానికి వెళ్లిన దొంగ.. డబ్బులను ఎత్తుకెళ్దామని వచ్చి షాపులో ఫ్రీగా వచ్చింది కదా అని మందును ఫుల్లుగా తాగేశాడు. ఇంకేముంది ఆ షాపులోనే నిద్రలోకి జారుకుని గుర్రుపెట్టి పడుకున్నాడు. తీరా ఉదయం షాపు ఓనర్ వచ్చి పోలీసులకు పట్టించాడు.

ఇలా వెరైటీ దొంగతనాలు కోకొల్లలు. తాజాగా బెంగళూరులో ఓ వింత దొంగతనం జరిగింది. కొందరు దొంగలు జుట్టును కాజేశారు. అయితే ఈ దొంగతనం కామెడీని తెప్పించినా..దీని విలువ మాత్రం అక్షరాల కోటి రూపాయలు. అంటే కాస్ట్ లీ దొంగతనమే అన్నమాట. అసలు ఈ దొంగలకు జుట్టును చోరీ చేయాల్సిన ఆఘాయిత్యం ఎందుకు వచ్చిందో ఘటన లోతుల్లోకి వెళ్దాం..బెంగళూరు లక్ష్మీపూర్ క్రాస్ లోని ఓ గోదాములో విగ్గుల తయారీకి ఉపయోగించే జుట్టును నిల్వ ఉంచుతారు. వీటిని చైనా, బర్మా, హాంకాంగ్ కు ఎగుమతి చేస్తుంటారు. ఈక్రమంలోనే ఆరుగురు దుండగులు వాహనంలో వచ్చి గోదాములోని జుట్టుతో పరారయ్యారు. దీని విలువ 90 లక్షలకు పైమాటే. ఈ ఘటన ఫిబ్రవరి 28న జరగ్గా..లేటుగా బయటకు వచ్చింది. గోదాము యజమాని ఫిర్యాదుతో పోలీసులు కేసు ఫైల్ చేసి విచారిస్తున్నారు.

విగ్గుల తయారీ కోసం జుట్టును కొనుగోలు చేసేందుకు ఈమధ్యనే కొందరు గోదాముకు వచ్చారు. ఆ తర్వాత కొన్ని రోజులకే ఈ ఘటన జరిగిందని ఓనర్ చెప్పడంతో.. తెలిసిన వ్యక్తులే ఈ దొంగతనానికి పాల్పడినట్టు అనుమానిస్తు న్నారు.ఆడవాళ్ల దువ్వుకోగా ఊడిపోయిన చిక్కు వెంట్రుకలకు బోళ్లు ఇవ్వడం మనం చూస్తూనే ఉంటాం. వెంట్రుకలకు బోళ్లు ఇవ్వడమేంటో అనుకుంటాం. కానీ ఆ వెంట్రుకలకు ఎంతో డిమాండ్ ఉంటుంది. ఆడవాళ్లకు వాటిని కొనేవాళ్లు తెలివిగా.. తేలిగ్గా.. బోళ్లు అప్పజెప్పుతారు కానీ ఆ వెంట్రుకలు తులం వందల్లో ఉంటుందట. కిలో వేలు, లక్షల్లో ఉంటుందట. ఆడవాళ్ల జుట్టుకు ఇంత బ్యాక్ గ్రౌండ్ ఉంది కనుకనే బెంగళూరు దొంగల కన్ను జుట్టుపైన పడిందని నవ్వుకుంటున్నారు నెటిజన్లు.

# సొంత జనంపైనే బాంబులు.. దక్షిణ కొరియాలో ఘోరం

**కొరియా:**ఉత్తర కొరియాతో నిత్యం ఉప్పు-నిప్పు వాతావరణం ఉండే దక్షిణ కొరియాలో అనూహ్య ఘటన.. అది కూడా ఉత్తర కొరియా సరిహద్దులో ఓ ఊహించని ప్రమాదం.. ఇదేదో సాధారణ ప్రజలకు సంబంధించినది అయితే ఓకే.. కానీ, ఇందులో సైనిక అంశం ముడిపడి ఉండడమే కీలకంగా మారింది.దాయాది దేశమైన ఉత్తర కొరియా నుంచి ఎప్పుడూ ముప్పు ఎదుర్కొనే దక్షిణ కొరియా సాధారణంగా చేపట్టిన వాయుసేన శిక్షణ కార్యక్రమంలో అపశ్రుతి.. ఆ దేశ యుద్ధ విమానాలు పొరపాటున తమ సొంత ప్రజలపైనే బాంబులు జారవిడిచాయి.ఉత్తర కొరియా-దక్షిణ కొరియా మధ్య సరిహద్దులో కొంత భాగం డీ మిలటరైజ్డ్ జోన్ అనే సంగతి తెలిసిందే. అంటే అక్కడ సైనిక కార్యకలాపాలు ఏవీ సాగవు. ఇలాంటి సరిహద్దులకు కొన్ని కిలోమీటర్ల దూరంలో దక్షిణ కొరియాకు చెందిన ఫైటర్ జెట్ కేఎఫ్-16 బాంబులు వేసింది. అయితే, వారి దేశానికి చెందిన ప్రాంతమే.పోచెయోన్ స్థావరం



నుంచి 8 ఎంకే-82 శ్రేణి బాంబులతో బయల్దేరిన కేఎఫ్-16లో ఈ పొరపాటు జరిగింది. ఉత్తర కొరియా సరిహద్దులకు 25 కిలోమీటర్ల దూరంలో వేయాల్సి ఉండగా.. ఫైరింగ్ రేంజిలో నిర్దేశించిన టార్గెట్లపై కాకుండా దగ్గరల్లోని గ్రామ ప్రజల నివాసాలపై పడ్డాయి. నలుగురికి తీవ్రగాయాలు కాగా.. ముగ్గురు స్వల్ప గాయాలతో బయటపడ్డారు.బాధితులను సురక్షిత ప్రదేశాలకు తరలించినట్లు దక్షిణ కొరియా అధికారులు తెలిపారు. ఈ ఘటన చాలా అనూహ్యంగా పేర్కొన్నారు. తక్షణ స్పందన గ్రూప్ లు స్పందించి విచారణ జరుపుతుందని పేర్కొన్నారు. బాంబు పేలుళ్లకు ఇళ్లు కంపించాయి.. కొన్ని దెబ్బతిన్నాయి. దీంతో ఏమైనా ఆస్తి నష్టం వాటిల్లితే పరిహారం చెల్లిస్తామని హామీ ఇచ్చారు.అమెరికా దళాలతో కలిసి..దక్షిణ కొరియాలో అమెరికా సైనిక బేస్ ఉంది. ఉత్తర కొరియాతో పొంచి ఉన్న ముప్పు నేపథ్యంలో దక్షిణ కొరియా దీనికి ఒప్పుకొంది. అటు అమెరికా కూడా ఉత్తర కొరియా కట్టడికి, రష్యాతో తమ దేశ భద్రతకు ముప్పు రాకుండా దక్షిణ కొరియాలో సైనిక బేస్ కొనసాగిస్తోంది. దీని ఖర్చులు భరిస్తోంది. తాజాగా దక్షిణ కొరియా వాయుసేన, సైన్యం సంయుక్తంగా యుద్ధ విన్యాసాలు చేపట్టగా దుర్ఘటన జరిగింది. ఇందులో అమెరికా దళాలు కూడా పాల్గొన్నాయి.

# తీవ్ర విషాదం.. ఒకే ఫ్యాన్‌కు ఉరేసుకుని ప్రేమజంట బలవన్మరణం



**కరీంనగర్ జిల్లా :**ఇద్దరూ ప్రేమించుకున్నారు. వందేళ్లు కలిసి జీవి ంచాలని ఎన్నో కలలు కన్నారు. చివరకు పెద్దలు వారి ప్రేమను అంగీకరించకపోవడంతో ఇద్దరు కలిసి ఉరేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డారు. ప్రేమ జంట ఆత్మహత్యకు పాల్పడిన విషాద ఘటన కరీంనగర్ జిల్లా చొప్ప దండి మండల పరిధిలో చోటుచేసుకుంది. ఇద్దరు ప్రేమికులు ఆత్మహత్య చేసుకోవడం రెండు గ్రామాల్లో విషాదాన్ని నింపింది.వివరాల్లోకి వెళ్తే.. కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం చిత్యలపల్లికి చెందిన కొండపర్తి అరుణ్ కుమార్(24) కరీంనగర్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో ల్యాబ్ టెక్నీషియన్ గా విధులు నిర్వహిస్తున్నాడు. అదే మండలం భూపాలపట్నం గ్రామానికి చెందిన అలేఖ్యతో అరుణ్ కుమార్ కు రెండేళ్ల క్రితం పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం కాస్త కొన్నాళ్లకు ప్రేమగా మారింది. రెండేళ్ల నుంచి వీరిద్దరు ప్రేమించుకుంటున్నారు. ఈ క్రమంలోనే అలేఖ్యకు పెళ్లి చేసేందుకు వాళ్ల ఇంట్లోని పెద్దలు సంబంధాలు చూస్తున్నారు."తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ హవా! ఆ 2 స్థానాలు కైవసం"ఇంట్లో తమ ప్రేమను చెబితే పెద్దలు ఒప్పుకోరని భావించిన అరుణ్ కుమార్, అలేఖ్యలు కలిసి చనిపోవాలని నిర్ణయించుకున్నారు. తమ పెళ్లి జరగదని భావించిన వారు.. కరీంనగర్ లోని మిత్రుని ఇంట్లో ఫ్యాన్ కు ఉరేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డారు. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా.. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. అనాలోచిత నిర్ణయం రెండు నిండు ప్రాణాలను బలిగొంది.

# సికింద్రాబాద్- తిరువనంతపురం జ్యోతిర్లింగ టూర్ ప్యాకేజీ ఏపీలో హాల్ట్ స్టేషన్లు ఇవే



**సికింద్రాబాద్ :**భక్తుల కోసం ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ మరో ప్యాకేజీని ప్రకటించింది. తిరువణ్ణామలై (అరుణాచలం)- రామేశ్వరం- కన్యాకుమారి పుణ్యక్షేత్ర యాత్ర, జ్యోతిర్లింగ దర్శనం ప్యాకేజీని ప్రవేశపెట్టింది.భారత్ గౌరవ్ ఎక్స్‌ప్రెస్ ద్వారా ఆయా పుణ్యక్షేత్రాలను భక్తులు దర్శించుకోవచ్చు. ఎనిమిది రాత్రులు/తొమ్మిది పగళ్లు సాగే యాత్రా స్పెషల్ ఇది. ఈ నెల 21వ తేదీన సికింద్రాబాద్ నుంచి భారత్ గౌరవ్ ఎక్స్‌ప్రెస్ బయలుదేరి వెళ్తుంది. మొత్తం 718 సీట్లు అందుబాటులో ఉంటాయి. ఇందులో స్లీపర్- 460, 3ఏసీ- 206, 2ఏసీ- 52.ఆమెతో నా తొలి ముద్దు ఎప్పటికి మర్చిపోలేను - నాగ చైతన్యసికింద్రాబాద్ నుంచి బయలుదేరే ఈ ఎక్స్‌ప్రెస్ భువనగిరి, జనగామ, ఖాజీపేట్, వరంగల్, మహబూబాద్, డోర్నకల్ జంక్షన్, ఖమ్మం, మధిర, ఏపీలో విజయవాడ, తెనాలి, చీరాల, ఒంగోలు, కావలి, నెల్లూరు, గూడూరు, రేణిగుంట స్టేషన్‌లల్లో ఈ ఎక్స్‌ప్రెస్‌కు హాల్ట్ సౌకర్యం ఉంది. ఆయా స్టేషన్లల్లో ప్రయాణికులు బోర్డింగ్/డీబోర్డింగ్ అవ్వొచ్చు.ఈ ప్యాకేజీలో తిరువణ్ణామలై- రామేశ్వరం- మధురై- కన్యాకుమారి, తిరువనంతపురం- తిరుచ్చి- తంజావూరు ఉన్నాయి. తిరువణ్ణామలైలో అరుణాచలేశ్వరుడిని దర్శించుకోవచ్చు. రామేశ్వరం- రామేశ్వర స్వామి ఆలయం, మధురై- మీనాక్షి అమ్మవారు, కన్యాకుమారి- కుమారి అమ్మన్ ఆలయం, వివేకానంద రాక్ మెమొరియల్‌ను సందర్శించవచ్చు.తిరువనంతపురంలో అనంత పద్మనాభస్వామి ఆలయం, తిరుచ్చిలో శ్రీరంగనాథ స్వామి దేవస్థానం, తంజావూరులో బృహదీశ్వర ఆలయాలను దర్శించుకోవచ్చు. తంజావూరుతో ఈ ప్యాకేజీ టూర్ ముగుస్తుంది. అక్కడి నుంచి మళ్లీ సికింద్రాబాద్‌కు చేరుకుంటుంది భారత్ గౌరవ్ ఎక్స్‌ప్రెస్.ఈ ప్యాకేజీ కోసం ఒక్కొక్కరు చెల్లించాల్సిన ఛార్జీ మొత్తం 14,250 రూపాయలు. ఇది ఎకానమీ అంటే స్లీపర్ క్లాస్. ఇందులో పిల్లలు అంటే 5 నుంచి 11 సంవత్సరాల్లోపు వారికి 13,240 రూపాయల ఛార్జీని నిర్ధారించారు. స్టాండర్డ్ కేటగిరీలో పెద్దలకు 21,880, పిల్లలకు 20,700 రూపాయలు, కంఫర్ట్ కేటగిరీలో పెద్దలకు 28,440, పిల్లలకు 27,020 రూపాయలను చెల్లించాల్సి ఉంటుంది.

# కాంగ్రెస్ పార్టీలో మధుయాష్కీ కామెంట్స్ కలకలం!

**హైదరాబాద్ :**సొంత పార్టీ నేతలపై కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మధుయాష్కీ సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ కొత్త ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్ క్రమశిక్షణ ఉల్లంఘించిన నేతలపై చర్యలు తీసుకుంటున్న నేపథ్యంలో ఆయన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. పార్టీ లైన్ ఎవరు దాటినా వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం కామన్ అని అన్నారు.అయితే, తనకైనా.. చిన్నారెడ్డికైనా.. రేవంత్ రెడ్డికైనా ఒకే చర్యలు ఉండాలని మధుయాష్కీ వ్యాఖ్యానించారు. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న.. రేవంత్ రెడ్డికి అత్యంత సన్నిహితుడు అని అన్నారు. రేవంత్ రెడ్డి పీసీసీ కావాలనుకున్నవారిలో మల్లన్న కూడా ఒకరు అని మధుయాష్కీ చెప్పారు.అంతేగాక, తీన్మార్ మల్లన్న లేవనెత్తుతున్న అంశాలపై వివరణ



ఇవ్వాల్సింది కూడా సీఎం రేవంత్ రెడ్డేనని మధుయాష్కీ అన్నారు. అయితే, బీసీలకు ఒక న్యాయం, ఇతరులకు ఒక న్యాయం జరుగుతుందని తాను అనుకోవడం లేదన్నారు. మల్లన్న లేవనెత్తుతున్న అంశాలపై పీసీసీ స్పష్టతనివ్వాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ సంఘం అధ్యక్షుడు చిన్నారెడ్డే క్రమశిక్షణ తప్పాడని ఆయన అన్నారు. సొంత పార్టీ ఎమ్మెల్యే మేఘా రెడ్డిపై బహిరంగంగా ఆరోపణలు చేశారు.. మరి క్రమశిక్షణ సంఘం అధ్యక్షుడిపై క్రమశిక్షణ చర్యలు ఉండవా? అని ప్రశ్నించారు.కులగణన మీద బీసీ నాయకులతో రేవంత్ రెడ్డి మీటింగ్ పెడితే దానికి జానారెడ్డిని, కేశవరావును పిలిచారు కానీ బీసీ నాయకుడినైనా తనను పిలవలేదని మధుయాష్కీ గౌడ్ అన్నారు. కులగణన విషయంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చిత్తశుద్ధితో ఉన్నారని మధుయాష్కీ తెలిపారు.తీన్మార్ మల్లన్న ఏమన్నారంటే?కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణన సర్వేపై ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సంచలన ఆరోపణలు చేశారు. కులగణనలో అగ్రవర్ణాలను ఎక్కువగా చూపించారని, ఈడబ్ల్యూఎస్?రక్షించుకోవడానికే కుట్ర పన్నారని ఆరోపించారు. కాంగ్రెస్ లో ఉంటే ప్రశ్నిస్తున్నాననే సస్పెండ్?చేశారని అన్నారు. తనను బహిష్కరించినంత మాత్రాన బీసీ ఉద్యమం ఆగదని తీన్మార్ మల్లన్న స్పష్టం చేశారు.అంతేగాక, బీసీ కులగణన తప్పుల తడక అని, అలాంటి ప్రతులను కాల్చడం తప్పా అని మల్లన్న ప్రశ్నించారు. సమగ్ర కుటుంబ సర్వేను కేసీఆర్?పకడ్బందీగా చేశారని ప్రశంసించారు. కులగణనలో అగ్రవర్ణాలను ఎక్కువగా చూపించారని ఆరోపించారు. బీసీ వర్గాలను అణిచిపెట్టే ప్రయత్నం చేశారని, ఈడబ్ల్యూఎస్?రక్షించుకోవడానికే ఇలా కుట్ర పన్నారని అన్నారు.కులగణన సర్వేకు బాధ్యత తనదేనని సీఎం రేవంత్ ఒప్పుకుంటారా? అని తీన్మార్ మల్లన్న ప్రశ్నించారు. సర్వే తప్పని నిరూపించేందుకు తాను సిద్ధమని సవాల్?విసిరారు. రేవంత్ రెడ్డిపై కోమటిరెడ్డి బ్రదర్స్?అనేక విమర్శలు చేశారని గుర్తు చేశారు. కోమటిరెడ్డి బ్రదర్స్‌కు ఒక న్యాయం, తనకొక న్యాయమా? అంటూ నిలదీశారు. అంతర్గత ప్రజాస్వామ్యం అగ్రవర్ణాలకే ఉంటుందా, బీసీలకు ఉండదా? అని ఎమ్మెల్సీ తీన్మార్?మల్లన్న ప్రశ్నించారు.

# శ్రీవారి అన్నప్రసాదంలో కొత్త వంటకం లిమిటెడ్ దక్కాలంటే



**తిరుమల:**తిరుమలలో భక్తుల రద్దీ నెలకొంది. బుధవారం నాడు 63,285 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. వారిలో 20,829 మంది తలనీలాలు సమర్పించారు. తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఆ ఒక్క రోజే హుండీ ద్వారా 3.11 కోట్ల రూపాయల ఆదాయం తిరుమల తిరుపతి దేవస్థానానికి అందింది.వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో ఎనిమిది కంపార్ట్‌మెంటల్లో భక్తులు స్వామివారి దర్శనం కోసం వేచివున్నారు. టోకెన్ లేని భక్తులకు శ్రీవారి సర్వదర్శనానికి 10 నుంచి 12 గంటల సమయం పట్టింది. కంపార్ట్‌మెంట్లు, క్యూ లైన్లల్లో ఉన్న వారికి టీటీడీ సిబ్బంది అన్నప్రసాదాలు, మజ్జిగ, మంచినీరు, అల్పాహారాన్ని పంపిణీ చేశారు.కాగా- శ్రీవారి అన్నప్రసాదం మెనూలో కొత్తగా చేర్చిన మసాలా వడ వడ్డింపు కార్యక్రమాన్ని టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, కార్యనిర్వహణాధికారి జే శ్యామలరావు, అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరితో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. తరిగొండ వెంగమాంబ అన్న ప్రసాద భవనంలో స్వయంగా భక్తులకు వడను వడ్డించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడారు. తాను బాధ్యతలు స్వీకరించిన తరువాత అన్న ప్రసాదం మెనూలో భక్తులకు అదనంగా ఒక రుచికర ఆహార పదార్థాన్ని చేర్చాలనే ఆలోచన కలిగిందని అన్నారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి దృష్టికి తీసుకెళ్లగా.. ఆయన అంగీకరించారని అన్నారు.

# రుషికొండ భవనాలపై అనూహ్య ట్విస్ట్

**విశాఖ :**విశాఖ రుషికొండ భవనాలను ఏం చేయబోతున్నారు. జగన్ హయాంలో నిర్మించిన ఈ భవనాల వినయోగం పైన కూటమి ప్రభుత్వం తర్జన భర్జన పడుతోంది. విశాఖ సాగర తీరాన నిర్మానం పూర్తి చేసుకున్న ఈ భవనాలను ఇప్పటికే సీఎం చంద్రబాబు.. డిప్యూటీ సీఎం పవన్ సందర్శించారు. వినియోగం పైన భిన్నాభిప్రాయాలు వ్యక్తం అయ్యాయి. ఇప్పుడు బీజేపీ ముఖ్య నేత విష్ణు కుమార్ రాజు కీలక ప్రతిపాదన చేసారు. ఈ ప్రతిపాదన ఇప్పుడు కూటమిలో చర్చగా మారుతోంది.జగన్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో విశాఖలో రుషికొండ పైన భవనాలు నిర్మించారు. వీటి నిర్మాణం సమయంలో వివాదాలు మొదలయ్యాయి. అయినా.. నాటి వైసీపీ ప్రభుత్వం నిర్మాణాలు పూర్తి చేసింది. విశాఖ రాజధానిగా ప్రతిపాదించిన జగన్.. అక్కడ ఈ భవనాల వినియోగం పైన తన ప్రణాళికలు సిద్దం చేసుకున్నారు. ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వీటి వినియోగం పైన



చర్చలు జరిగాయి. అనేక ప్రతిపాదనలు తెర మీదకు వచ్చాయి. ఈ భవనాల ను సీఎం చంద్రబాబు.. డిప్యూటీ సీఎం పవన్ సంద ర్శించారు. అక్కడ విలాసవంతంగా నిర్మాణం పూర్తి చేసుకున్న భవనాల పైన కీలక వ్యాఖ్యలు చేసారు.ఇప్పటి వరకు కూటమి ప్రభుత్వం ఈ నిర్మాణాల పైన ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. రుషికొండ భవనాల నిర్మాణాలకు బిల్లులు చెల్లింపు అంశం వివాదాస్పదమైంది. ఇక, ఇప్పుడు తాజాగా బీజేపీ నేత విష్ణుకుమార్ రాజు కీలక ప్రతిపాదన చేసారు. ఈ భవనాలను విశాఖలో హైకోర్టు బెంచ్ కోసం వినియోగించాలని సూచించారు. ఇప్పటికే కర్నూలు కేంద్రంగా హైకోర్టు బెంచ్ ఏర్పాటు దిశగా ఏపీ ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. హైకోర్టు బెంచ్ కోసం జిల్లా అధికారులు కొన్ని భవనాలను పరిశీలన చేసారు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి కర్నూలులో బెంచ్ ఏర్పాటు పైన ఆసక్తి కర వ్యాఖ్యలు చేసారు. ఈ సమయంలోనే విశాఖ కేంద్రంగా హైకోర్టు బెంచ్.. అందునా రుషికొండ భవనాల్లో ఏర్పాటు పైన విష్ణుకుమార్ రాజు చేసిన వ్యాఖ్యలు కూటమిలో ఆసక్తి కర చర్చగా మారాయి.

# కొత్త రేషన్ కార్డులపై అసెంబ్లీలో మంత్రి నాదెండ్ల ప్రకటన



**అమరావతి :**ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం- జనసేన- భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూ టమి ప్రభుత్వం.. పరిపాలనలో వినూత్న మార్పులకు శ్రీకారం చుట్టింది. వాట్సప్ గవర్నెన్స్‌ను ప్రవేశపెట్టింది. దీన్ని విజయవ ంతంగా అమలు చేస్తోంది.వివిధ రకాల సేవలు, సర్టిఫికెట్ల కోసం సంబంధిత కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన శ్రమ ఇక తప్పినట్టయింది. అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ పాలనాపరమైన సంస్కరణలకు చంద్రబాబు- పవన్ కల్యాణ్ సర్కార్ తెర తీసింది. ఈ క్రమంలో జనవరి 18వ తేదీన వాట్సప్ గవర్నెన్స్‌ను ప్రారంభించింది.దీన్ని మరింత విస్తరించాలని చంద్రబాబు నిర్ణయించారు. ప్రస్తుతం వాట్సప్ ద్వారా 161 రకాల సేవలు అందుబాటులో ఉంటోన్నాయి. వీటిని 500లకు పెంచాలంటూ ఆయన అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. అన్ని మంత్రిత్వ శాఖల కార్యదర్శులు, విభాగాధిపతులతో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఈ మేరకు వారికి సూచనలు ఇచ్చారు.కొత్త రేషన్ కార్డులను కూడా వాట్సప్ ద్వారానే జారీ చేస్తామంటూ గతంలో ఐటీ శాఖ మంత్ర నారా లోకేష్ వెల్లడించిన విషయం తెలిసిందే. ఈ మేరకు అధికారులకు సూచనలు సైతం అప్పట్లోనే జారీ చేశారాయన. క్యూఆర్ కోడ్ ద్వారా డిజిటల్ రేషన్ కార్డులు ఇస్తామంటూ ప్రకటించారు. దీనికి సంబంధించిన ఏర్పాట్లను 45 రోజుల్లోనే ఈ కసరత్తు పూర్తి చేస్తామనీ అన్నారు.ఇప్పుడు దీనికి కొనసాగింపుగా పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తాజా ప్రకటన చేశారు. కొత్త రేషన్ కార్డుల జారీపై అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో స్పష్టతనిచ్చారు. క్యూఆర్ కోడ్‌తో కూడిన రేషన్ కార్డులను త్వరలోనే ఇవ్వబోతోన్నామని అన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఇకేవైసీ నిబంధనలను పూర్తి చేస్తామని చెప్పారు.ఇ-పొస్ మిషన్లతో పాటు ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ కెమెరాలను సైతం అమర్చుతామని, రాష్ట్రంలో ఉన్న అన్ని బఫర్ గోడౌన్లల్లో ఏఐ కెమెరాల ద్వారా నిత్యావసర సరుకుల రవాణాను పేర్కొన్నారు.

# ఏపీలో ప్రయాణించే 10 రైళ్ల నంబర్లు మార్చిన తూర్పు కోస్తా రైల్వే..!



**అమరావతి :**రైల్వేశాఖలో జరుగుతున్న సంస్కరణల్లో భాగంగా పలు మార్పులు చోటు చేసుకుం టు న్నాయి. వీటిలో భాగంగా ఇప్పుడు తూర్పు కోస్తా రైల్వే ఆంధ్రప్రదేశ్ తో పాటు తమిళనాడు, పుదుచ్చేరి, ఒడిశాలో రాకపోకలు సాగించే 10 రైళ్ల నంబర్లలో మార్పులు చేసింది. తాజా నం బర్ల జాబితాను విడుదల చేసింది. ఆయా రైళ్లలో ప్రయాణించే ప్రయాణికులు ఈ తూర్పు కోరుతున్నారు.

# ఇక దువ్వాడ వంతు.. నోటి దురుసుపై రాష్ట్రవ్యాప్తంగా కేసులు



**గుంటూరు:**డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పై నోరు పారేసుకున్నారనే ఆరోపణలతో వైసీపీ ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ పై రా( ష్ట్రవ్యాప్తంగా కేసులు నమోదవుతున్నాయి. దువ్వాడ మాదిరిగానే సినీ నటుడు పోసానిపై ఇప్పటికే 14 కేసులు నమోదైన విషయం తెలిసిందే. ఈ కేసుల్లో వరుసగా పోసానిని అరెస్టు చేస్తుండగా, ఇప్పుడు జనసైనికులు దువ్వాడను టార్గెట్ చేశారని చెబుతున్నారు. డిప్యూటీ సీఎంపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ జనసేన నేత అడపా మాణిక్యాలరావు గుంటూరులోని నగరంపాలెం పోలీసులకు ఫిర్యాదు చేశారు.
గత ప్రభుత్వంలో నోటికొచ్చినట్లు మాట్లాడిన నేతలు వరుసగా కేసుల్లో ఇరుక్కుంటున్నారు. అప్పట్లో ప్రభుత్వం తమదేనన్న ధీమాతో ఇష్టానుసారం మాట్లాడిన వారు తప్పైపోయిందని ఇప్పుడు నెత్తీనోరు మొత్తుకున్నా ప్రభుత్వం వదలడం లేదు. సినీనటుడు పోసాని క్రిష్ణమురళి ఇదేవిధంగా వ్యవహరించారు. అప్పట్లో తెలిసి తెలియక మాట్లాడేశానని, ఇప్పుడు రాజకీయాలకు దూరంగా ఉంటానని తనను వదిలేయండని వేడుకున్నా ప్రభుత్వం మాత్రం క్షమించలేదు. ఆయనపై నమోదైన అన్ని కేసుల్లో అరెస్టు చేయాల్సిందిగా పోలీసులను ఆదేశించింది. పోసాని ఎపిసోడ్ పై రాష్ట్ర వ్యాప్తంగా చర్చ జరుగుతున్న క్రమంలో కూటమి ప్రభుత్వం మరో వైసీపీ నేతను టార్గెట్ చేసినట్లు కనిపిస్తోందని అంటున్నారు.శ్రీకాకుళం జిల్లాకు చెందిన వైసీపీ ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ పై గుంటూరు జిల్లా నగరంపాలెం పోలీసుస్టేషన్ తోపాటు మచిలీపట్నం, గుడివాడ, అవనిగడ్డ, తిరువూరు, నిడదవోలు రూరల్ పోలీసు స్టేషన్లలో కేసులు నమోదయ్యాయి. ఇక గతంలో కూడా ఆయనపై జనసేన, టీడీపీ కార్యకర్తలు ఫిర్యాదులు చేశారు. దీంతో ఎమ్మెల్సీ దువ్వాడను ఏ క్షణంలోనైనా అరెస్టు చేసే అవకాశం ఉందని అనుమానిస్తున్నారు. ఇటీవల ఫ్యామిలీ వార్ తో వార్తల్లో ఎక్కిన దువ్వాడ.. ప్రస్తుతం కుటుంబంలో ఒంటరి అయ్యారు. ఇక ఆయనను టెక్కలి వైసీపీ ఇన్చార్జిగా కూడా పార్టీ తప్పించింది. ఈ క్రమంలో ఆయనపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటే పార్టీ మద్దతు లభిస్తుందా? లేదా? అనేది కూడా చర్చకు తావిస్తోంది.

# ఆదికి సెగ.. బీజేపీ నేతల ఉమ్మడి పోరాటం.. !

**అనంతపురం:**బీజేపీ సీనియర్ నాయకుడు, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆది నారాయణరెడ్డికి సొంత పార్టీలోనే వ్యతిరేకత పెరుగుతోంది. ఆయనను పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ.. ఏడుగురు కీలక నాయకులు పార్టీ అధిష్టానానికి లేఖ సమర్పించినట్టు ఆలస్యంగా వెలుగు చూసింది. సొంత పార్టీలోనే కీలక నాయకు లను పట్టించుకోకుండా.. సొంత వ్యాపారాలను చేసుకుంటూ.. పార్టీకి ఇబ్బందులు సృష్టిస్తున్నారని.. సదరు లేఖలో నాయకులు పేర్కొనడం మరింత వివాదంగా మారింది.ఈ వ్యవహారం ఇప్పుడు రాష్ట్ర బీజేపీలోనూ చర్చగా మారింది. జమ్మలమడుగు నియోజకవర్గం నుంచి ఆది గత ఎన్నికల్లో విజయం దక్కించుకున్న విషయం తెలిసిందే. అయితే.. ఆయన ఇటు టీడీపీ నాయకుల తోనూ.. అటు బీజేపీ నేతలతోనూ వివాదాస్పదంగానే వ్యవహరిస్తున్నారన్నది వాస్తవం. ఫ్లై యాష్ వివాదంలో టీడీపీ సీనియర్ నేత జేసీ దివాకర్‌రెడ్డితో



వివాదానికి దిగిన ఆదినారాయణ రెడ్డి.. నేరుగా సీఎం చంద్రబాబు వద్ద పంచాయతీ పెట్టినా.. తన తీరు మార్చుకోలేదన్న విమర్శలు వున్నాయి.ఇక, బీజేపీ ఎంపీ సీఎం రమేష్‌కు చెందిన కాంట్రాక్టు సంస్థకు జమ్మలమడుగులో పనులు ఇవ్వడాన్ని ఆయన తప్పుబట్టారు. దీనిపై నిరసనలు కూడా వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే ఈ వ్యవహారం రాష్ట్ర స్థాయిలో వివాదానికి దారితీసింది. మరోవైపు .. ప్రజలను వదిలేసి.. తన ఆస్తులు పెంచుకుంటున్నారన్న విమర్శలు కూడా ఉన్నాయి. ఈ నేప థ్యంలో ఉమ్మడి కడప, అనంతపురం జిల్లాలకు చెందిన ఏడుగురు బీజేపీ నాయకులు ఆది కి వ్యతిరేకంగా.. అధిస్టానానికి లేఖ సంధించినట్టు తెలిసింది.దీనిలో ఆది చేస్తున్న అక్రమాలు.. ఆయన పోగేసుకుంటున్న ఆస్తుల గురించి కూడా వివరించారు. అంతే కాదు.. ఆదిని పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని కూడా.. వారు డిమాండ్ చేయడం గమనార్హం. పార్టీలో ఎంతో మంది నికార్సయిన నాయకులు ఉన్నారని.. కానీ ఆది కారణంగా ఎవరూ పని చేయలేక పోతున్నా రని వారు అధిష్టానానికి ఫిర్యాదు చేసినట్టు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశం అయింది. అయితే.. ఈ వ్యవహారంపై రాష్ట్ర బీజేపీ ఉన్నారు.

# తెలంగాణ ప్రజలకు శుభవార్త.. సెలవు ప్రకటించిన ప్రభుత్వం




**హైదరాబాద్ :**త్వరలోనే హోలీ పండుగ రాబోతోంది. పిల్లల నుంచి పెద్దల వరకు ఆనందంగా జరుపుకునే ఈ పండుగ గురించి ప్రతి ఒక్కరూ ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే హోలీ పండుగను ఎలా సెలబ్రేట్ చేసుకోవాలో ప్లాన్ చేసుకుంటున్నారు. తెలుగు రాష్ట్రాల ప్రజలు హోలీ పండుగకు సిద్ధమవుతున్న నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. రంగుల పండుగగా జరుపుకునే ప్రసిద్ధ, ముఖ్యమైన హిందూ పండుగ అయిన హోలీకి తెలంగాణ సర్కారు సెలవు ప్రకటించింది.తెలంగాణ క్యాలెండర్ ప్రకారం.. రాష్ట్ర ప్రభుత్వం హోలీకి సాధారణ సెలవు ప్రకటించింది.దీనిని రంగుల పండుగ, వసంత పండుగ, ప్రేమ పండుగ అని కూడా పిలుస్తారు.తెలంగాణతో సహా భారతదేశం అంతటా హోలీ పండుగను గొప్పగా జరుపుకుంటారు. ఈ పండుగ సందర్భంగా ప్రతి ఒక్కరూ రంగులలో మునిగి తేలుతారు. భారత్ లో వసంతకాలం రాకం, శీతాకాలం ముగిం పును కూడా హోలీ సూచిస్తుంది. రాష్ట్రంలోని పాఠశాలలకు మార్చి 14న హోలీ పండుగ సందర్భంగా సాధారణ సెలవును ప్రభుత్వం ప్రకటించింది.శ్రీవారి అన్నప్రసాదంలో కొత్త వంటకం-లిమిటెడ్: దక్కాలంటేమార్చి నెలలో మరో నాలుగు సెలవులు కూడా ఉన్నాయి. వాటిలో రెండు సాధారణ సెలవులు కాగా.. మిగిలినవి ఆప్షనల్ హాలిడేస్. మార్చి 21న హజ్రత్ అలీ షహదత్, మార్చి 28న జమాత్ ఉల్-విదా కారణంగా ఆప్షనల్ సెలవు ఉంటుంది. హిందూ ముస్లింలకు ముఖ్య పండుగలు కూడా ఈ నెలలోనే ఉన్నాయి. అవి ఉగాది, రంజాన్ పండుగలు. ఈ పండుగలకు సాధారణ సెలవు ఉంటుంది. మార్చి 30న ఉగాది, మార్చి 31వ తేదీన రంజాన్ పండుగలు వరుసగా వస్తున్నాయి. ఈ క్రమంలో విద్యార్థులు పండుగ చేసుకోవచ్చు. మార్చి నెలలో ఆదివారాలు, రెండో శనివారాలు కలిపి 9 రోజుల వరకు సెలవులు ఉన్నాయి.మార్చిలో సెలవుల లిస్ట్ ఇదే..
మార్చి 14 : హోలీ పండుగ సందర్భంగా ఈ రోజు సాధారణ సెలవును ప్రభుత్వం ప్రకటించింది. ఇది దేశవ్యాప్తంగా కోట్ల మంది జరుపుకునే ముఖ్యమైన పండుగ. రంగులతో ఘనంగా జరుపుకుంటారు.మార్చి 30: ఉగాది అనేది తెలుగు సంవత్సరాది. తెలుగు రాష్ట్రాలు, కర్ణాటక ప్రజలకు నూతన సంవత్సరం. దీన్ని యుగాది అని కూడా పిలుస్తారు. తెలుగు క్యాలెండర్ లో చైత్రమాసం మొదటి రోజు జరుపుకునే పండుగ ఇది. ఈ పండుగ వసంతకాలం రాకను సూచిస్తుంది.మార్చి 31: ఈద్-ఉల్-ఫితర్(రంజాన్) రంజాన్ నెల ముగింపును సూచించే ముఖ్యమైన ఇస్లామిక్ ఫెస్టివల్.

# ఒంటిపూట బడులపై తాజా నిర్ణయం టైమింగ్స్ ఖరారు

**హైదరాబాద్ :**ఎండల తీవ్రత పెరుగుతోంది. రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. దీంతో, ఒంటి పూట బడుల నిర్వహణ పైన విద్యా శాఖ నిర్ణయం తీసుకుంది. గతం కంటే ముందుగానే ఏడాది ప్రభుత్వ, ప్రయివేటు స్కూళ్లల్లో ఒంటిపూట బడులు ప్రారంభం కానున్నాయి. ఇప్పటికే విద్యా శాఖ అధికారులు వచ్చే విద్యా సంవత్సరం అకడమిక్ క్యాలెండర్ ఖరారు చేసారు. అయితే, ఎండల తీవ్రత నేపథ్యంలో ఒంటిపూట బడుల పైన నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు పాఠశాలల నిర్వహణ సమయాలను ఖరారు చేసారు.
ఒంటిపూట బడులుతెలంగాణలో ఎండలు తీవ్రమవుతున్న నేపథ్యంలో అన్ని పాఠశాలలకు రోజురోజుకూ ఒంటిపూట బడులు నడపాలని విద్యాశాఖ నిర్ణయించింది. ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్ పాఠశాలల్లో ఈ నెల 15 నుంచి ఏప్రిల్ 23 వరకు ఒంటిపూట తరగతులు మాత్రమే నిర్వహిస్తారు. ఉదయం 8 గంట లకు ప్రారంభమై.. మధ్యాహ్నం 12:30 వరకు తరగతులు కొనసాగుతాయి. పదో తరగతి పరీక్షలు జరుగుతున్న సెంటర్లలో మాత్రం పరీక్షలు పూర్తయ్యే వరకూ



మధ్యాహ్న పూట స్కూల్లు కొనసాగేలా నిర్ణయం తీసుకున్నారు.ముందస్తు అమలుఅయితే, తాజాగా ప్రభుత్వానికి వస్తున్న వినతులతో ఈ నెల 10వ తేదీ నుంచే ఒంటి పూట బడుల నిర్వహణ పైన ప్రస్తుతం కసరత్తు జరుగుతోంది. దీని పైన విద్యా శాఖ అధికారులు అధికారికంగా నిర్ణయం ప్రకటించాల్సి ఉంది. ప్రస్తుత విద్యా సంవత్సరంలో చివరి వర్కింగ్ డే ఏప్రిల్ 23 వరకూ హాఫ్ డే స్కూల్స్ కొనసాగనున్నాయి.ఇప్పటికే రంజన్ పండగ నేపథ్యంతో తెలంగాణ రాష్ట్రంలోని ఉర్దూ విద్యార్థులకు ఒంటి పూట బడులు ప్రారంభమైనాయి. విద్యా శాఖ నుంచి ప్రభుత్వానికి ఒంటి పూట బడుల పైన నివేదిక సమర్పించారు. ప్రతీ ఏటా తరహాలోనే ఒంటి పూట బడుల పైన నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నా.. పెరుగుతున్న ఎండల కారణంగా ముందుగానే ప్రకటించాలనే అంశం పైన తుది నిర్ణయం సుకోనున్నారు.కసరత్తుజి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యా సంస్థలకు మార్చి 15 నుంచి ఒంటి పూట బడుల నిర్వహణ పైన నిర్ణయం తీసుకున్నారు. దీంతో, తెలంగాణలోనూ ఇదే విధంగా అమలు చేసేలా తొలుత నిర్ణయం తీసుకున్నారు. అయితే, పెరుగుతున్న ఎండలతో 10వ తేదీ నుంచే అమలు పైన కసరత్తు కొనసాగుతోంది. ఈ సారి ఎండలు తీవ్రంగా ఉంటాయని వాతావరణ శాఖ కూడా హెచ్చరిస్తోంది.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## బొడ్రాయి పండుగలో పాల్గొన్న బీజేపీ నాయకులు



**షాద్ నగర్ మార్చ్06'రంగారెడ్డి జిల్లా :**ఫరూఖ్ నగర్ మండలం ఏలికట్ట గ్రామంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించిన బొడ్రాయి పండుగ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య, నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై, గ్రామస్తులతో కలిసి పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ నేతలు మాట్లాడుతూ, సాంస్కృతిక, ఆధ్యాత్మిక సంప్రదాయాలను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. గ్రామ ప్రజలు ఉత్సాహంగా పాల్గొని, బీజేపీ నాయకులను అందే బాబయ్య గారిని శ్రీ వర్ధన్ రెడ్డి గారిని వంశీ గారిని ప్రశాంత్ ముదిరాజ్ గారిని రవి నాయక్ గారిని సత్కరించి, అభినందనలు తెలిపారు. పండుగ సందర్భంగా గ్రామంలో సంభ్రమశోభిత వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో బీజేపీ కేశంపేట మండల ప్రధాన కార్యదర్శి కృష్ణ బీజేపీ నాయకులు శివ మరియు గ్రామ పెద్దలు వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## బూర్గంపాడు పోలీస్ స్టేషన్ ను సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్

### సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను నిత్యం అప్రమత్తం చేస్తూ ఉండాలి : ఎస్పీ రోహిత్ రాజు



**బూర్గంపాడు :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు బూర్గంపాడు పోలీస్ స్టేషన్ ను గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ కు వచ్చిన భాదితుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తక్షణమే విచారణ చేపట్టి భాదితులకు న్యాయం చేకూరేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కంటికి కనపడకుండా ఆన్లైన్ ద్వారా సైబర్ నేరగాళ్లు చేస్తున్న మోసాలను ఎప్పటికప్పుడు ప్రజలకు వివరించేలా కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. సైబర్ నేరాల బారిన పడకుండా జిల్లా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ విస్తృతస్థాయిలో ప్రచారం చేయాలని తెలిపారు.

## జిల్లా యంత్రాంగం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బాలశక్తి కార్యక్రమంలో భాగంగా కేజీబీవీ దస్తురాబాద్ పాఠశాలలోని విద్యార్థులకు ఎల్ డి ఎం రామ్ గోపాల్ ఆధ్వర్యంలో










**మార్చి 06, 2025-నిర్మల్:** జిల్లా యంత్రాంగం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బాలశక్తి కార్యక్రమంలో భాగంగా కేజీబీవీ దస్తురాబాద్ పాఠశాలలోని విద్యార్థులకు ఎల్ డి ఎం రామ్ గోపాల్ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత సైబర్ సెక్యూరిటీ గురించి క్విజ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ క్విజ్ కార్యక్రమంలో మొత్తం ఐదు జట్లు పాల్గొనగా విజేతలుగా నిలిచిన జట్లకు బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్ మాట్లాడుతూ, విద్యార్థి దశ నుండే పిల్లల్లో ఆర్థిక అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఉందని, గ్రామీణ ప్రాంతాల్లో నివసించే తల్లిదండ్రులకు డబ్బు యొక్క పొదుపు, పెట్టుబడి, రిస్క్, దుబారా ఖర్చులు చేయకుండా అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ తిరుపతి, పాఠశాల సిబ్బంది, సి ఎఫ్ ఎల్ వాలంటీర్ ప్రశాంత్, పాల్గొన్నారు.

## విద్యార్థులలో చిత్రలేఖన నైపుణ్యాలను అభినందించిన- కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గౌరమ్మ

### ఆర్ట్ మరియు క్రాఫ్ట్ టీచర్ల కృషి అభినందనీయం

**ఉట్కూర్ మండలం :**ఈరోజు పెద్ద జట్రం కాంప్లెక్స్ ప్రధానోపా ధ్యాయులు గౌరమ్మ బిజ్వార్ ఉన్నత పాఠశాలను సంద ర్శిం చి విద్యార్థుల అపార్ నమో దు ప్రగతిని ఇన్చార్జ్ హెడ్మాస్టర్ మహేష్ కుమార్ ని అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల నందు ఈ విద్యా సంవత్సరం ప్రారంభం నుండి 6 7 8 9 తరగతి విద్యార్థులు గీసిన చిత్రపటాలను మరి యు క్రాఫ్ట్ నైపుణ్యాలను పరిశీలించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను మెచ్చుకున్నారు ఇందులో భాగంగా విద్యార్థులలో ఉత్తమ సహా-పాఠ్య కార్యక్రమాలైనా చిత్రలేఖన,క్రాఫ్ట్ నైపుణ్యాలను వెలికి తీయుటలో కృషి చేస్తున్న హర్షద్,మనోహర్ టీచర్లను ప్రత్యేకంగా అభినందించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మహేష్ కుమార్,రమేష్,గోపాల్,నాగరాజు,గజలప్ప,నరేష్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవాలకు మహా ఏర్పాట్లు

### భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు ఏర్పాటు
### జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్
### జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్



**భద్రాచలం :** శ్రీ సీతారా మచంద్ర స్వామి కళ్యాణం మహా పట్టాభిషేకం మహోత్సవాలు తిలకించడానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా సంబంధిత అధికారులు తమకు కేటాయించిన విధులను పగడ్బందీగా నిర్వహించి కళ్యాణ వేడుకలు దిగ్విజయంగా పూర్తయ్యేలా చూడాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. గురువారం నాడు సబ్ కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరములో శ్రీసీతారామచంద్రస్వామి కళ్యాణం పట్టాభి ,షేకం మహోత్సవాలకు చేపట్టవలసిన కార్యా చరణపై ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ సీతారామచంద్రస్వామి ముక్కోటి ఏకాదశి ఉత్సవాలు మరియు ఏరు ఫెస్టివల్ విజయ వంతంగా జరగడానికి అధికారులు కలిసి కట్టుగా ఉండి విధులు ఎలా నిర్వహి ంచారో మిథిలా స్టేడియంలో జరుగు శ్రీ సీతారా మచంద్ర స్వామి వారి కళ్యాణం మరియు పట్టాభిషేకం మహోత్సవాలు జరగడానికి నెల రోజుల సమయం ఉన్నందున అందరూ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారికి అప్పగించిన పనులు సక్రమంగా నిర్వహిం చాలని అన్నారు. కళ్యాణం వీక్షించడానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వేడుకలు వీక్షించేందుకు భక్తులు ఒక సెక్టార్ నుంచి వేరే సెక్టార్ కి వెళ్లకుండా పటిష్ట భారీకేడ్లు ఏర్పాటు చేయాలని అలాగే భక్తులకు ఆన్లైన్ ద్వారా 75% టిక్కెట్లు కేటాయించాలని, 25 శాతం మాన్యువల్ గా అందుబాటులో ఉంచుకోవాలని దేవస్థానం ఈవో కు సూచించారు. అలాగే లాడ్జిలు బుక్ చేసుకునే విధంగా సౌకర్యం కల్పించాలని, అవసరమైతే పోలీస్ సహకారం తీసుకోవాలని, సెక్టర్ లలో భారీకేడ్లు నిర్వహణ ఆర్ అండ్ బి మరియు పోలీస్ శాఖ వారు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకొని భారీ కేడ్లు పటిష్టంగా జరిగేలా చూడాలని, నాసిరకంగా భారీకేడ్ల నిర్వహణ చేసే ఏజెన్సీలపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. కళ్యాణం మరియు పట్టాభిషేకం విధుల నిర్వహణకు ప్రత్యేక పారిశుధ్య సిబ్బందిని నియమించాలని అలాగే విధులు నిర్వహించే సిబ్బందికి ప్రత్యేక గుర్తింపు కార్డులు జారీ చేయాలని, అలాగే వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా టెంపరరీ టాయిలెట్లు మరియు ఐటీసీ ద్వారా నిర్మాణం చేపట్టే టాయిలెట్లు ఈనెల 31 వరకు పూర్తయ్యేలా చూడాలని, ముఖ్యంగా మంచినీటి సరఫరా విషయంలో ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్ శాఖ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, మంచినీటి కొళాయిలు ఏర్పాటు చేయాలని మంచినీటి సరఫరా పర్యవేక్షణకు మంచినీటి పరీక్షలు నిర్వహణకు సిబ్బందిని నియమించాలని, ప్రతి సెక్టార్కు మంచినీటి సరఫరాకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చేయాలని అన్నారు. మిథిలా స్టేడియంలో పర్మినెంట్ గా మంచినీటి కొళా యిలు ఏర్పాటు చేసే విధంగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆర్డబ్ల్యూఎస్, దేవస్థానం డి ఈ కు సూచించారు. అలాగే వాహనాల పార్కి ంగ్ విషయంలో కూడా ప్రత్యేక శ్రద్ధ తీసు కోవాలని ముఖ్యంగా అగ్ని ప్రమాదాల నివా రణకు అగ్నిమాపక వాహనాలను ఎస్టీమ్ గిరీష్ పరికరాలను సిద్ధంగా ఉంచాలని అలాగే భక్తులు గోదావ రిలోకి వెళ్లకుండా రిస్కు టీములను అందుబాటులో ఉంచుకోవాలని, భక్తులు గోదారిలోకి వెళ్లకుండా పటిష్ట భారీ భద్రత ఏర్పాటుతోపాటు నాటు పడవలను గజం ఐత గాళ్లను సిద్ధంగా ఉండేలా సంబంధిత అధికారులు చూసుకోవాలని, అలాగే ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని అన్నారు. భక్తులు లోతు ప్రాంతానికి వెళ్లకుండా మైకుల ద్వారా అనౌన్స్మెంట్ చేయాలని, అలాగే స్వామివారు కళ్యాణ మండపానికి విచ్చేయుచున్నప్పుడు భక్తుల రద్దీ నియంత్రణకు మూడంచెల భద్రత ఏర్పాటు చేయాలని అందుకు పోలీస్ అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని, వంతెన పై వాహనాలు ఆగిపోతే తక్షణమే తరలించేందుకు వీలుగా క్రేన్లను సిద్ధంగా ఉంచాలని, 24 గంటలు పని చేయు విధంగా అత్యవసర వైద్య కేంద్రా లను ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో అత్యవసర వైద్య సేవలు అందించేందుకు 20 బెడ్లను సిద్ధంగా ఉండేటట్లు చూడాలని, అలాగే ఐసియు వార్డు ఏర్పాటు చేయాలని, ఎండలు ముదురు తున్నందున భక్తులకు వడదెబ్బ తగిలే అవకాశం ఉందని, భక్తులు ఎక్కడపడితే అక్కడ చిరుతిండ్లు తినడం వలన ఫుడ్ పాయిజన్ అయ్యే అవకాశం ఉందని అందుకు ఎమర్జెన్సీగా 108 అంబులెన్స్ సరిపడా మందులు, అత్యవసరమైతే సిపిఆర్ చేయడానికి సిబ్బందిని అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. భక్తులు బస్టాండ్ నుండి కళ్యాణం జరుగు ప్రదేశానికి రావడానికి ఆటో చార్జీలు అధికంగా వసూలు చేయకుండా పరిమితికి మించి ఆటోలో ప్రయాణించకుండా చూడవలసిన బాధ్యత సంబంధిత ఆర్టీవో చూసుకోవాలని అన్నారు. అగ్నిమాపక సిబ్బంది కళ్యాణం జరుగు ప్రదేశాలలో ముఖ్యమైన కూడళ్లలో ఫైర్ ఇంజన్లు ఏర్పాట్లు చేయాలని, హోటళ్లలో బయట అమ్మకాలు జరిగే టిఫిన్స్ సెంటర్లలో ఆహారాన్ని ఫుడ్ ఇన్స్పెక్టర్ 24 గంటలు తనిఖీ చేయాలని, దేవస్థానంలో మరియు ప్రసాదం కౌంటర్లలో అమ్మే లడ్డూలను కూడా తనిఖీ చేసి సర్టిఫికెట్ అందించిన తర్వాతనే అమ్మకాలు జరిపే విధంగా చూడాలని అన్నారు. అలాగే కళ్యాణం పట్టాభిషేకం వీక్షించడానికి వచ్చే భక్తులకు వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తలంబ్రాలు, ప్రసాదం పంపిణీ విషయంలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాట్లు చేయాలని, గతం కంటే ఈసారి ఎక్కువ కౌంటర్లు ఏర్పాటు చేసి తలంబ్రాలు, ప్రసాదం అందే విధంగా చూడాలని దేవస్థానం ఈవో కి ఆదేశించారు. భక్తులకు సమగ్ర సమరచారము అందించేందుకు సమాచార కేంద్రాలు ఏర్పాటు చేయాలని డిపిఆర్ఓ కు ఆదేశించారు. కళ్యాణం వీక్షించడానికి వచ్చే భక్తుల కొరకు జిల్లా నలుమూలలకు వెళ్లే విధంగా బస్సులు ఏర్పాటు చేయాలని, కళ్యాణం వీక్షించడానికి ప్రము ఖులు వచ్చే అవకాశం ఉన్నందున ఆర్ అండ్ బి శాఖ అధికారులు మూడు హెలిపాడ్లను తయారు చేయించి సిద్ధంగా ఉంచాలని, కొత్తగా నిర్మాణం చేపట్టిన బ్రిడ్జి ఎంట్రెన్స్లో దేవస్థానం డిజైన్ లో శిలాఫలకం తయారు చేయించాలని అన్నారు. అలాగే పర్ణశాలలో కూడా కళ్యాణం వీక్షించడానికి భక్తులు అధికంగా వచ్చే అవకాశం ఉన్నందున ప్రస్తుతం సీతారామ కెనాల్ పనులు జరుగుతున్నందున భక్తులు గోదావరిలోకి వెళ్లి స్నానాలు చేసే అవకాశం లేనందున షవర్ బాతులు ఏర్పాట్లు చేయాలని, భద్రాచలంలో స్వామివారి కళ్యాణానికి చేస్తున్న ఏర్పాట్లు మాదిరిగానే పర్ణశాలలో కూడా చేయాలని అధికారులకు సూచించారు. సంబంధిత అధికారులు సీతారామ చంద్రస్వామి కళ్యాణము మరియు పట్టాభిషేకము అయిపోయే వరకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ తో పాటు వివిధ శాఖల అధికరులు సిబ్బంది అందరూ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని కళ్యాణ వేడుకలు విజయవంతం అవ్వడానికి కృషి చేయాలని ఆయన అన్నారు. అనంతరం ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ మాట్లాడుతూ శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం వీక్షించడానికి వచ్చే భక్తులకు శానిటేషన్ పరంగా ప్రత్యేక చర్యలు చేపడతామని, ఉదయం సాయంత్రం గ్రామపంచాయతీ సిబ్బం దిని 24 గంటలు అందుబాటులో ఉంచు కొని పారిశుధ్య కార్యక్రమాలు చేయిస్తామని, అలాగే టెంపరరీ టాయిలెట్లు పర్మినెంట్ టాయిలెట్లు నిర్వహణ సక్రమంగా జరిగేలా గ్రామ పంచాయతీ తరపున చూస్తావని, కళ్యాణం మరియు పట్టాభిషేకం అయిపోయే వరకు ఐటిడిఏ కార్యాలయంలోని యూనిట్ అధికారులను అప్రమంతంగా ఉంచి సక్రమంగా విధులు నిర్వహించేలా చూస్తామని, ఐటీడీఏ ప్రాంగణంలో ముస్తాబు చేస్తున్న గిరిజన ఆచార వ్యవహారాలు సాంస్కృతి సాంప్రదాయలకు సంబంధించిన ప్రారంభించడానికి సన్న హాలు చేస్తున్నామని, అలాగే ముక్కోటి ఏకాదశి సమయంలో గిరిజన మహిళల యొక్క స్టాల్స్ ఏర్పాటు చేసి గిరిజన వంటకాలు మరియు మిల్లెట్ బిస్కెట్లు కోయకల్చర్ కు సంబంధించిన కళాఖండాలు నాయకపోడు కల్చర్ కు సంబంధించిన ప్రతిమలు, భక్తులకు విక్రయించేలా ఏర్పాట్లు చేయాలని అన్నారు. అనంతరం ఎస్పీ రోహిత్ రాజ్ మాట్లాడుతూ శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణం మరియు పట్టాభిషేకం విజయవంతంగా జరిగేలా మా శాఖ తరపున దాదాపు రెండువేల మంది పోలీసులతో అన్నిచోట్ల ప్రతిష్ట భారీ బందోబస్తుతో పాటు భక్తులకు సహాయ సహకారాలు అందించే విధంగా కృషి చేస్తామని, కళ్యాణం జరుగు మిథిలా స్టేడియం మరియు పార్కింగ్ ప్లేస్, భక్తులు సేద తీరే ప్రదేశాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూస్తామని అన్నారు. అనంతరం ఈనెల 8వ తారీఖు నాడు జరిగే మహిళా దినోత్సవానికి సం బంధించిన పోస్టర్ను అధికారుల సమక్షంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఏ ఎస్ పి రోహిత్ రాజ్, డి ఆర్ డి ఓ విద్యాచందన, ఆర్డీవో దామోదర్ రావు, కొత్తగూడెం ఆర్డీవో మధు సూదన్, దేవ స్థానం ఈవో రమాదేవి వివిధ శాఖలకు చెం దిన అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఎస్సీ మోర్చ రాష్ట్ర నాయకులు యెంకనోళ్ళ వెంకటేష్"స్వప్న దంపతుల కు పెళ్లిరోజు శుభాకాంక్షలు



**షాద్ నగర్ మార్చ్ 06:**
బీజేపీ ఎస్సీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పిలిస్తే పలికే నాయకుడు మంచి తనానికి మారుపేరు, ముక్కుసుటి మనిషి గొప్ప జాతీయవాది మృదు స్వభావి అయినా యెంకనోళ్ళ వెంకటేష్ "స్వప్న దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు జీవిత కాలం మీ అన్యోన్య దాంపత్యం సుఖస ంతోషాలతో కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని,రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా ముందుకెళ్లాలని కోరుతున్నారు.

## డిజిటల్ చదువులపై విద్యార్థులకు అవగాహన అందించాలి.కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నారాయణపేట్ జిల్లా :**విద్యార్థులు డిజిటల్ లెర్నింగ్ పై అవగాహన పెంచుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. గురువారం జాజాపూర్ ఉన్నత పాఠశాలలో తొమ్మిదవ తరగతి చదివే పిల్లలతో డిజిటల్ లేర్నింగ్ పొందిన విద్యార్థుల ప్రెసెంటేషన్ చూసి జిల్లా కలెక్టర్ ప్రశంసించారు. గూగుల్ టూల్స్, ఈమెయిల్, వివిధ యాప్స్ వినియోగంతో స్కూల్ ప్రాజెక్టులు చేయడం చాలా బాగుందని గ్రామీణ విద్యార్థులకు ఇలా డిజిటల్ వినియోగం పట్ల అవగాహన కల్పిస్తున్న డిజిటల్ జ్ఈక్వటీ సంస్థ ఓంకార్, స్థానిక డిగ్రీ కళాశాల సెంటర్ విద్యార్థులను అభినందించారు. అన్ని టాపికల్స్ పై పిల్లలు మంచిగా నేర్చుకున్నారని కలెక్టర్ డీఈవో హెడ్మాస్టర్ స్టూడెంట్స్ ని అభినందించారు. స్ఫూర్తి డిగ్రీ కళాశాల పిల్లలకు పది రోజుల శిక్షణ ఇవ్వడం అభినందించారు. ఈ కార్యక్రమంలో డీఈఓ గోవిందరాజు ఎస్. ఓ.సాగర్, తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా పోలీస్ డ్యూటీ మీట్లో ప్రతిభ కనబరిచిన కానిస్టేబుల్ నీ అభినందించిన: జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్



**నారాయణపేట్ జిల్లా :**జారండ్ రాజధాని రాంచీలో 68వ ఆల్ ఇండియా పోలీస్ డ్యూటీ మీట్లో తెలంగాణ పోలీసులు సత్తా చాటారు. తెలంగాణ పోలీస్ బృందం ఓవరాల్ టీమ్ ఛాంపియన్షిప్ తో పాటు అన్ని రాష్ట్రాల కంటే అత్యధిక పథకాలు సాధించి అగ్ర భాగాన నిలిచింది. అందులో నారాయణ పేట కానిస్టేబుల్ చంద్రశేఖర్ గౌడ్ బాంబు డిస్పోజల్ టీమ్ నుండి రూమ్ సెర్చింగ్ లో ప్రతిభ కనబరిచి విఐపి రూమ్ సెర్చింగ్ ఈవెంట్ లో ప్రతిభ కనబరిచి సెకండ్ పొజిషన్లో ట్రోఫీ సొంతం చేసుకోవడం జరిగింది. అందులో జిల్లా నుండి పాటిస్పేట్ చేసి ప్రతిభ కనబరచిన కానిస్టేబుల్ చంద్రశేఖర్ గౌడ్ ఈ రోజు జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ మర్యాదపూర్వకంగా ఎస్పీ కార్యాలయంలో కలవడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కానిస్టేబుల్ ను అభినందించి ప్రశంసా పత్రం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ ఐనరసింహ, పీసీ చంద్ర శేఖర్ గౌడ్ పాల్గొన్నారు.

## మినిమం టర్మ్ స్కేల్ ప్రకారం వేతనాలు చెల్లించాలని వినతిపత్రం



**మద్దూరు, (మార్చి 6) :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో పనిచేస్తున్న అతిథి అధ్యాపకులకు ఎంటిఎస్ (మినిమం టర్మ్ స్కేల్ ) ప్రకారం ఎలక్షన్ లో ఇచ్చిన హామీ మేరకు ప్రతి నెల 50వేల గౌరవ వేతనం ఇచ్చి ఆదుకోవాలని కొడం గల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి తిరుపతి రెడ్డి, కొడంగల్ ప్రాంత అభివృద్ధి అధికారి వెంకట్ రెడ్డికి మద్దూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఒప్పంద అధ్యాపకులు గురువారం వినతిపత్రం ఇచ్చారు. డిగ్రీ కళాశాల అధ్యాపకులు జనార్దన్,సత్యమ్మ, సవిత,బాలరాజ్, నసీర్,ఈశ్వరయ్య, అఖిలంద్ర, నవీన్ తదితరులు ఉన్నారు.

# క్యాలెండర్ ఆవిష్కరణ





**మద్దూరు, (మార్చి 5) :** నమస్తే భారత్ దినపత్రిక 2025 సంవత్సర క్యాలెండర్ ను మద్దూరు మండలం ఎంపీడీవో నరసింహారెడ్డి, కొత్తపల్లి ఎంపీడీవో కృష్ణారావు, మద్దూరు మండల ఎమ్మార్వో మహేష్ గౌడ్ గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్తా సమాచారాన్ని వేగంగా అందించడంలో నమస్తే భారత్ ముందుంటుందని అన్నారు. మీడియా రంగంలో సాంకేతికతను అందిపుచ్చుకొని వార్తలను అందిస్తూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్నది అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ రిపోర్టర్ కె.రాజు మద్దూరు మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పి.విజయ్ కుమార్, ఉపాధ్యక్షులు సాయిలు, సభ్యులు విజయ్ చారి ఉద్యమకారులు హరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక చింతనతో మనసుకు ప్రశాంతత

**దేవాలయ అభివృద్ధి పునః ప్రతిష్ఠ కార్యక్రమాలతో గ్రామాల్లో నెలకొన్న ఆధ్యాత్మిక వాతావరణం**

**మోత్కులగూడ గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహా ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ యువ నాయకుడు వై రవీందర్ యాదవ్**



**,షాద్ నగర్ మార్చ్06:**ఆధ్యాత్మిక చింతనతో మనసుకు ప్రశాంతత చేకూరుతుందని బీఆర్ఎస్ యువ నాయకులు వై. రవీందర్ యాదవ్ అన్నారు. నందిగామ మండలం మోత్కులగూడ గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి, వినాయక స్వామి, విగ్రహ ప్రతిష్టాపన, ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయ అభివృద్ధి, పునర్ ప్రతిష్టాపన కార్యక్రమాలతో గ్రామీణ ప్రాంతాలలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది అన్నారు. భక్తితో భగవంతుని పూజిస్తే కోరిన కోరికలు తీరుతాయని, ప్రతి ఒక్కరు భక్తిభావాన్ని అలవర్చుకోవాలన్నారు. గ్రామస్తులందరూ ఐక్యతతో దేవాలయాలను అభివృద్ధి చేసుకోవడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, పీఏసీఎస్ చైర్మన్ అశోక్ మాజీ చైర్మన్ విఠల్, మాజీ సర్పంచులు శ్రవణ్ పట్వారీ, అశోక్, జె.కె నర్సింలు, రాజు, మాజీ ఎంపీటీసీలు దేవేందర్ యాదవ్, శ్రీశైలం, దార సురేష్, బేగ్, నాయకులు జెట్ట రమేష్, వానరాసి నరసింహా, మహేష్, శివ, చెన్న కేశవులు, కుమార్ గౌడ్, నర్సింహా గౌడ్ తదితరులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఒపెన్ కాస్ట్ ఎంప్లాయిస్ కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటి పాలక మండలి సేవలు స్ఫూర్తిదాయకం

**ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి**



**మణుగూరు :**ఏరియా నందు నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాల కోసం కష్టించి పని చేస్తున్న కార్మికులు వారి కుటుంబ సభ్యులకు ప్రకాశం ఖని ఓపెన్ కాస్ట్ :ఎంప్లాయిస్ కోఎంప్లాయిస్ క్రెడిట్ సొసైటి శ్రీరామ రక్ష లాగా నిలుస్తుందని అందులో పాలకమండలి, డైరెక్టర్లు పాత్ర మరువలేనిదని వారంత అందించే ఉచిత సేవలు స్ఫూర్తి దాయకమని ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి వేంకటేశ్వర్లు తెలియచేశారు. 2024-25 అర్ధిక సంవత్సరానికి గాను ఓ . సి 2 క్రెడిట్ సొసైటి సుమారు కోటి రూపాయల వరకు లాభాలు ఆర్జించి వాటిని సొసైటి సభ్యులకు పంచిన సందర్భాన్ని పురస్కరించుకుని ఏరియా టి బి జి కె యస్ నాయకులు పాలక మండలి సభ్యులైన కె.సురేష్ కుమార్, మధుసూదన్ రావు, లింగబాబు, ఓంకారి భాపులకు మరియు సొసైటి డైరెక్టర్ లైన సంజీవరావు, జ్యోతి, విల్సన్ రాజు, రాములు, జానకి ప్రసాద్, డి వి వి సత్యనారాయణ,సహాయకులు నాగరాజు, అశ్విన్ మనితేజ లను గురువారం నాడు పుష్పగుచ్ఛాలు అందించి శాలువాలతో ఘనంగా సత్కరించి మిఠాయి అందించారు.. దళారుల చేతిలో పడి కార్మికులు ఆర్థికంగా నష్టపోకుండా వారు కష్టించి పని చెసి సంపాదించిన ప్రతి పైసా ఎలా ఉపయోగించుకొని ఆర్థిక అవసరాలు అధిగమించవచ్చు అనే అంశం పై ఎలాంటి లాభాపేక్ష లేకుండా పాలక మండలి సభ్యులు, సొసైటి డైరెక్టర్ లు కార్మికుల్లో చైతన్య అవగాహన కల్పిస్తూ సేవలు అందించడం అభినందనీయమైన అంశం అని తెలిపారు.కుల, మత, ప్రాంతీయ, వర్ణాలు,వర్గాలకు తావు ఇవ్వకుండా నీతిగా నిజాయితీగా నిష్పక్షపాతంగా కార్మిక అర్ధిక అవసరాలను మాత్రమే గుర్తించి వారికి రుణాలు ఇవ్వడం సొసైటీ పాలక మండలి పనితీరుకు నిదర్శనం అని తెలిపారు..సొసైటి ఏర్పడి 35 సంవత్సరాలకు పైగా గడుస్తున్న ఇప్పటివరకు ఎలాంటి అమరికలు వాదోపవాదాలు లేకుండా కార్మిక అవసరాలను తీరుస్తూ లాభాలు ఆర్జించడం సంతోషకరమైన అంశం అని తెలిపారు..

మునుపెన్నడూ లేని విధంగా ఈ యేడు సుమారు కోటి రూపాయలు లాభాలు పంచడం పాలక మండలి పనితీరుకు నిదర్శనం అని ఈ సందర్భంగా పాలక మండలి సభ్యులందరికీ శు భాకాంక్షలు ,అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బ్రాంచి నాయకులు బంగారి పవన్ కుమార్, ఓ.సి 2 ఫిట్ సెక్రటరీ రేగి చెట్టు ముకేష్ కుమార్, ఓ. సి 4 ఫిట్ సెక్రటరీ నరేష్, సాంబార్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు

## కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుంది



**మద్దూరు, (మార్చి 6) మద్దూరు :**పట్టణానికి చెందిన మహిపాల్ గౌడ్ ఇటీవల అనారోగ్యానికి గురైన విషయం తెలిసిన కొడంగల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి గురువారం మండల నాయకులు మహిపాల్ గౌడ్ ను ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకొని కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ముద్దూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరసింహ, మాజీ జెడ్పిటిసి రఘుపతి రెడ్డి విజయ్ కుమార్ తదితరులు ఉన్నారు.

# ముదిరాజ్ లకు టికెట్ ఇయ్యకుంటే బి ఆర్ ఎస్ పార్టీనే గద్దె దించిన చరిత్ర మనది

**ముదిరాజులు సీఎంకి కృతజ్ఞత సభ పెట్టడం సిగ్గుచేటు**

**ఈ సభతో ముదిరాజులు 26 లక్షల మందే ఉన్నట్టు ఒప్పుకున్నట్టే కదా**

**నాయకుల మెప్పు కోసం కులాన్ని తాకట్టు పెడితే సహించేది లేదు**

**కులాన్ని అమ్ముకునే వాళ్లు ఎంత పెద్దవాళ్లైనా ఎదురు నిలబడతాం!"**



**షాద్ నగర్ మార్చ్06:**ముదిరాజ్ లను తక్కువగా అంచనా వేసిన వారెవరైనా గుర్తుపెట్టుకోవాలో తెలంగాణ రాజకీయాల్లో ముదిరాజ్ ల శక్తి ఏంటో బి ఆర్ ఎస్ పార్టీకి గతంలోనే తెలిసిపోయింది నాయకులు మొప్పు కోసం మా కులానికి అన్యాయం చేస్తే సహించేది లేదు. మా సామాజిక వర్గానికి సరైన ప్రాతినిధ్యం ఇవ్వకుంటే గతాన్ని మళ్లీ మళ్లీ రిపీట్ చేయడానికి మేము వెనుకాడము! ఎవరు ఏ స్థాయిలో ఉన్నా ముదిరాజ్ లను చిన్నచూపు చూస్తే%ొ% రాజకీయ భవిష్యత్తును తుడిచిపెట్టేసే తాకిడి తప్పదు! ముదిరాజ్ లకు న్యాయం చేసే నేతలకే మద్దతు %-% మిగతా వాళ్లకు గుణపాఠం తప్పదు! సమాజానికి హక్కులు కావాలి, మొప్పు కోసం మోసాలు కాదు! ముదిరాజ్ సామాజిక వర్గాన్ని రాజకీయ లబ్ధి కోసం ఉపయోగించుకునే ప్రయత్నాలను ఖండించాలి. కుల గణనలో 26 లక్షలు మాత్రమే ఉన్నారని చెబుతూ, నిజమైన సంఖ్య 50 లక్షలకు పైగా ఉన్నా దాచిపెట్టే కుట్రను సహించేది లేదు! కొంతమంది నాయకులు తమ వ్యక్తిగత ప్రయోజనాల కోసం సమాజాన్ని తక్కువగా చూపించి, అధికారం దగ్గరికి చేరాలనే దురుద్దేశంతో కృతజ్ఞత సభలు పెడుతున్నారు. ముదిరాజ్ హక్కులను తాకట్టు పెట్టే రాజకీయ నాటకాలను తిప్పికొట్టాల్సిన సమయం వచ్చింది! ఇది ఎవ్వరైనా, ఏ స్థాయిలో ఉన్నాకులానికి అన్యాయం చేస్తే సహించబోం! ముదిరాజ్ వర్గం నిజమైన అభివృద్ధికి న్యాయమైన ప్రాతినిధ్యానికి పోరాడాలి. మోసపోవడం కాదు, ముదిరాజ్ శక్తిని చూపించాల్సిన సమయం ఇది!ముదిరాజ్ లు 26 లక్షలమందేనా? అసలు గణనను దాచే కుట్రను తిప్పికొట్టాలి!"నాయకులు మొప్పు కోసం మా హక్కులను తాకట్టు పెడితే సహించేది లేదు!ముదిరాజ్ వర్గం నిజమైన జనాభా 50 లక్షలకు పైగా ఉన్నా, కుల గణనలో తక్కువ సంఖ్య చూపి పాలనలో ప్రాధాన్యత తగ్గించాలనే కుట్రను ప్రదర్శిస్తున్నారు. ప్రజలకు రిజర్వేషన్లు, అభివృద్ధి పథకాలు రావాల్సినపుడు ముదిరాజ్ లను అగ్రసభల నుంచి దూరం పెట్టే ప్రయత్నాన్ని అంగీకరించమంటే ఎలా? కొన్ని వ్యక్తిగత ప్రయోజనాల కోసం నాయకులు మొప్పు కోసం కులానికి అన్యాయం చేస్తే ఊరుకోం. ఇది ఎవ్వరైనా, ఏ స్థాయిలో ఉన్నా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ప్రజలు ఎదురు నిలబడాల్సిన సమయం ఆసన్నమైంది.ముదిరాజ్ హక్కుల కోసం కృతజ్ఞత సభలు కాదు, న్యాయం కోసం పోరాటం అవసరం!కులాన్ని అమ్ముకునే వాళ్లు ఎంత పెద్దవాళ్లైనా ఎదురు నిలబడతాం!"నిజమైన గణన దాచిపెట్టి, అన్యాయం చేసేవారిని ప్రశ్నించాలి! ముదిరాజ్ సామాజిక వర్గానికి 50 లక్షల మందికి పైగా జనాభా ఉన్నా, కేవలం 26 లక్షలుగా చూపించి పాలనలో ప్రాధాన్యత తగ్గించాలనే కుట్రను మేము సహించం.కొన్ని రాజకీయ నేతలు తమ స్వార్థ ప్రయోజనాల కోసం, అధికార పార్టీకి దాసోహమై, నిజమైన గణాంకాలను వక్రీకరిస్తే తిప్పికొట్టాల్సిన సమయం వచ్చింది. ముదిరాజ్ ల హక్కులను తాకట్టు పెట్టి మొప్పు కోసం రాజకీయం చేస్తే ఎవ్వరైనా, ఏ స్థాయిలో ఉన్నా సహించేది లేదు! ఇప్పుడు మోసపోతే, భవిష్యత్తులో మన హక్కుల కోసం నిలబడే అవకాశం కూడా లేకుండా పోతుంది. అందుకేఇక మోసపోవడం మానుకొని, ఉద్యమించాల్సిన సమయం వచ్చింది!

# పత్రికా ప్రకటన అబద్దాలకోరు కాంగ్రెస్ నాయకుడు వెంకట్రాంరెడ్డి

**తల్లి పాలు తాగి తల్లి రొమ్మును గుద్దినట్లుంది ఆయన వ్యవహార తీరు**

**కెసిఆర్, అంజయ్య యాదవ్ పెట్టిన బిక్షతోనే కదా నీవు పదవులు అనుభవించింది**

**బీఆర్ఎస్ పార్టీ లేకుంటే ఆయనకు గుర్తింపు ఎక్కడిది?**

**పదేళ్లపాటు అధికారాన్ని అనుభవించి, కన్న తల్లి లాంటి పార్టీని మోసం చేసి, స్వార్థ రాజకీయం కోసం పార్టీ మారింది మీరు కదా?**

**కాంగ్రెస్ పార్టీలో తన ఉనికి కోసం పాకులాడుతూ, తప్పుడు ప్రచారాలకు దిగడం సిగ్గుచేటు**

**బీఆర్ఎస్ పార్టీని, అంజయ్య యాదవ్ ను విమర్శిస్తే జడ్పిటిసి టికెట్ వస్తుందని కలగంటుండు**

**బీఆర్ఎస్ పార్టీలో నీకు దక్కిన గౌరవం నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసు**

**మీ వ్యక్తిగత రాజకీయాలు, స్వార్థపూరిత వ్యవహార శైలితో మీరు ఇబ్బందులు ఎదుర్కుంటే, అది అంజయ్య యాదవ్ గారిది తప్పా?**

**అప్పట్లో కొట్లాడుకున్నోళ్లంతా ఇప్పుడు ఒకటయ్యారు కదా!**

**అధికార పార్టీలో ఉంటూ కనీస అవగాహన లేకుండా మాట్లాడడం మీ దిగజారుడుతనానికి నిదర్శనం**

**ప్రతిపక్ష నేతలుగా రైతుల సమస్యలపై మాట్లాడితే, సానుకూలంగా స్పందించవలసింది పోయి ఇష్టానుసారంగా మాట్లాడితే ఎవ్వరు కూడ ఊరుకోరు**

**కాంగ్రెస్ నాయకుడు పి. వెంకట్రాంరెడ్డి వాక్యాలపై తీవ్ర స్థాయిలో మండిపడ్డ బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లక్ష్మణ్ నాయక్**



**షాద్ నగర్ మార్చ్06:**కాంగ్రెస్ నాయకుడు పి. వెంకట్రాంరెడ్డి అబద్దాల మాటలకు హద్దు, అదుపు లేకుండా పోయిందని బీఆర్ఎస్ ఫరూఖ్ నగర్ మండల అధ్యక్షుడు లక్ష్మణ్ నాయక్ బుధవారం సాయంత్రం విడుదల చేసిన పత్రిక ప్రకటనలో తీవ్రస్థాయిలో మండిపడ్డారు. రైతుల సమస్యలపై ప్రతిపక్ష పార్టీ నాయకులుగా రైతుల పక్షాన ప్రభుత్వ పనితీరును ప్రశ్నిస్తే, రైతులకు వివరణ ఇవ్వవలసిన నాయకులు ఇష్టానుసారంగా, తమ స్వార్థపూరిత రాజకీయాలకు పాల్పడుతూ, అర్థం లేని వ్యాఖ్యలు చేస్తూ , మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ పై అసత్యపు ఆరోపణలు చేయడం ఆయన వ్యవహార శైలికి నిదర్శనమని దుయ్యబట్టారు. బీఆర్ఎస్ పార్టీతో గుర్తింపు పొంది, పదేళ్లపాటు పదవులను అనుభవించి, అన్ని విధాలుగా లాభ పొంది, తమ స్వార్థ రాజకీయాల కోసం పార్టీ మారి, కన్న తల్లి లాంటి పార్టీని మోసం చేసి, నిన్ను నమ్ముకున్న కార్యకర్తలను ఆగం చేసింది మీరు కాదా? అని ప్రశ్నించారు. వెంకటరామిరెడ్డి పనితీరు చూస్తుంటే తల్లి పాలు తాగి తల్లి రొమ్మును గుద్దినట్టు గా ఉందని, అంజయ్య యాదవ్ ను విమర్శించడం నీ దిగజారుడుతనానికి నిదర్శనం అని అన్నారు. పార్టీలో ఉంటూ పార్టీకి నష్టం చేస్తున్నాడని తెలిసి కూడా మీ పట్ల అంజయ్య యాదవ్ సానుకూలంగానే ఉన్నారని విషయం ఇక్కడి ప్రజలకు తెలుసని చెప్పారు. అబద్దాల హామీల నుంచి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, రైతులకు తీవ్ర అన్యాయం చేస్తుందని ప్రతిపక్ష పార్టీగా మేము ప్రశ్నిస్తే మీరు రైతులకు ఎలాంటి సేవ చేస్తున్నారో చెప్పవలసింది పోయి, తమ స్వార్థ రాజకీయాల కోసం, వాటిలో గుర్తింపు పొందాలని దురుద్దేశంతో, రాజకీయంగా ఎదగాలనే ఆకాంక్షతో ఇతరులపై బురదజల్లే ప్రయత్నం చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. బీఆర్ఎస్ పార్టీని కానీ, అంజయ్య యాదవ్ కానీ తిడితేనే జడ్పిటిసి టికెట్ ఇస్తామని మీ పార్టీ పెద్దలు చెప్పి ఉండవచ్చు కానీ, మీ తీరును ఇక్కడి ప్రజలు సహించారని, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఊరుకోరని తీవ్రస్థాయిలో హెచ్చరించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో పార్టీలు ప్రజల పక్షాన పని చేయవలసి ఉంటుందని, ఇందులో భాగంగానే రైతుల పక్షాన మాట్లాడుతున్నామనే విషయాన్ని ఆయన గ్రహించాలని సూచించారు. ఇప్పటికీ రైతు భరోసా లేదు, రైతు బీమాకు నిధులు లేవు, సంపూర్ణంగా రైతు రుణమాఫీ కాలేదు, వడ్లకు బోనస్ లేదు, రైతులకు సరిపడా ఎరువులు లేవు, తెలంగాణ వ్యాప్తంగా సాగునీటి ప్రాజెక్టులు ఆగిపోయాయి. ఇలాంటి అంశాలపై ప్రజలకు వివరణ ఇవ్వకుండా అర్థం లేని వ్యాఖ్యలు చేస్తూ, ఎదురుదాడి చేస్తామంటే ఎవరు కూడా ఊరుకోరని, మీ ఊక దంపుడు ఉపన్యాసాలకు ఎవరు భయపడాలని అన్నారు. దమ్ము ధైర్యం ఉంటే కాంగ్రెస్ పాలనలో రైతులకు జరుగుతున్న అన్యాయం, సంక్షేమంపై గ్రామీణ ప్రాంతాలలో చర్చ పెడ దామని సవాలు విసిరారు.

మీరు రాజకీయంగా ఎదగాల ను కుంటే వేరే మార్గాన్ని అన్వేషించుకోవాలి తప్పా, అంజయ్య యాదవ్ పై అర్థరహితమైన ఆరోపణలు చేస్తే నియోజకవర్గ ప్రజలు ఊరు కోరని హెచ్చరించారు. ఇప్పటికైనా తన బుద్ధి మా ర్చుకొని, రై తుల పక్షాన మాట్లాడాలని కోరారు. ఎన్ని ఎత్తు గడ´లు వేసిన, ఎన్ని ఆరోపణలు చేసినా కాంగ్రెస్ పార్టీలో వెంక( టాం రెడ్డి స్థా నం ఏంటిదో ఆ పార్టీ నేతలకు తెలుసని, ఈ ప్రా ంత ప్రజలకు తెలుసని, రానున్న రోజుల్లో ఆయన రాజకీయ భ విష్యత్తు మన కండ్ల ముందు కనిపిస్తాదని చురకలు అంటించారు.

## రిపబ్లిక్ డే పరేడ్ లో పాల్గొన్న విద్యార్థినిని సన్మానించిన సీఎం రేవంత్ రెడ్డి



**మద్దూరు, (మార్చి 6) :** జనవరి 26 రిపబ్లిక్ డే సందర్భంగా ఢిల్లీలో పరేడ్ లో పాల్గొన్న మద్దూరు మండలం చెన్వార్ గ్రామానికి చెందిన విద్యార్థిని తో పాటు ఆమె తల్లిదండ్రులు వరలక్ష్మి చెన్నప్ప సీఎం రేవంత్ రెడ్డి ని కలిశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ఆమెకు శాలువా కప్పి సన్మానించారు.

## కొత్తపల్లి మండలంలో ఎస్బిఐ బ్రాంచ్ ప్రారంభం



**మద్దూరు, (మార్చి 6) :** కొత్తపల్లి మండలం భూనేడ్ గ్రామంలో ఎస్బిఐ నూతన బ్రాంచ్ ను మేనేజర్ శ్రీనివాస్ కొత్తపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోట్ల మహేందర్ రెడ్డి తో కలిసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్తపల్లి మండల పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు ఎస్బిఐ సేవలను వినియోగించుకోవాలని తెలిపారు. కార్యక్ర మంలో వెంకట్రాములు, దేవదాసు, వెంకటరెడ్డి, వెంకట్ రాములు పాల్గొన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం....సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# జాతీయ మెగా లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి సర్కిల్ ఇన్స్పెక్టర్ శివశంకర్

**రాజీమార్గం రాజమార్గం**
**సమయాన్ని డబ్బులను ఆదాచేసుకోవాలి**
**కక్ష కారుణ్యాలతో ఏమీ సాధించలేము**
**లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం జరుగుతుంది**



**నారాయణపేట్ జిల్లా :**తేదీ: 08-03-2025 నాడు జాతీయ మెగా లోక్ అదాలత్ సందర్భంగా నారాయణపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ శివశంకర్ ఒక ప్రకటనలో మాట్లాడుతు.జాతీయ మెగా లోక్ అదాలత్ సందర్భంగా రాజీ పడ దగిన కేసులలో క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబ పరమైన నిర్వాహణ కేసులు, రోడ్డు ప్రమాదాల కేసులు, చిన్న చిన్న దొంగతనాల కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ మరియు టౌన్ న్యూసెన్స్ కేసులు, బ్యాంకు రికవరీ, టెలిఫోన్ రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ కేసులో మరియు ఇతర రాజీ పడ్డ దగిన కేసుల్లో కక్షిదారులు రాజీ పడాలని సూచించారు. రాజీ మార్గం రాజ మార్గమని చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బులను వృధా చేసుకోవద్దని, న్యాయ శాఖ ఇచ్చిన అవకాశాన్ని నారాయణపేట సర్కిల్ పరిధిలోని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. లోక్ అదాలత్ ద్వారా కేసుల సత్వర పరిష్కారం చేసుకోవచ్చని సీఐ తెలిపారు.

# కొడంగల్ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తాం

**కాంగ్రెస్ పార్టీ కొడంగల్ నియోజకవర్గ అధ్యక్షులు తిరుపతి రెడ్డి**
**కడ ఆఫీసర్ వెంకట్ రెడ్డి తో కలిసి వివిధ అభివృద్ధి పనులకు భూమి పూజ**



**నారాయణపేట, వికారాబాద్ జిల్లా (మార్చి 6) :** కొడంగల్ నియోజకవర్గం నారాయణపేట జిల్లా మద్దూరు మండలం అలాగే వికారాబాద్ జిల్లా దౌల్తాబాద్ మండలంలో గురువారం కోడంగల్ ప్రాంత అభివృద్ధి అధికారి వెంకట్ రెడ్డి తో కలిసి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తిరుపతిరెడ్డి వివిధ అభివృద్ధి పనులకు భూమి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల నాటికి కొడంగల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధిచేసి ఆదర్శ నియోజకవర్గంగా నిలుపుతామన్నారు. ఈ సందర్భంగా నారాయణపేట జిల్లా మద్దూరు మండల కేంద్రంలో ఎస్సీ గురుకుల పాఠశాల భవన నిర్మాణానికి శంకుస్థాపన, వికారాబాద్ జిల్లా దౌల్తాబాద్ మండల కేంద్రంలో రావులపల్లి- మద్దూరు నాలుగు లైన్ల రహదారి పనులకు భూమి పూజ చేశారు. అలాగే దౌల్తాబాద్ - కోస్గి రహదారి పనులు, కర్ణాటక చెక్ పోస్ట్ వద్ద కొడంగల్ - గుల్బర్గా రోడ్డు, అంగడి రాయచూర్ - ఇమ్దాపూర్ రోడ్డు పనులకు భూమి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మద్దూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నరసింహ, మాజీ జెడ్పిటిసి రఘుపతి రెడ్డి, శివరాజ్, మల్లికార్జున్, వీరేష్ గౌడ్, మాధవ రెడ్డి, రమేష్ రెడ్డి, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.


# మార్చి 9 నుండి 12 వరకు జరుగు సిపిఎం రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

**సిపిఎం మండల కార్యదర్శి గుండ గాని మధుసూదన్**



**-మరిపెడ :**సిపిఎం మహబూ బాద్ జిల్లా స్థాయి శిక్షణ తరగతులు మరిపెడ మండల కేంద్రంలో మార్చి 9 నుండి 12 వరకు నాలుగు రోజులపాటు నిర్వహిస్తున్నట్టు సిపిఎం మరిపెడ మండల కార్యదర్శి గుండ గాని మధుసూదన్ ఒక ప్రకటనలో తెలిపారు ఈ క్లాసులకు జిల్లా నలుమూలల నుండి 100 మంది ప్రతినిధులు హాజరవుతారని ఈ క్లాసులు బోధించడానికి రాష్ట్ర నాయకులు హాజర వుతారని ప్రజలు విజ్ఞులైన పెద్దలు ఈ క్లాసుల జయప్రదానికి ఆర్థిక హార్దిక సాయ సహకారాలు అందించాలని కోరారు ఈ శిక్షణ తరగతులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పార్టీ నిర్వహించవలసిన పాత్ర జిల్లా సమగ్ర అభివృద్ధికి ప్రణాళికలు వివిధ మండలాలలో ప్రజలు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలు తదితర అంశాలపై శిక్షణ ఇవ్వనున్నట్టు తెలిపారు

# నిత్యం తలస్నానం.. నెత్తికి మేలా? కీడా?



ఉదయం లేవగానే వేడి వేడి కాఫీ.. ఆ తర్వాత దినచర్యలో భాగంగా తలస్నానం! చాలామందికి ఇది నిత్యం జరిగే ప్రక్రియ. రోజూ తలస్నానం చేస్తేనే రోజు మొదలవుతుంది, హాయిగా అనిపిస్తుంది. కానీ, నిజంగా రోజూ తలస్నానం చేయడం ఆరోగ్యానికి మంచిదేనా? అందరికీ ఇది వర్తిస్తుందా? లేక ఇది నెత్తికి చేసే నష్టమా? ఈ ప్రశ్నలు మీ మదిలో మెదులుతున్నాయా? అయితే ఈ కథనం మీకోసమే!నిజం చెప్పాలంటే, రోజూ తలస్నానం చేయడం వల్ల కొన్ని లాభాలు కూడా ఉన్నాయి. ముఖ్యంగా జిడ్డు చర్మం కలిగిన వారికి ఇది కొంతవరకు ఉపశమనం కలిగిస్తుంది. జిడ్డు చర్మం ఉన్నవారి నెత్తిపై సహజంగానే ఎక్కువ నూనె ఊరుతుంది. దీనివల్ల దుమ్ము, ధూళి త్వరగా అంటుకుని వెంట్రుకలు జిడ్డుగా, నిర్జీవంగా కనిపిస్తాయి. రోజూ తలస్నానం చేయడం వల్ల ఈ జిడ్డు తొలగిపోయి, వెంట్రుకలు తాజాగా, శుభ్రంగా అనిపిస్తాయి.అంతేకాదు, వ్యాయామం చేసేవారు, శారీరక శ్రమ ఎక్కువ ఉన్న పనులు చేసేవారు, కాలుష్యం ఎక్కువగా ఉండే ప్రదేశాల్లో తిరిగేవారు రోజూ తలస్నానం చేస్తే చెమట, దుమ్ము, ధూళి వంటివి తొలగిపోతాయి. దీంతో నెత్తి దురద, చుండ్రు వంటి సమస్యలు కొంతవరకు తగ్గుతాయి. రోజూ తలస్నానం అనిపిస్తుంది.

# పూలే అంబేద్కర్ జన జాతర ను ఘనంగా నిర్వహించాలి

**సమాజాన్ని మార్చే శక్తి స్త్రీలకే ఉంది**
**కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి**
**దుడ్డెల రామ్మూర్తి**



**మరిపెడ :**ఏప్రిల్ మాసాన్ని మహనీయుల మాసంగా ప్రకటించుకొని మహాత్మా జ్యోతిరావు పూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సభలను జిల్లాలో ఘనంగా నిర్వహించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) మహబూబాద్ జిల్లా కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి పిలుపునిచ్చారు. మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం అబ్బాయి పాలెం గ్రామంలో కెవిపిఎస్ మహిళ విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని గురువారం నిర్వహించారు. ఈ సమా వేశానికి జినక సుజాత అధ్యక్షత వహించగా దుడ్డెల రామ్మూర్తి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ స్వాతంత్ర అనంతరం స్త్రీలకు పురుషులతో సమానంగా హెూదా కల్పించే లక్ష్యంతో దేశంలో వివిధ ప్రణాళికలు భారత రాజ్యాంగంలో రూపొందించబడ్డాయని, కానీ ఆచరణలో వాటిని అమలు చేయకుండా పాలకులు తుంగలో తొక్కారని రామ్మూర్తి విమర్శించారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఆధునిక స్త్రీ కొత్త పురోగతిని సాధిస్తున్నప్పటికీ గత కాలపు పితృస్వామ్య వ్యవస్థ లో ఆధిపత్య ధోరణి నుంచి మహిళలకు పూర్తిగా విముక్తి లభించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమాజంలో స్త్రీలు లేకుండా పురుషుల పురోగతి సాధ్యం కాదని ఆయన స్పష్టం చేశారు. ఈ సమాజాన్ని మార్చే శక్తి స్త్రీకి మాత్రమే ఉందని గుర్తు చేశారు. అయినప్పటికీ భారతదేశంలో 145 కోట్ల పైగా జనాభా ఉన్న సంవత్సరానికి 5 లక్షల మంది మహిళలపైగా అసమా నతలకు, అత్యాచారాలకు ,వేధింపుల,కు గురవుతున్న పరిస్థితి నెలకొందని విమర్శించారు. వరకట్నపు వేధింపుల చట్టం, గృహ హింస రక్షణ చట్టం, మహిళా సాధికారత కోసం తీసుకొచ్చిన కొన్ని చట్టాలు సక్రమంగా అమలు చేయకపోవడంతో రోజుకు ఏదో ఒకచోట మహిళ బంధించి, హింసించ,బడుతున్నారని పేర్కొ న్నారు. ప్రభుత్వాలు వారికోసం తాత్కాలికంగా సంక్షేమ పథకాలు తీసుకొచ్చిన వాటిని అమలు చేయలేని పరిస్థితుల్లో ఉంద న్నారు. బిజెపి పాలిత రాష్ట్రాలలో మహిళలు అనే టార్గెట్ గా చేసుకొని దాడులు దౌర్జన్యాలు జరుగుతున్నాయని ఎద్దేవా చేశారు. మహిళా సాధికారత కోసం, వారి హక్కుల కోసం నిరం తరం కృషి చేసిన మహనీయులు మహాత్మా జ్యోతిరావు పూలే, డాక్ట ర్ బి.ఆర్ అంబేద్కర్ లను మహిళలు మర్చిపోకూడదనా న్నరు. వారిని ఆదర్శంగా తీసుకొని మహిళలు ముందుకు వెళ్లాలని, అందుకే కెవిపిఎస్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఏప్రిల్ మాసంలో మహనీయుల జయంతులను ఘనంగా నిర్వహి ంచాలని సంకల్పించడం జరిగిందన్నారు. మహబూబాబాద్ జిల్లా లోని అన్ని మండలాలలో సభలు సమావేశాలు నిర్వహించి విజ యవ ంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో కెవిపిఎస్ జిల్లా ఉపా ధ్య క్షులు, సీనియర్ పాత్రికేయులు జిన్న లచ్చయ్య, కెవిపిఎస్ సభ్యు లు నందిపాటి నవీన్, చింత వెంకటేష్, జినక సుజాత, జి న్న ఉ పేంద్ర సోమయ్య, మహేశ్వరి, గంగ, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు

# పదవ తరగతి పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు





**నిర్మల్:-**పట్టణంలోగురువారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పాఠ శాలల ప్రధానోపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులతో పదవ తరగతి పరీక్షలపై ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అభిలాష్ అభినవ్ మాట్లాడుతూ, పదవ తరగతి పరీక్షల్లో జిల్లాలోని ప్రతి పాఠశాలలో విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణతసాధించాలని ఆదేశించారు. గత రెండు సంవత్సరాలుగా పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో రాష్ట్రంలోనే నిర్మల్ జిల్లా మొదటి స్థానంలో నిలుస్తూ వచ్చామని, ఈ సంవత్సరం ఉత్తమ ఫలితాలు సాధించేలా విద్యార్థులను సన్నద్ధం చేయాలని సూచించారు. ప్రత్యేక పరీక్షలు నిర్వహిస్తూ బోర్డు పరీక్షలకు సిద్ధం చేయాలన్నారు. పరీక్షల్లో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలన్నారు. నిరంతరం ప్రత్యేక తరగతులను నిర్వహిస్తూ, విద్యార్థుల అనుమానాలను నివృత్తి చేయాలన్నారు. పరీక్షల కోసం సన్న ద్ధానికి ప్రత్యేకంగా సమయసారిణి రూపొందించాలన్నారు. విద్యార్థులను మానసికంగా దృఢంగా చేసి పరీక్షలపై భయాన్ని తొలగించాలని తెలిపారు. పాఠాలను సులభంగా గుర్తుంచుకునే విధంగా మెలుకువలు నేర్పించాలన్నారు. సబ్జెక్టుల వారిగా వెనుక బడిన విద్యార్థులను గుర్తించి ఆయా సబ్జెక్టుల ఉపాధ్యాయులచే వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. పరీక్షలు సమీపి స్తున్నందున వంద శాతం విద్యార్థులు తరగతులకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని, తరచూ పాఠశాలకు హాజరు కాని విద్యార్థులను గుర్తించి ఉపాధ్యాయులు వారి తల్లిదండ్రులతో మాట్లాడి తరగతులకు హాజరయ్యేలా చూడాలన్నారు. ఉపాధ్యాయులు అధికారులు, ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేసి ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేయాలన్నారు. పరీక్షల నిర్వహణ, ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజరు శాతానికి సంబంధించిన వివరాల నివేదికలను ఎప్పటికప్పుడు అందజే యాలన్నారు. మార్కులను సులువుగా సాధించేందుకు అవకాశం ఉన్న గ్రాఫ్, టేబుల్స్, పటాలు, తదితర విషయాలలో విద్యా ర్థులకు మెలుకువను నేర్పించాలన్నారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డిఈఓ పి. రామా రావు, ఎంఈఓలు, ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కేజీబీవీల ప్రత్యేక అధికారులు ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కోనాపురం గ్రామ శివారులో ఘోర రోడ్డు ప్రమాదం

**-ఒకే గ్రామానికి చెందిన 40 మంది మిర్చి కూలీలు ప్రయాణిస్తూ ఉన్న మినీ ట్రక్ బోల్తా**
**-జీడిగడ్డ గ్రామానికి చెందిన బానోత్ సూక్య (60సం) మృతి, మరొకరి పరిస్థితి విషమం, ఇతరులకి స్వల్ప గాయాలు**
**-ఈ ప్రమాదంతో జీడిగడ్డ తండా గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి**



**చెన్నారావుపేట: 6 మార్చి** వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండలం,కోనాపురం గ్రామ శివారులో గురువారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది.ఈ ప్రమా దంలో జీడిగడ్డ తండాకు చెందిన 40 మంది మిర్చి కూలీలు ఉన్నట్లు, అందులో ఒకరు మృతి చెందగా, మరొకరి పరిస్థితి విషమంగా ఉందనీ, ఇతరులకు స్వల్ప గాయాలు అయినట్లు స్థాని కులు తెలిపారు. వివరాల్లోకి వెళితే గురువారం ఉదయం చెన్నా రావుపేట మండలం జీడిగడ్డ గ్రామం నుండి సుమారు 40 మంది మిర్చి కూలీలు నర్సంపేట మండలంలోని ఇటుకాలపల్లి ప్రాం తంలోని మిర్చి తోటలు ఏరడానికి ప్రయాణిస్తున్న నేప థ్యంలో కోనాపురం గ్రామ శివారులో ఓవర్ లోడ్ మరియు ఓవర్ స్పీడ్ కారణంగా ట్రక్ డ్రైవర్ చేతుల నుండి అదుపుతప్పి ట్రక్ బోల్తా పడడం జరిగింది. గమనించిన కోనాపురం గ్రామానికి చెందిన పోతరాజు లిట్టు 108 అంబులెన్స్ కు మరియు పోలీ సులకు సమాచారాన్ని అందించారు. యువకుడి కథనం ప్రకారం సుమారు కిలోమీటర్ దూరం నుండే వాహనం అతివేగంతో రోడ్డుకు ఇరువైపులా ఊగుతూ వస్తూ బోల్తా పడిందని, ఈ ప్రమా దానికి కారణం వాహనంలో అధిక సంఖ్యలో కూలీలు ప్రయా ణించడమే అని తెలిపారు.ఈ ఘటనలో బానోత్ సూక్య నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తూ ఉండగా మృతి చెందాడు. ఈరియా అనే మరో వ్యక్తికి రెండు చేతులు విరగ డంతో ఎంజీఎం ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు కుటుం బ సభ్యులు తెలిపారు. ఈ ఘటనపై చెన్నారావుపేట ఎస్సై రాజేష్ రెడ్డి స్పందించి సంఘటన స్థలానికి చేరుకొని గాయపడిన కూలీలను నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

వెంటనే స్థానికుల సహకారంతో బోల్తా పడిన ట్రక్కును లేపి చెన్నా రావుపేట పోలీస్ స్టేషన్కు తరలించినట్లు అలాగే వాహనంలో అధిక సంఖ్యలో కూలీలను తీసుకువెళ్లే ట్రక్ డ్రైవర్ పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.ఈ ప్రమాదం నుండి బయటపడ్డ బానోతు అరుణ మాట్లాడుతూ: గ్రామంలో ఏటువంటి పనులు లేని కారణంగా ఇతర గ్రామాలకు కూలి పనుల కోసం వెళ్తున్నా మని, గురువారం రోజే ఉదయం కూలి మరియు సాయం త్రం కూలి కలిపి 400 రూపాయలు వస్తాయన్న ఆశతో ఉదయం తెల్లవా రుజామునే బయలు దేరామని అంతలోనే అనుకోకుండా ఈ ప్రమాదం జరిగిందని, ఈ ప్రమాదంలో మరణించిన వారు కు టుంబ సభ్యులను, గాయపడ్డ వారిని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

# జాయింట్ యాక్షన్ కమిటీ (జెఏసి )విలేకరుల ఆధ్వర్యంలో ఆదివాసీ గిరిజనులకు హెల్త్ క్యాంప్





**పుసుకుంట : మార్చి 6 :**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం దమ్మపేట మండల పరిధిలో గల ఎజెన్సీ ప్రాంతమైన రహదారి లేని ప్రాంతం, కరెంట్ లేని ప్రాంతం ,వైద్య సేవలు అందని ప్రాంతమైనటువంటి,పూసుకుంట గ్రామ పంచాయితీ పరిధిలో గల కట్కూరు,కొత్తపేట గ్రామపొంతాలను కలుపుతూ కమ్యూనిటీ భవనంలో దమ్మపేట మండల,జాయింట్ యాక్షన్ కమిటీ ( జెఏసి ) విలేకరుల బృందం ఆధ్వర్యంలో ఆదివాసీ గిరిజనులకు హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగింది.వైద్య సేవలు అందించటానికి హెూమియో వైద్యులు దీపిక , పట్వారిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు దివాకర్ ,మరియు వారి బృందం ఈ క్యాంప్ లో పాల్గొని వివిధరకాల విష జ్వరాలకు , వృద్ధాప్య నొప్పులకు , చిన్నారులకు నులిపురుగుల నివారణకు మందులు అవేకాకుండా హెూమోయోతీ మందులు ఇవ్వడం జరిగింది. ఈ హెల్త్ క్యాంప్ లో పాల్గొన్న ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ.ఎన్నోసార్లు ఇక్కడ హెల్త్ క్యాంప్లు నిర్వహించడం జరిగింది.కానీ ఈ హెూమియో మరియు హెల్త్ క్యాంప్ లో మూడు గ్రామాల ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని వైద్యసేవలను వినియోగించుకున్నారని ఆయన అన్నారు.ఈ హెల్త్ క్యాంప్ దమ్మపేట జెఏసి విలేకరుల బృందం ఆధ్వర్యంలో జరిగినది. ఈ హెల్త్ క్యాంప్ ను జయప్రదం చేసిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసి),విలేకరులు రొక్కాల నవీన్ జుంజునూరి నాగరాజు, దుర్గా ప్రసాద్,నూనెసత్యనారాయణ, ఎస్. సాయి ,కువ ర్,పి.రమేష్, జే.,సంతోష్ ,బుల్లా.శ్రీను,నాగేంద్ర,రొక్కలా,అనిల్ కుమార్,గోపి రాజేష్ తదితరులు పాల్గొన్నా

# షమీ రంజాన్ ఉపవాసంపై వివాదం..

## రోజా సాధ్యమేనా? సమంజసమేనా?

టీమ్ ఇండియా చాంపియన్స్ ట్రోఫీ టైటిల్ కు ఒక్క అడుగుదూరంలో ఉంది. 12 ఏళ్ల తర్వాత చాంపియన్ గా నిలిచే అవకాశం దక్కింది.. ఆదివారం న్యూజిలాండ్ తో మ్యాచ్.. దీంట్లో నెగ్గితే ఇటీవల న్యూజిలాండ్ జట్టు చేతిలో స్వదేశంలో ఎదురైన మూడు టెస్టుల సిరీస్ క్లీన్ స్వీప్ పరాభవాన్ని మరిపించేందుకు ఇదే సరైన అవకాశం. అయితే, ఇలాంటి సమయంలో సీనియర్ పేస్ బౌలర్ మొహమ్మద్ షమీపై వివాదం రేగింది.ఆస్ట్రేలియాతో సెమీఫైనల్ మ్యాచ్ బ్రేక్ సమయంలో షమీ నీళ్లు , ఎనర్జీ డ్రింక్ తాగడంపై ముస్లిం సంస్థలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాసం (రోజా) పాటించకుండా షమీ తప్పు చేస్తున్నాడంటూ జమాత్ సంస్థ చీఫ్ మౌలానా షాబుద్దీన్ రిజ్వీ విమర్శించారు. అతడు పెద్ద పాపం చేశాడని.. అల్లా కఠినంగా శిక్షిస్తాడని హెచ్చరించారు.రంజాన్ సందర్భంగా ప్రతి ముస్లిం యువకుడు, యువతి ఉపవాసం చేయాలని షరియత్ లో ఉందని, ఆరోగ్యంగా ఉన్న షమీ మ్యాచ్ ఆడుతూ నీళ్లు , ఎనర్జీ డ్రింక్



తాగడంపైనా కొన్ని ముస్లిం సంస్థలు మండిప డుతున్నాయి. ఆరోగ్యంగా ఉండి.. 'రోజా' పాటించకపోవడం తప్పుడు సందేశం పంపుతుందని రిజ్వీ చెప్పారు. అయితే, రిజ్వీ, ముస్లిం సంఘాల ఆగ్రహంపై షమీ కుటుంబం స్పందించింది. భారత్ ఓటమిని కోరకునేవాళ్లే ఇలా మాట్లాడతారని షమీ మండిపడ్డారు. చాంపియన్స్ ట్రోఫీ సెమీస్ లో షమీ 10 ఓవర్లు వేసి 48 పరుగులిచ్చి మూడు వికెట్లు పడగొట్టాడు. చివర్లో ఆస్ట్రేలియాను కట్టడి చేశాడు. అయితే, మ్యాచ్ సందర్భంగాఅతడు ఎనర్జీ డ్రింక్ తాగుతున్న ఫోటో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. దీనిపై రకరకాల పోస్టులు పెడుతున్నారు. షమీ ఉపవాసం చేయకపోవడం పెద్ద నేరమేమీ కాదని, దేశం అన్నికంటే గొప్పది అని మద్దతు పలుకుతున్నారు.కాగా, టీమ్ ఇండియా మ్యాచ్ లు జరుగుతున్నది అత్యంత వేడి వాతావరణంలో ఉండే దుబాయ్ లో. పైగా 50 ఓవర్ల వన్డే ఫార్మాట్ లో మ్యాచ్ లు జరుగుతున్నాయి. పైగా షమీ ప్రధాన పేస్ బౌలర్. 140 కిలోమీటర్ల వేగంతో బంతులేసేవాడు. అన్నిటికీ మించి మరో కీలక పేసర్ బుమ్రా లేడు. సిరాజ్ ను తీసుకోలేదు. అంటే షమీనే మ్యాచ్ భారం అంతా మోయాలి. అతడు గనుక విఫలమైతే జట్టుకు కష్టాలు తప్పవు. కాబట్టి షమీని కొన్నిటికి అతీతంగా చూడాలని మరికొందరు నెటిజన్లు పేర్కొంటున్నారు.

# కివీస్‌తో ఫైనల్స్.. రోహిత్ ముందు 5 సవాళ్లు..

## అంత ఈజీ కాదు గురూ



చాంపియన్స్ ట్రోఫీ-2025 ఆసాంతం దుమ్మురేపుతున్న భారత జట్టు.. ఇప్పుడు తుది పోరాటానికి సిద్ధమవుతోంది. న్యూజిలాండ్‌తో జరిగే సండే ఫైట్‌లో గనుక గెలిస్తే టీమిండియా ఒడిలో మరో ఐసీసీ ట్రోఫీ ఒదిగిపోతుంది. అయితే ఇది అంత ఈజీ కాదు. సారథి రోహిత్ శర్మ పలు సవాళ్లను దాటాల్సి ఉంటుంది.చాంపియన్స్ ట్రోఫీ-2025 ఆఖరుకు చేరుకుంది. ఈ ఆదివారం (మార్చి 9వ తేదీ) నాడు జరిగే ఫైనల్స్‌తో టోర్నమెంట్ ముగుస్తుంది. తుదిపోరులో తాడోపేడో తేల్చుకునేందుకు భారత్-న్యూజిలాండ్ సిద్ధమవుతున్నాయి. ఒక్క ఓటమి కూడా లేకుండా తుదిమెట్టుకు చేరుకున్న రోహిత్ సేన.. సండే ఫైట్‌లో కివీస్‌ను మరోమారు ఓడించాలని చూస్తోంది. గ్రూప్ దశలో మాదిరిగానే ఇంకోసారి బ్లాక్‌కాప్స్ పని పట్టాలని అనుకుంటోంది. ఇంకో ఐసీసీ ట్రోఫీని సొంతం చేసుకోవాలని ఉవ్విళ్లూరుతోంది. ఈ నేపథ్యంలో ఫైనల్స్‌కు ముందు రోహిత్ ఎదురుగా ఉన్న 5 సవాళ్లు ఏంటనేది ఇప్పుడు చూద్దాం..గాయాలుజిభారత జట్టులో అంతా బాగానే ఉన్నా గాయాలు టీమ్‌ను కొంత ఇబ్బంది పెడుతున్నాయి. ఈ మధ్యే జట్టులోకి రీఎంట్రీ ఇచ్చిన మహ్మద్ షమి పూర్తి ఫిట్‌గా లేడు. ఆసీస్‌తో జరిగిన సెమీస్ ఫైట్‌లో చీలమండ గాయం తిరగబెట్టడంతో అతడు కొద్దిసేపు గ్రౌండ్‌ను వీడాడు. ఫైనల్స్‌కు ముందు రెస్ట్ దొరికింది కాబట్టి అతడు ఫుల్ ఫిట్‌నెస్ సాధించొచ్చు. ఒకవేళ రికవర్ అవ్వకపోతే మాత్రం టీమ్‌కు బిగ్ మైనస్ అనే చెప్పాలి. షమి లాంటి వికెట్ టేకర్ లేకపోతే రోహిత్ సేనకు ఇబ్బందులు తప్పవు. కాబట్టి అతడి రివకరీపై టీమ్ మేనేజ్‌మెంట్, కెప్టెన్ హిట్‌మ్యాన్ ఫోకస్ చేయాల్సి ఉంటుంది. అతడు కోలుకోకపోతే హర్షిత్ రాణా, అర్ష్‌దీప్‌లో కండీషన్స్‌కు ఎవరు బాగా సూట్ అవుతారో వాళ్లను తీసుకోవచ్చు.ఫామ్‌జిచాంపియన్స్ ట్రోఫీలో భారత జట్టు నుంచి అందరు ప్లేయర్లు తమ బెస్ట్ ఇస్తున్నారు. కానీ రోహిత్ శర్మ బ్యాట్ నుంచి ఇంకా భారీ ఇన్నింగ్స్ రాలేదు. దానికి ఫైనల్ వేదికైతే బాగుంటుందని అభిమానులు కోరుకుంటున్నారు. మంచి స్టార్ట్స్ అందిస్తున్నా ఎక్కువ ఓవర్లు ఆడలేకపోతున్నాడు రోహిత్. అతడు కనీసం 15 నుంచి 20 ఓవర్లు ఆడితే మ్యాచ్ స్వరూపమే మారిపోతుంది. కాబట్టి పట్టుదలతో క్రీజులో నిలబడటంపై అతడు దృష్టి పెట్టాలని ఎక్స్‌పర్ట్స్ సూచిస్తున్నారు. బౌలింగ్‌లో పెద్దగా ప్రభావం చూపలేకపోతున్న కుల్దీప్ యాదవ్ కూడా ఫామ్ మెరుగుపర్చుకోవాలని.. లేకపోతే ఫైనల్‌లో మనకే మైనస్ అనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.
ఒత్తిడిఐసీసీ కప్పులు గెలవాలంటే టాలెంట్ ఉంటేనే సరిపోదు. ఫైనల్‌లో తీవ్ర ఒత్తిడిని తట్టుకొని నిలబడాలి. ఎంత ప్రెజర్ సిచ్యువేషన్ వచ్చినా భయపడకుండా బెస్ట్ ఇవ్వాలి. అలా చేయలేకే వన్డే ప్రపంచ కప్-2023 ఫైనల్‌లో కంగారూల చేతిలో రోహిత్ సేన భంగపడింది. కాబట్టి ఆ తప్పు రిపీట్ కాకుండా చూసుకోవాల్సిన అవసరం ఉంది.రికార్డులుజిఐసీసీ టోర్నమెంట్స్‌లో భారత్ మీద కివీస్‌కు మంచి రికార్డు ఉంది. అయితే ఈ మధ్య మన టీమ్ న్యూజిలాండ్‌ను వదలడం లేదు. ఈ చాంపియన్స్ ట్రోఫీ గ్రూప్ మ్యాచ్‌లో బ్లాక్‌క్యాప్స్‌ను ఓడించింది మెన్ ఇన్ బ్లూ. టీ20 వరల్డ్ కప్-2024లోనూ ఆ జట్టుకు భారత్ పంచ్ ఇచ్చింది. అయితే వన్డే వరల్డ్ కప్-2019లో తగిలిన గాయానికి, జరిగిన అవమానానికి ఇప్పుడు ప్రతీకారం తీర్చుకోవాల్సిందేనని ఫ్యాన్స్ అంటున్నారు.టాస్‌జిదుబాయ్ స్టేడియంలో చేజింగ్ అంత ఈజీ కాదు. కాబట్టి టాస్ కీలక పాత్ర పోషించే చాన్స్ ఉంది. సెమీస్‌లో అదే గ్రౌండ్‌లో భారత్ చేజ్ చేసి గెలిచింది. కానీ అన్నిసార్లు అలాగే జరగాలని భావించలేం. రోహిత్ టాస్ గెలిస్తే టీమిండియా సగం మ్యాచ్ గెలిచేసినట్లేనని ఎక్స్‌పర్ట్స్ అంటున్నారు. కానీ హిట్‌మ్యాన్ వరుసగా టాస్‌లు ఓడపోతున్నాడు. ఈ నేపథ్యంలో టాస్ నెగ్గాలని కోరుకోవాల్సిందే. ఒకవేళ టాస్ ఓడినా ధైర్యంగా పరిస్థితుల్ని ఎదుర్కోవాలి.

# రోహిత్ చెప్పిందే చేస్తున్నా..

## అయినా పట్టించుకోట్లేదు

టీమిండియా స్టైలిష్ బ్యాటర్ కేఎల్ రాహుల్ జోరు మీదున్నాడు. చాంపియన్స్ ట్రోఫీలో అటు కీపింగ్‌తో పాటు ఇటు బ్యాటింగ్‌లోనూ అదరగొడుతూ భారత విజయాల్లో అతడు కీలకపాత్ర పోషిస్తున్నాడు. అలాంటోడు సారథి రోహిత్‌పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.టీమిండియా స్టైలిష్ బ్యాటర్ కేఎల్ రాహుల్ ఫుల్ స్వింగ్‌లో ఉన్నాడు. చాంపియన్స్ ట్రోఫీ ఆఖరి దశలో ఈ వికెట్ కీపర్, బ్యాటర్ ఫామ్‌ను అందుకున్నాడు. ఆస్ట్రేలియాతో జరిగిన నాకౌట్ ఫైట్‌లో ధనాధన్ ఇన్నింగ్స్‌తో ఆకట్టుకున్నాడు. ఒక ఎండ్‌లో బౌండరీలు, సిక్సులతో ప్రత్యర్థుల మీద విరుచుకుపడిన రాహుల్.. మరో ఎండ్‌లో ఉన్న టాప్ బ్యాటర్ విరాట్ కోహ్లీ మీద ఉన్న ప్రెజర్‌ను తీసేశాడు. టీమ్ గెలుపులో కీలకపాత్ర పోషించిన రాహుల్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశాడు. తన కెరీర్‌తో పాటు వన్డేల భవిష్యత్తు, చాంపియన్స్ ట్రోఫీ.. తదితర విషయాలపై అతడు రియాక్ట్ అయ్యాడు. హిట్‌మ్యాన్ మాట వింటున్నా తనను పట్టించుకోవట్లేదని అన్నాడు.అదే ముఖ్యంగత కొన్నేళ్లుగా బ్యాటింగ్ ఆర్డర్‌లో 5వ



స్థానంలో ఆడుతూ వచ్చానని.. కానీ ఇప్పుడు తనను కింద ఆడిస్తున్నారని రాహుల్ అన్నాడు. టీమ్ గెలుపు కోసం కెప్టెన్ రోహిత్ ఏం చెబితే అదే చేస్తున్నానని తెలిపాడు. అయితే తాను ఎక్కడ బ్యాటింగ్ చేస్తున్నాననేది చాలా మంది మర్చిపోతున్నారని చెప్పాడు. తన పెర్ఫార్మెన్స్‌ను పట్టించుకోవడం లేదని, తగిన గుర్తింపు దక్కడం లేదని ఇన్‌డైరెక్ట్ కామెంట్స్ చేశాడు. తనకు జట్టు ప్రయోజనాలే ముఖ్యమని.. టీమ్ గెలుపు కోసం ఏం చేయడానికైనా తాను సిద్ధంగా ఉంటానని రాహుల్ స్పష్టం చేశాడు.ఏ చాలెంజ్‌కైనా రెడీ2020 నుంచి వన్డే టీమ్‌లో తాను ఐదో నంబర్‌లో బ్యాటింగ్ చేస్తూ వచ్చానని రాహుల్ చెప్పుకొచ్చాడు. కానీ తాను ఏ స్థానంలో ఆడతాననేది చాలా మంది మర్చిపోయారని వాపోయాడు. వన్డే సిరీస్‌లు తరచూ జరగకపోవడంతో ఏదైనా ఒక సిరీస్‌లో తాను రాణించినా ఎవరూ గుర్తుపెట్టుకోవడం లేదన్నాడు. వన్డే సిరీస్‌లకు మధ్య 4-5 నెలల గ్యాప్ వస్తుండటంతో తదుపరి సిరీస్‌లో ఏ ప్లేస్‌లో ఆడించాలి.. ఎక్కడ ఆడితే టీమ్‌కు బెటర్.. లాంటి విషయాలపై టీమ్ మేనేజ్‌మెంట్ పునరాలోచన చేస్తుందన్నాడు. అయితే ఎక్కడ ఆడమన్నా, ఏ రోల్ ఇచ్చినా 100 శాతం న్యాయం చేసేందుకు ప్రయత్నిస్తానని స్పష్టం చేశాడు. రోహిత్ చెప్పిన పని చేస్తానని.. అతడి నుంచి ఎంతో నేర్చుకున్నానని కేఎల్ పేర్కొన్నాడు. అతడు తనను చాలా సపోర్ట్ చేస్తాడని వ్యాఖ్యానించాడు. ఎప్పుడూ తనకు అండగా ఉండి.. టీమ్‌లో చోటుపై భరోసా ఇస్తాడని వివరించాడు.

# సచిన్ సిక్సుల వర్షం.. కురాళ్లు కుళ్లుకునే ఇన్నింగ్స్ ఇది




ప్రస్తుత కాలంలో రిటైర్మెంట్ ప్రకటించిన తర్వాత కూడా క్రికెటర్లు ఏదో ఒక లీగ్‌లో ఆడుతూ అభిమానులను అలరిస్తున్నారు. అయితే నలభై ఏళ్లు దాటాక లీగ్స్‌లో ఆడటం కూడా కష్టమే. మహేంద్ర సింగ్ ధోని లాంటి కొందరు అరుదైన ప్లేయర్లు ఐపీఎల్ లాంటి టోర్నమెంట్స్‌లో ఆడుతూ ఫ్యాన్స్‌లో జోష్ నింపుతున్నారు. కానీ ఒక లెజెండ్ మాత్రం 52 ఏళ్ల వయసులోనూ పాతికేళ్ల కుర్రాడిలా దుమ్మురేపుతున్నాడు. బౌలర్లను ఊచకోత కోస్తూ సిక్సులు, బౌండరీల వర్షం కురిపిస్తున్నాడు. ఆరో గేర్ వేసి తగ్గేదేలే అంటూ పరుగులు తీస్తున్న ఆ దిగ్గజం మరెవరో కాదు.. బ్యాటింగ్ గ్రేట్ సచిన్ టెండూల్కర్.భారీ షాట్లే లక్ష్యంగా..ఇంటర్నేషనల్ మాస్టర్స్ లీగ్ టీ20-2025లో దుమ్మురేపుతున్నాడు సచిన్. రిటైరైన క్రికెటర్లతో నిర్వహిస్తున్న ఈ టోర్నమెంట్‌లో మాస్టర్ బ్లాస్టర్ వరుసగా స్టన్నింగ్ నాక్స్ ఆడుతూ భారత్ విజయాల్లో కీలకపాత్ర పోషిస్తున్నాడు. బుధవారం ఆస్ట్రేలియా మాస్టర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ధనాధన్ హాఫ్ సెంచరీతో ఆకట్టుకున్నాడు సచిన్. 33 బంతుల్లో 7 ఫోర్లు, 4 సిక్సుల సాయంతో 64 పరుగులు చేశాడు. 193 స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేసిన సచిన్.. ఫోర్లు, సిక్సులు కొట్టడమే ధ్యేయంగా ఆడాడు. అయితే అతడు రాణించినా మిగతా బ్యాటర్లంతా చేతులెత్తేశారు. దీంతో కంగారూలు సంధించిన 269 పరుగుల భారీ ఛేదనలో భారత్ వెనుకబడింది. 174 పరుగులకే పరిమితమై.. ఓటమిని మూటగట్టుకుంది. కాగా, అంతకుముందు ఆసీస్ ఇన్నింగ్స్‌లో షేన్ వాట్సన్ (110 నాటౌట్), బెన్ డంక్ (132) సెంచరీలతో హల్‌చల్ చేశారు.

# ఫైనల్‌కు ముందు టీమిండియాకు భారీ షాక్..

## గాయంతో స్టార్ ప్లేయర్ అవుట్..?



ఛాంపియన్స్ ట్రోఫీలో టీమిండియా ఫైనల్‌కు దూసుకెళ్లిన సంగతి తెలిసిందే. ఆస్ట్రేలియాతో జరిగిన తొలి సెమీ ఫైనల్‌లో టీమిండియా ఘన విజయం సాధించింది. నాలుగు వికెట్ల తేడాతో భారత జట్టు విజయాన్ని అందుకుంది. తద్వారా ఛాంపియన్స్ ట్రోఫీ-2025లో ఫైనల్‌కు చేరిన తొలి జట్టుగా టీమిండియా నిలిచింది.ఆస్ట్రేలియా విధించిన 265 పరుగుల లక్ష్యాన్ని భారత జట్టు సునాయాసంగా ఛేదించింది. ఛేజింగ్ మాస్టర్ కింగ్ కోహ్లీ మరోసారి రాణించడంతో ఆస్ట్రేలియాపై టీమిండియా ఘన విజయం సాధించింది. మరో వైపు రెండో ఫైనల్‌లో సౌతాఫ్రికా, న్యూజిలాండ్ జట్లు తలపడగా, కివీస్ జట్టు విజయాన్ని అందుకుని ఫైనల్‌కు చేరుకుంది.దీంతో ఆదివారం టీమిండియాతో న్యూజిలాండ్ ఫైనల్‌లో తలపడనుంది.ఇదిలా ఉంటే ఫైనల్‌కు ముందు టీమిండియాకు బిగ్ షాక్ తగిలేలా కనిపిస్తోంది. స్టార్ ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యాకు గాయం అయినట్టు తెలుస్తోంది. ఆస్ట్రేలియాతో జరిగిన సెమీ ఫైనల్ మ్యాచ్‌లో హార్దిక్ పాండ్యాకు గాయం అయింది. హార్దిక్ పాండ్యా బ్యాటింగ్ చేస్తోన్న సమయంలో కాలుకు గాయం అయింది. హార్దిక్ పరుగు తీయడానికి ప్రయత్నిస్తూ గాయపడ్డాడు. హార్దిక్ వెంటనే తన క్రీజులోకి తిరిగి వచ్చినప్పుడు కాలు ఇబ్బందిపెట్టినట్లు కనిపించింది.
ఆ తర్వాత హార్దిక్ పరుగులు సాధించడంలో కొంత ఇబ్బంది పడినట్టు కనిపించాడు.అయితే ఆ తర్వాత అద్భుతమైన సిక్స్‌లతో మ్యాచ్‌ను ఇండియా వైపు తిప్పడంలో కీలక పాత్ర పోషించాడు.గతంలో హార్దిక్ చీలమండ గాయంతో బాధపడ్డాడు. ఇప్పుడు అది మళ్లీ తిరగబెడుతుందేమో అని అభిమానులు ఆందోళన చెందుతున్నారు.ఒకవేళ గాయం తీవ్రతరమైనది అయితే కనుక ఫైనల్ మ్యాచ్‌కు అతను దూరం కావాల్సి ఉంటుంది. ఇది ఫైనల్‌కు ముందు భారత జట్టు ఆందోళనలను పెంచుతుంది.అయితే హార్దిక్ గాయంపై బీసీసీఐ ఇప్పటి వరకు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు.

# ఛాంపియన్స్ ట్రోఫీ ఎఫెక్ట్.. రిటైర్మెంట్ ప్రకటించిన మరో స్టార్ క్రికెటర్

బంగ్లాదేశ్ వికెట్ కీపర్, బ్యాటర్ ముష్ఫికర్ రహీం సంచలన నిర్ణయం తీసుకున్నాడు. వన్డే క్రికెట్‌కు అతడు గుడ్‌బై చెప్పేశాడు. ఈ విషయాన్ని సోషల్ మీడియా ద్వారా ప్రకటించాడు ముష్ఫికర్. గత కొన్నాళ్లుగా ఎన్నో సవాళ్లు ఎదుర్కొంటున్నానని అన్నాడు. కెరీర్ మొత్తం నిజాయితీ, అంకితభావంతో బంగ్లాకు ప్రాతినిధ్యం వహించానని తెలిపాడు. లాంగ్ కెరీర్‌లో తనకు సహకరించిన బంగ్లా బోర్డుతో పాటు అభిమానులు, సహచర క్రికెటర్లు, కుటుంబ సభ్యులకు అతడు ధన్యవాదాలు తెలిపాడు. కాగా, చాంపియన్స్ ట్రోఫీ




ముష్ఫికర్‌కు చివరి వన్డే టోర్నమెంట్‌గా నిలిచింది. ఇందులో బంగ్లాదేశ్ లీగ్ దశలోనే ఇంటిదారి పట్టింది.భర్తీ చేయగలరా..చాంపియన్స్ ట్రోఫీలో ఆడిన రెండు మ్యాచుల్లోనూ ముష్ఫికర్ విఫలమయ్యాడు. ఇక, 2006లో జింబాబ్వేతో జరిగిన మ్యాచ్‌తో వన్డే ఫార్మాట్‌లోకి ఎంట్రీ ఇచ్చాడతను. 37 ఏళ్ల వెటరన్ బ్యాటర్.. బంగ్లా తరఫున ఏకంగా 274 మ్యాచులు ఆడాడు. ఇందులో 7,795 పరుగులు చేశాడతను. 9 సెంచరీలతో పాటు 49 హాఫ్ సెంచరీలు బాదాడు. కీపింగ్‌లో కూడా అతడు తోపే. 243 క్యాచులు అందుకోవడమే గాక 56 స్టంపింగ్స్ చేశాడు. సుదీర్ఘ కాలం పాటు దేశానికి ఆడుతూ బ్యాటింగ్ ఆర్డర్‌కు వెన్నెముకగా ఉన్న ముష్ఫికర్ లాంటి ఆటగాడు టీమ్‌ను వీడటం బంగ్లాదేశ్‌కు పూడ్చలేని లోటు అనే చెప్పాలి. ఆ రేంజ్‌లో అటు కీపింగ్, ఇటు బ్యాటింగ్‌లో ఆడే ప్లేయర్ దొరకడం అంత ఈజీ కాదు. మరి.. ముష్ఫికర్‌ను భర్తీ చేసే ఆటగాడు ఎవరైనా వస్తారేమో చూడాలి.

# స్పామ్ కాల్స్ కట్టడి కోసం కీలక చర్యలు..

## రోజుకు 13 మిలియన్ల కాల్స్ బ్లాక్

దేశంలో యూజర్లకు వచ్చే స్పామ్ కాల్స్ సమస్యను మరింత సమర్థవంతంగా పరిష్కరించేందుకు టెలికాం రెగ్యులేటర్‌తో కలిసి టెలికమ్యూనికేషన్ల శాఖ మరింత చురుగ్గా పనిచేస్తోంది. ఈ క్రమంలో కొత్త విధానాలను అమలు చేయడం, అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం వంటి అనేక మార్గాలను అన్వేషిస్తున్నారు. దీంతోపాటు ప్రజల్లో అవగాహన పెంచేందుకు, కాల్ కనెక్ట్ అయ్యే ముందు మూడు నెలల పాటు రింగ్‌టోన్ సందేశాలను అమలు చేయాలని టెలికాం ఆపరేటర్లకు సూచించారు. ఈ నేపథ్యంలో ప్రతిరోజూ 13 మిలియన్ల స్పామ్ కాల్‌లను నిరోధించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా తెలిపారు.స్పామ్ కాల్‌లను బ్లాక్ చేయడంస్పెయిన్ బార్సిలోనాలో జరిగిన మొబైల్ వరల్డ్ కాంగ్రెస్‌లో పాల్గొన్న కేంద్ర మంత్రి సింధియా.. టెలికమ్యూనికేషన్ల శాఖ స్థాపించిన సంచార్ సాథి పోర్టల్ గురించి ప్రస్తావించారు. ఈ పోర్టల్ ద్వారా ఇప్పటికే అడ్డుకున్న నకిలీ కాల్స్, దొంగిలించబడిన మొబైల్ పరికరాల రికవరీకి సంబంధించిన గణాంకాలను పంచుకున్నారు. సైబర్ మోసానికి సంబంధించి 26 మిలియన్ల కాల్స్ సంచార్ సాథి పోర్టల్ విజయవంతంగా బ్లాక్ చేసిందని సింధియా తెలిపారు. దీంతోపాటు ఈ పోర్టల్ దొంగిలించబడిన 16 మిలియన్ల




ఫోన్లను గుర్తించడంలో సహాయప డిందన్నారు కేంద్ర మంత్రి. ఇది 86 శాతం స్పూఫ్ లేదా నకిలీ కాల్‌లను గుర్తించి బ్లాక్ చేస్తుందని తెలిపారు.సంచార్ సాథీ యాప్ ప్రారంభంఇటీవల దేశంలోని టెలికమ్యూనికేషన్ల విభాగం తన సంచార్ సాథీ పోర్టల్‌తోపాటు మొబైల్ యాప్‌ను ప్రారంభించింది. ఇది ఆండ్రాయిడ్, ఐఫోన్ వినియోగదారులకు అందుబాటులో ఉంటుంది. ఈ యాప్ ద్వారా వినియోగదారులు నకిలీ కాల్స్ ను కట్టడి చేసుకోవచ్చు. దీంతోపాటు వారి పేరు మీద నమోదు ఉన్న నకిలీ సిమ్ కార్డులను గుర్తించడంలో కూడా సహాయపడుతుంది. మరోవైపు టెలికాం కంపెనీలు ఆధారిత స్పామ్ డిటెక్షన్ టెక్నాలజీని స్వీకరించాలని కూడా ఆదేశించారు. ఈ క్రమంలో ఎయిర్‌టెల్, ఇప్పటికే లక్షలాది మంది వినియోగదారుల కోసం ఆధారిత స్పామ్ కాల్ సిస్టమ్‌లను ప్రవేశపెట్టాయి. ఇది ఆపరేటర్ స్థాయిలోనే మోసపూరిత కాల్‌లను నిరోధించడానికి వీలు కల్పిస్తుంది.స్పామ్ కాల్స్‌పై అవగాహన పెంపుఈ క్రమంలో ప్రజల్లో స్పామ్ కాల్స్ గురించి అవగాహన కల్పించడానికి టెలికాం శాఖ ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమాలు ప్రజలకు నకిలీ కాల్స్‌ను ఎలా గుర్తించాలి, వాటి నుంచి ఎలా రక్షించుకోవాలనేది తెలియజేస్తుంది. కాల్ కనెక్ట్ అయ్యే ముందు అవగాహన సందేశాలను వినియోగదారులకు అందించడం ద్వారా, ప్రజలు స్పామ్ కాల్స్ గురించి ప్రజలు మరింత జాగ్రత్తగా ఉండే అవకాశముంది.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# జాన్వీ కపూర్ ఫోటో.. క్లారిటీ ఇచ్చిన టీమ్

అందాల తార జాన్వీ కపూర్ గ్లోబల్ స్టార్ రామ్ చరణ్‌తో 9 కలిసి 16లో నటిస్తున్న సంగతి తెలిసిందే. ఉప్పెన మూవీతో బాక్సాఫీస్ షేక్ చేసిన బుచ్చిబాబు సానా ఈ చిత్రాన్ని భారీ ఎత్తున తెరకెక్కిస్తున్నారు. గురువారం జాన్వీ కపూర్ పుట్టినరోజు సందర్భంగా 16 టీం స్పెషల్ పోస్టర్‌ను రిలీజ్ చేసింది. జాన్వీ కపూర్‌కు శుభాకాంక్షలను తెలియజేస్తూ మేకర్స్ సెట్ నుండి ఆమె స్టిల్‌ను రిలీజ్ చేశారు. అయితే ఇది బిహైండ్ ది సీన్‌కు సంబంధించిన స్టిల్. ఇది అఫీషియల్ లుక్ కాదు అని టీం క్లారిటీ ఇచ్చింది. మొదటి షెడ్యూల్ సమయంలో మైసూర్‌లో క్లిక్ చేసిన సాధారణ ఫోటో అని స్పష్టం చేశారు. అయితే తాజాగా వచ్చిన లుక్ మెస్మరైజ్ చేస్తుంది. నవంబర్ 2024లో మైసూర్‌లో




జరిగిన మొదటి షెడ్యూల్‌లో జాన్వీ కపూర్ పాల్గొన్నారు.

హైదరాబాద్‌లో గురువారం ప్రారంభమైన కొత్త షెడ్యూల్‌లోనూ జాన్వీ కపూర్ పాల్గొనబోతోన్నారు. ఈ షెడ్యూల్ 12 రోజుల పాటు కొనసాగుతుంది. హీరో, హీరోయిన్, ఇతర ఆర్టిస్టులపై కీలక సన్నివేశాలను చిత్రీకరించనున్నారు. ఈ చిత్రంలో 'కరుణాడ చక్రవర్తి' శివ రాజ్‌కుమార్, జగపతి బాబు, మీర్జాపూర్ ఫేమ్ దివ్యేందు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఆస్కార్ విన్నింగ్ మ్యూజిక్ డైరెక్టర్ ఏఆర్ రెహమాన్ స్వరాలు సమకూరుస్తుండగా, ప్రముఖ కెమెరామెన్ రత్నవేలు విజువల్స్ అందిస్తున్నారు. అవినాష్ కొల్లా ప్రొడక్షన్ డిజైనర్‌గా వ్యవహరిస్తున్నారు. వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు 16ని నిర్మిస్తున్నారు.

# బన్నీ... అట్లీ... మధ్యలో శివకార్తికేయన్


ఒకరు వెయ్యి కోట్ల క్లబ్ లో తాజాగా చేరిన సౌత్ స్టార్ – మరొకరు తన హిందీ సినిమాతో వెయ్యి కోట్లు చూసిన తమిళ డైరెక్టర్. ఇప్పుడు వీరిద్దరూ కలిస్తే 'రెండు వేల కోట్లు' అవుతుందా ఏంటని అనుకుంటున్నారు. ఏమో గుర్రం ఎగరావచ్చు. ఇంతకూ ఆ ఇద్దరు ఎవరంటారా!? స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్‌యంగ్ అండ్ ఎనర్జిటిక్ డైరెక్టర్ అట్లీ కుమార్ 'పుష్ప– ద రూల్' రిలీజై రికార్డులు కొట్టేయగానే బన్నీ తరువాతి సినిమా ఏంటనే చర్చ ఫ్యాన్స్ లో ఊపందుకుంది. త్రివిక్రమ్ డైరెక్షన్ లో బన్నీ సినిమా అని కొందరు, కాదు సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో అల్లు అర్జున్ నటించబోతున్నాడని ఇంకొందరు అన్నారు. వారిద్దరూ కాకుండా తమిళ దర్శకుడు అట్లీ కుమార్ తో సాగడానికి బన్నీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు తెలుస్తోంది. ఎందుకని బన్నీ అట్లీ వైపు మొగ్గాడు అన్న ప్రశ్నకు సరైన సమాధానమే వినిపిస్తోంది. అదేమిటంటే – అట్లీ దగ్గర బన్నీకి తగ్గ స్క్రిప్ట్ సిద్ధంగా ఉందట! అంతేకాదు శరవేగంగా ఆ సినిమాను పూర్తి చేసేందుకు తగిన ప్రణాళికను కూడా అట్లీ రూపొందించుకున్నాడట. ఈ అంశాలు నచ్చడం వల్లే బన్నీ, అట్లీ






సినిమాకు ఓటేసినట్టు సమాచారం. ఆ సినిమా షూటింగ్ జరుగుతూ ఉండగా, త్రివిక్రమ్, సందీప్ రెడ్డి ఇద్దరిలో ఎవరు ముందుగా సబ్జెక్ట్ తయారు చేసుకుంటే వారి సినిమాలోనే బన్నీ నటించబోతాడనీ తెలుస్తోంది. అంతేకాదు, ఈ సినిమా కోసం ఇప్పటికే బన్నీ విదేశాలకు వెళ్ళి మేకోవర్ అయ్యాడట. అందులో భాగంగానే స్పెషల్ ట్రైనింగ్ కూడా తీసుకున్నాడట. ప్రస్తుతం బన్నీకి ఆల్ ఇండియాలో ఉన్న ఇమేజ్ ను దృష్టిలో పెట్టుకొనే అట్లీ కథను రూపొందించాట. ఈ సినిమాను పాన్ వరల్డ్ మూవీగానూ సిద్ధం చేయాలని అట్లీ తపిస్తున్నట్టు సమాచారం. ఈ చిత్రంలో మరో కీలకమైన పాత్రకు తమిళ హీరో శివకార్తికేయన్ ఎంపిక చేసుకున్నట్టూ తెలుస్తోంది. ప్రస్తుతం సుధా కొంగర దర్శకత్వం వహిస్తున్న చిత్రంలో శివకార్తికేయన్ నటిస్తున్నాడు. సుధతో తన పార్ట్ మొత్తం ఏప్రిల్ లోగా చిత్రీకరించాలని శివకార్తికేయన్ కోరినట్టు సమాచారం. మే నుండి బన్నీ సినిమాలో తాను పాల్గొనబోతున్నానని శివకార్తికేయన్ సన్నిహితులకు చెప్పినట్టూ వినిపిస్తోంది. 'అమరన్'తో తెలుగునాట కూడా క్రేజ్ సంపాదించుకున్న శివకార్తికేయన్ బన్నీ సినిమాలో నటించడమంటే విశేషమే!

# రాజమౌళి విష్ చేయడం వెనుక పెద్ద కథే ఉంది



డైనమిక్ డైరెక్టర్, దర్శకధీరుడు, గ్లోబల్ స్టార్ డైరెక్టర్ – ఇలాంటి బిరుదులు ముందు రాజమౌళి పేరుకు ముందు తగిలించేసి అభిమానులు ఆనందిస్తుంటారు. నిజానికి రాజమౌళి అన్న పేరే నేడు సినీఫ్యాన్స్ ను పులకింప చేస్తోంది. రాజమౌళి సినిమాలను చూస్తే కొన్ని అంశాలు అంతకు ముందు ఏదో ఒక చిత్రంలో ఉన్నవే అన్న భావన కలుగుతూ ఉంటుంది. ఆయన కూడా అవుననే అంటారు తప్ప ఏనాడూ తాను ఇతరుల సినిమాల నుండి స్ఫూర్తి చెందలేదని చెప్పరు. తనను ఇన్ స్పైర్ చేసిన సీన్ ఎవరిదైనా సరే, తాను రీక్రియేట్ చేస్తే అందులో తన స్టైల్ ను మిక్స్ చేస్తాననీ అంటారు రాజమౌళి. అలా అంతకు ముందు స్ఫూర్తి కలిగించిన మేకర్ కు తాను ట్రిబ్యూ ఇస్తానని రాజమౌళి చెబుతూ ఉంటారు. ప్రస్తుతం రాజమౌళి పేరు దేశంలోనే కాదు విదేశాల్లోనూ మారుమోగి పోతోంది. ఈ నేపథ్యంలో ఆయన దర్శకత్వంలో మహేశ్ బాబు నటించబోయే సినిమాపై అందరిలోనూ ఆసక్తి నెలకొంది. ఆ సినిమా ఎక్కడ షూటింగ్ జరుపుకుంటుంది? ఎవరెవరు నటిస్తున్నారు? ఎలా తెరకెక్కుతోంది? ఎప్పుడు రిలీజవుతుంది? అన్న అంశాలు అభిమానుల మదిలో చిందులు వేస్తున్నాయి. ఇదిలా ఉంటే ఇటీవల ప్రకటించిన ఆస్కార్ అవార్డు విజేతలందరికీ రాజమౌళి అభినందనలు తెలిపారు. అంతటితో ఆగితే ఆయన రాజమౌళి ఎందుకవుతారు. ఈ యేడాది 'బెస్ట్ ఇంటర్నేషనల్ పిక్చర్' కేటగిరీలో బ్రెజిల్ సినిమా 'ఐ యామ్ స్టిల్ హియర్' ఆస్కార్ ను సొంతం చేసుకుంది. ఈ చిత్ర దర్శకుడు వాల్టర్ సాలెస్ రాజమౌళి ప్రత్యేక అభినందనలు తెలియజేయడం విశేషం! ఎందుకంటే ఇప్పటి దాకా బ్రెజిల్ దేశానికి ఒక్క ఆస్కార్ అవార్డు కూడా దక్కలేదు. అలాంటిది వాల్టర్ తెరకెక్కించిన 'ఐ యామ్ స్టిల్ హియర్' సినిమా అకాడెమీ అవార్డ్స్ లో 'బెస్ట్ ఇంటర్నేషనల్ పిక్చర్'గా ఎన్నిక కావడం బ్రెజిల్ దేశవాసులకు ఓ పండుగలా మారింది. దాంతో 'ఐ యామ్ స్టిల్ హియర్' సినిమాకు సంబంధించిన అంశాలతో ఓ మ్యూజియమ్ ను కూడా ఏర్పాటు చేస్తున్నారు. బ్రెజిల్ దేశవాసుల ఆనందం చూసి అందరూ అభినందిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే రాజమౌళి కూడా వాల్టర్ సాలెస్ ను అభినందించారు అనుకుంటే పొరబాటే! రాజమౌళి ఇంతకు ముందు చిత్రం 'ట్రిపుల్ ఆర్' ఇప్పుడు బెస్ట్ ఇంటర్నేషనల్ అవార్డు అందుకున్న బ్రెజిల్ సినిమా డైరెక్టర్ కు ఓ సంబంధం ఉందట! ఏమై ఉంటుంది? తన మాతృభాష తెలుగు సినిమాతో ఇండియాకు తొలి ఆస్కార్ అవార్డును రాజమౌళి 'ట్రిపుల్ ఆర్' సంపాదించినట్టే, వాల్టర్ తీసిన 'ఐ యామ్ స్టిల్ హియర్' బ్రెజిల్ కు మొట్టమొదటి ఆస్కార్ ను అందించింది – అదే కదా! అని చాలామంది భావించవచ్చు. అదికాదు అసలు విషయం– 'ట్రిపుల్ ఆర్' చిత్రం తీయడానికి స్ఫూర్తి ఇచ్చినదే వాల్టర్ సాలెస్ సినిమా అట! అవును... 2004లో వాల్టర్ సాలెస్ తెరకెక్కించిన 'ద మోటార్ సైకిల్ డైరీస్' సినిమాను చూసి ప్రపంచ వ్యాప్తంగా ఎందరో సినీఫ్యాన్స్ ఆనందించారు. ఆ సినిమా ప్రేరణతోనే తెలుగులో క్రిష్ తన తొలి చిత్రం 'గమ్యం' రూపొందించి సక్సెస్ సాధించారు. రాజమౌళికి కూడా 'ద మోటార్ సైకిల్ డైరీస్' సినిమా ఎంతగానో నచ్చింది. ఆ సినిమాను ప్రఖ్యాత పోరాటయోధుడు చే గువెరా జీవితంలోని అంశాలతో వాల్టర్ తెరకెక్కించారు. ఆ సినిమా చూశాక రాజమౌళికి కూడా మన దేశానికి చెందిన అమరవీరుల గాథతో ఇద్దరు మిత్రుల నేపథ్యంలో సినిమా తీయాలన్న ఆలోచన కలిగింది. ఆ ఆలోచన నుండి వెలుగు చూసిందే 'ట్రిపుల్ ఆర్' సినిమా! అందువల్లే తనకు స్ఫూర్తినిచ్చిన దర్శకుడు వాల్టర్ సాలెస్ ఆనందిస్తున్నారు.

# ఆమె నయనతారేనా.. ఇదేంటి కొత్తగా..

నటి నయనతారతాజా చిత్రం 'మూకుతీ అమ్మన్ 2' లాంఛనంగా మొదలైంది. చెన్నైలో ఏర్పాటుచేసిన భారీ సెట్‌లో ఈ సినిమా పూజా కార్యక్రమం గురువారం వేడుకగా జరిగింది. దర్శకుడు సుందర్.సి తోపాటు నయనతార, మీనాఖుష్బూరెజీనా ఈ వేడుకలో సందడి చేశారునటి నయనతార తాజా చిత్రం 'మూకుతీ అమ్మన్ 2' లాంఛనంగా మొదలైంది. చెన్నైలో ఏర్పాటుచేసిన భారీ సెట్‌లో ఈ సినిమా పూజా కార్యక్రమం గురువారం వేడుకగా జరిగింది. దర్శకుడు సుందర్.సి తోపాటు నయనతార, మీనా ఖుష్బూరెజీనా ఈ వేడుకలో సందడి చేశారు. దీనికి సంబంధించిన పలు వీడియోలు నెట్టింట సందడి చేస్తున్నాయి. సాధారణంగా తన సినిమా పూజా కార్యక్రమం, ప్రమోషన్స్‌కు దూరంగా ఉండే నయనతార ఉన్నట్టుండి ఈ వేడుకలో పాల్గొనడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. కార్యక్రమంలో భాగంగా అమ్మవారికి ఆమె నమస్కరిస్తోన్న వీడియోలు షేర్ చేసిన నెటిజన్లు.. "ఆమె నయనతారేనా.. ఇదేంటి కొత్తగా" అని కామెంట్లు పెడుతున్నారు.సుమారు 22 ఏళ్ల కెరీర్‌లో నయన్ ఎన్నో విభిన్నమైన చిత్రాల్లో నటించి ప్రేక్షకులను అలరించారు. అయితే ఎన్నో సినిమాల్లో నటించినప్పటికీ వాటి ప్రమోషన్స్‌కు మాత్రం ఆమె దూరంగానే ఉండేవారు. ప్రాజెక్ట్‌పై సంతకం చేసినప్పుడే ప్రమోషన్స్‌కు రాననే విషయాన్ని కూడా ఆమె అగ్రిమెంట్‌లో మెన్షన్ చేస్తుందని టాక్ ఉంది. ఈ నేపథ్యంలోనే తాజాగా జరిగిన సినిమా పూజా కార్యక్రమంలో ఆమె దర్శనమివ్వడం ఇప్పుడు అంతటా వైరల్‌గా మారింది.నయనతార కథానాయికగా ఆర్జే బాలాజీ తెరకెక్కించిన చిత్రం 'మూకుతీ అమ్మన్'. 2020లో ఇది



విడుదలై విశేష ఆదరణను సొంతం చేసుకుంది. అమ్మవారి పాత్రలో నయనతార నటించారు. ఇదే చిత్రం తెలుగులో 'అమ్మోరు తల్లి'గా విడుదలైంది. దీనికి కొనసాగింపుగా 'మూకుతీ అమ్మన్ 2' వస్తోంది. ఈ సినిమా గురించి నిర్మాత గణేష్ మాట్లాడారు. "సుమారు 30 రోజుల్లోనే దర్శకుడు సుందర్ ఈ కథను సిద్ధం చేశారు. ఇలాంటి కథను ఈ మధ్య కాలంలో వినలేదు. మరోసారి అమ్మవారి పాత్రలో నయనతార కనిపించనున్నారు. ఈ సినిమా కోసం ఆమె నెల రోజులపాటు ఉపవాసం చేస్తున్నారు. రూ.100 కోట్ల బడ్జెట్‌తో పాన్ ఇండియా మూవీగా తెరకెక్కిస్తున్నారు.

# ప్రియాంక, కంగనా సందడి చేయడానికి రెడీ..





బాలీవుడ్ టాప్ హీరోయిన్‌లు ప్రియాంక చోప్రా కంగనా రనౌత్ ప్రధాన పాత్రల్లో నటించిన 'ఫ్యాషన్' చిత్రం 2008లో విడుదలై భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. రెండు జాతీయ అవార్డులను సాధించింది. ఉత్తమ నటిగా ప్రియాంక, ఉత్తమ సహాయనటిగా కంగనా అవార్డులు అందుకున్నారు. ఈ అగ్ర తారలు ఇద్దరూ మరోసారి తెరపై సందడి చేయనున్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా మార్చి 7న థియేటర్లలో సందడి చేసేందుకు సిద్ధమైందీ సినిమా. దీంతో హీరోయిన్ల అభిమానులు ఆనందంలో మునిగిపోతున్నారు. మేఘనా మాథుర్ అనే మోడల్ చుట్టూ కథ తిరుగుతుంది. చిన్న పట్టణంలో పుట్టిన అమ్మాయి మోడల్‌గా ఎలా ఎదిగింది.. దాని తర్వాత పరిణామాలు ఎలా ఉన్నాయనే విషయాన్ని ఈ చిత్రంలో చూపించారు. ఇందులో ఎంతోమంది మోడల్స్ కూడా నటించారు. ఈ సినిమాకు ముందు వరుస పరాజయాలతో ఉన్న ప్రియాంక కెరీర్ దీని తర్వాత మలుపు తిరిగింది. వరుస విజయాలు అందుకుంది. మధుర బండార్కర్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని ఆయనతోపాటు రోనీ స్క్రూవాలా నిర్మించారు.'ఫ్యాషన్' రీరిలీజ్ గురించి రోనీ మాట్లాడుతూ.. గొప్ప కథలను ప్రేక్షకులు ఎప్పుడూ ఆదరిస్తారు. 'ఫ్యాషన్' సినిమా గురించి ఇప్పటికీ మాట్లాడుకుంటున్నారు. ఈ సినిమాను రీరిలీజ్ చేయడం ఆనందంగా ఉంది. రిలీజ్ సమయంలో వచ్చిన ఆదరణే ఇప్పుడు కూడా లభిస్తుందని నమ్ముతున్నా" అన్నారు.

# ఎట్టకేలకు అఖిల్ 'ఏజెంట్'కు దారి దొరికింది


అఖిల్ అక్కినేని హీరోగా సురేందర్ రెడ్డి దర్శకత్వంలో తెరకెక్కిన 'ఏజెంట్' సినిమా విడుదలై రెండేళ్లు కావొస్తుంది. కానీ ఇప్పటిదాకా ఓటిటీలో స్ట్రీమింగ్ కు నోచుకోలేదు.అఖిల్ అక్కినేని హీరోగా సురేందర్ రెడ్డి దర్శకత్వంలో తెరకెక్కిన 'ఏజెంట్' సినిమా విడుదలై రెండేళ్లు కావొస్తుంది. కానీ ఇప్పటిదాకా ఓటిటీలో స్ట్రీమింగ్ కు నోచుకోలేదు. తాజాగా ఈ చిత్రాన్ని విడుదల చేయడానికి సోనీ లివ్ ముందుకు వచ్చింది. ఉత్కంఠను పెంచే ఈ స్పై



థ్రిల్లర్ మార్చి 14 నుంచి స్ట్రీమింగ్ కానుంది. కథ: రికీ అనే టాలెంటెడ్ రా ఏజెంట్‌కు ఓ క్లిష్టమైన మిషన్‌ను పూర్తి చేయాల్సిన బాధ్యతను అప్పగిస్తారు. ది డెవిల్ అనే పిలవబడే రా చీఫ్ కల్నల్ మహాదేవ్ ఈ పనిని రికీకి అప్పగిస్తాడు. ఈ క్రమంలో రికీ రహస్యంగా ఈ పనిని పూర్తి చేసే పనిలో ఉంటాడు. మరో వైపు ధర్మ అలియాస్ గాడ్ అనే మాజీ రా ఏజెంట్ భారతదేశాన్ని నాశనం చేయటానికి పథకం వేస్తాడు. మిషన్ అనుకోని మలుపులు తీసుకుంటుందనేది కథ. కెరీర్ అడ్డం పడుతోందా..'ఏజెంట్' చిత్రంలో అఖిల్ అక్కినేనితో పాటు మలయాళ సూపర్‌స్టార్ మమ్ముట్టి, డినో మోరియా, సాక్షి వైద్య, డెంజిల్ స్మిత్, విక్రమ్‌జీత్ విర్క్ తదితరులు నటించారు. వక్కంతం వంశీ అందించిన కథకు దర్శకుడు సురేందర్ రెడ్డి సినిమాకు స్క్రీన్‌ప్లేను కూడా రచించారు. ఎ.కె.ఎంటర్‌టైన్‌మెంట్స్, సురేందర్ 2 సినిమా బ్యానర్స్‌పై రామబ్రహ్మం సుంకర, అజయ్ సుంకర, పతి దీపా రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మించారు. మార్చి 14న సోనీ లివ్లో ఏజెంట్‌ను స్ట్రీమ్ చేస్తున్నారు.

# బ్యాక్ టు బ్యాక్ శర్వా మూడు చిత్రాలు!






ఛార్మింగ్ స్టార్ శర్వానంద్ మార్చి 6. పుట్టారు. దాదాపు 38 సంవత్సరాల పాటు బాలీవుడ్ లో ఎలిజిబుల్ బ్యాచ్ లర్ గా ఉన్న శర్వానంద్ రెండేళ్ళ క్రితం రక్షితా రెడ్డిని వివాహం చేసుకున్నారు. ఇప్పుడు వారికో పాప కూడా. వ్యక్తిగత జీవితం సాఫీగా సాగిపోతున్నా... శర్వా కెరీర్ మాత్రం ఊహించని ఒడిదుడుకులతో సాగుతోంది. గత కొన్నేళ్ళుగా శర్వాకు హిట్ అనేది లేకుండా పోయింది. ప్రముఖ నిర్మాణ సంస్థలలో మూవీస్ చేస్తున్నా... అతను నమ్మకున్న దర్శకులు మాత్రం సాలీడ్ హిట్ ను శర్వాకు అందించలేకపోతున్నారు. గత యేడాది శర్వానంద్ నటించిన ఒకే ఒక్క సినిమా 'మనమే' విడుదలైంది. బాక్సాఫీస్ బరిలో విఫలమైన ఈ చిత్రం ఇప్పటి వరకూ ఓటీటీలో స్ట్రీమింగ్ కాలేదు. ఇటీవలే మార్చి 7 నుండి ఇది ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ కాబోతోందనే వార్త వచ్చింది. ఓ రకంగా థియేటర్లలో ఈ సినిమాను మిస్ అయిన శర్వానంద్ అభిమానులకు ఇది అతను ఇస్తున్న బర్త్ డే కానుక అనుకోవచ్చు.ఇదిలా ఉంటే ప్రస్తుతం శర్వానంద్ మూడు చిత్రాలలో నటిస్తున్నాడు. మూడు సినిమాలూ సెట్స్ మీదనే ఉన్నాయి. సరిగ్గా ప్లాన్ చేసుకుంటే... ఈ మూడు కూడా ఈ యేడాది జనం ముందుకు వచ్చినా ఆశ్చర్యపోనక్కర్లేదు. శర్వానంద్ 36వ చిత్రాన్ని అతని హోమ్ ప్రొడక్షన్ లాంటి యువీ క్రియేషన్స్ సంస్థ నిర్మిస్తోంది. అభిలాష్ కంకర దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో మాళవికా నాయర్ హీరోయిన్. ఇది 1990లకు చెందిన కథ. జిబ్రాన్ దీనికి సంగీతం అందిస్తున్నాడు. అయితే ఇంతవరకూ ఈ సినిమా టైటిల్ ను మేకర్స్ ప్రకటించలేదు. దీనితో పాటు శర్వానంద్ చేస్తున్న 37వ చిత్రం టైటిల్ ను సంక్రాంతి రోజున ఆ చిత్ర నిర్మాతలు ప్రకటించారు.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861